ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విజయవాడ
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

13-8-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 193 పేజీలు: 12 వెల: 6.50

**జస్టిస్ వర్మ అభిశంసన ప్రక్రియ మొదలు**
9లో

**బంగ్లా జనపనార ఉత్పత్తులపై భారత్ నిషేధం**

# సాఫీగా 'స్త్రీ శక్తి'

## మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి అంతా సిద్ధం

### ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు

### సిబ్బందికి పూర్తి సాంకేతిక శిక్షణ

### 15 నుంచి ప్రారంభం కానున్న కొత్త పథకం: సిఎం చంద్రబాబు


మంగళవారం సచివాలయంలో స్త్రీశక్తి సన్నద్ధతపై అధికారులతో సమీక్ష జరుపుతున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ, ఆగస్ట్ 12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని మహిళలు అందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్ట్ 15 నుంచి ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న ఎపిఎస్‌ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకం 'స్త్రీశక్తి' సన్నద్ధతపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం సచివాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సమీక్షలో సిఎం అధికారులను ఆదేశించారు. అధిక రద్దీకి అవకాశం ఉండటంతో ట్రాఫిక్ నిర్వహణ సమర్థంగా చేయాలని, అందుకు తగ్గట్టు సామర్థం పెంచుకోవాలని, భద్రత కూడా ముఖ్యమని స్పష్టం చేశారు. ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని... ఎక్కడా ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని సూచించారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణం అమలుకు సంబంధించి ప్రయాణికుల నుంచి ఎప్పటికప్పుడు ఫీడ్ బ్యాక్ తీసుకుని, దానికి అనుగుణంగా పథకాన్ని మరింత మెరుగ్గా అమలు పరచాలని సిఎం నిర్దేశించారు. సర్వీస్ ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా సేవలు అందించేలా చూడాలన్నారు. సమస్యలు వెంటనే పరిష్కరించేలా ఈపోస్ మిషన్లకు జీపిఎస్ తప్పనిసరిగా ఎనేబుల్ చేసి ట్రాక్ చేయడం ద్వారా ప్రయాణికులకు సమాచారాన్ని అందించాలి. ఆర్టీజిఎస్‌తో అనుసంధానమై పనిచేయాలి. సమస్యలు ఎక్కడైనా ఉత్పన్నమైతే వాటిని వెంటనే పరిష్కరించేలా వ్యవస్థ సిద్ధంగా ఉండాలి. బస్ స్టేషన్లు అత్యంత పరిశుభ్రంగా ఉండాలి. ఎప్పటికప్పుడు చెత్త తొలిగించాలి. టాయిలెట్లను ప్రతి 2 గంటలకు ఒకసారి శుభ్రపరచాలి. దీనిపై ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలి. ప్రయాణికులు ఎక్కడా అసౌకర్యానికి గురి కాకూడదు. అన్ని బస్ స్టేషన్లలో తాగునీటి కోసం ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయాలి. రూ.30 కోట్లతో చేపట్టిన బస్ స్టేషన్ల మరమ్మతులు, పెయింటింగ్ పనులు ఈ ఏడాది డిసెంబర్‌నాటికి పూర్తికావాలి. అవసరమైనచోట్ల కొత్తగా ఫ్యాన్లు, చైర్లు ఏర్పాటుచేయాలి. ప్యాసింజర్లకు >>2


మంగళవారం పులివెందులలో ఓటు వేయడానికి వచ్చిన స్థానికులు

# బాక్సుల్లో తీర్పు భద్రం

## ప్రజాస్వామ్యం గెలిచిన రోజు

### టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



**మంగళగిరి, ఆగస్టు 12:** పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటిసి ఉపఎన్నికలు రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఒక చారిత్రాత్మక మలుపు అని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, దాదాపు మూడు దశాబ్దాల తర్వాత ఈ రెండు ప్రాంతాల్లో నిజమైన ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగాయని పేర్కొన్నారు. గతంలో నామినేషన్ వేయడం అంటే ప్రాణాలను పణంగా పెట్టినట్టే. అభ్యర్థుల పత్రాలు లాక్కో వడం, రోడ్లపై దాడులు, ఇళ్ల వద్ద >>2

## ప్రశాంతంగా ముగిసిన జడ్పిటిసి ఉప ఎన్నికలు

### పులివెందులలో ఎంపి అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ హౌస్ అరెస్టు

### ఒంటిమిట్టలో ఉద్రిక్త వాతావరణం

**కడప, ఆగస్టు 12, ప్రభాతవార్త బ్యూరో:** స్వల్ప ఘటనల మినహా మంగళవారం పులివెందుల, ఒంటిమిట్ట జడ్‌పిటిసి స్థానాలకు జరిగిన ఉప ఎన్నికలపోలింగ్ ప్రశాంతంగాముగిసింది. పులివెందులలో ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా కడప ఎంపి అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డిలను హౌస్ అరెస్టు చేయగా ఒంటిమిట్టలో వైఎస్సార్సీ నేతలు వర్సెస్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నట్టుగా పోలింగ్ జరిగింది. పులివెందులలో పోలింగ్ ప్రశాంతంగా జరగగా, ఒంటిమిట్టలో మాత్రం కొంత ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కొన్ని చోట్ల వైసిపి, టిడిపి నేతలు పరస్పర వాగ్వాదం చేసుకున్నారు. మంత్రి రాంప్రసాద్‌రెడ్డి సాలాబాగులోని 29, 30 పోలింగ్ కేంద్రాలకు వెళ్లారని తెలుసుకున్న రాజంపేట ఎమ్మెల్యే అమర్‌నాథ్‌రెడ్డి, మాజీ మంత్రి అంజాద్‌బాష, మాజీ ఎమ్మెల్యేలు రవీంద్రనాథ్‌రెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు అక్కడకు చేరుకోవడంతో ఘర్షణ వాతావరణం తలెత్తింది. ఎస్పీ రంగప్రవేశం చేసి అక్కడ >>2

**రెండు స్థానాలు టిడిపివే: మంత్రి రాంప్రసాద్ రెడ్డి** 2లో

## హాస్టళ్ల నిర్వహణకు రూ. 300 కోట్లు విడుదల

### -మంత్రి వీరాంజనేయ స్వామి

**విజయవాడ. ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** హాస్టల్స్ నిర్వహణ, నూతన హాస్టల్స్ నిర్మాణాలకు రూ. 300 కోట్లు విడుదల చేసినట్లు సంక్షేమ, వికలాంగుల సీనియర్ సిటిజన్ సంక్షేమం, సచివాలయం, గ్రామ వాలంటీర్ల వ్యవహారాల మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. హాస్టల్స్‌లో తమ పిల్లలను చేర్పించే విద్యార్థుల తల్లితండ్రుల్లో భరోసా కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని. విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రీజనల్ కాన్ఫరెన్స్‌ను మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ వసతి గృహాల మరమత్తుల నిమిత్తం రూ. 143 కోట్లు, నూతనంగా నిర్మించే హాస్టల్ భవనాలకు రూ. 100 కోట్లకు పైగా, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నుంచి దాదాపు రూ. 50 కోట్లు విడుదల చేయడం జరిందన్నారు. విద్యార్థుల విద్య, ఆరోగ్యంపై శ్రద్ధ వహించేలా చర్యలు తీసుకుంటున్నా >>2

## గాజాలో మారణహోమానికి పాల్పడుతున్న ఇజ్రాయెల్: ప్రియాంక

9లో

# 31 నామినేటెడ్ పోస్టుల భర్తీ

**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ సీనియర్లకు సంతృప్తి కలిగిస్తూ ప్రభుత్వం నామినేటేడ్ పదవులను కట్టబెట్టింది,గత శాసనసభ ఎన్నికలో అధిష్టానం ఆదేశాల మేరకు ఎన్నికల బరినుంచి తప్పుకున్న పలువురు టిడిపి ప్రముఖలకు ఈ పర్యాయం అవకాశం లభించింది.మొదటి నుంచి టిడిపిని నమ్ముకున్న ప్రముఖుల్లో పార్టీ తెలుగుదేశం సామాజిక మధ్యమం, తెలుగునాడు విద్యార్ధి సంఘంలో చురుగ్గా పనిచేసిన నాదెండ్ల బ్రహ్మంకు కమ్మ కార్పొరేషన్ పదవి దక్కింది.అమరావతి ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన పోతుల బాలకోటయ్య నామినేటెడ్ పదవి దక్కింది.ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ లిమిటెడ్ పదవి బుచ్చి రామ్ ప్రసాద్ (గుంటూరు వెస్ట్)కు దక్కింది. కూటమి పక్షాల్లో జానపద కళలు సృజనాత్మకత అకాడమీ - వంపూరు గంగులయ్య - పాడేరు - జెఎస్పి దక్కింది, ఎస్సీ కారోషన్ బాధ్యత టిడిపి వీరవిదేయుడు ఆకే పోగుకు దక్కింది. ఎపిలో 31 నామినేటేడ్ పోస్టు ప్రభుత్వం భరీ చేసింది.ఆ మేరకు ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేసింది, ఓసి 6, బీసీ 17, ఎస్సి 4, ఎస్టీ 1, మైనార్టీ 2 కేటాయించారు.ఇందులో టిడిపికి 26, జనసేనకి 3, బిజెపికి 2 పదవులను ఇచ్చింది.అయితే టిడిపికి కేటాయించిన ఒక నామినేటేడ్ పదవిని చివరి క్షణంలో అమరావతి బహుజన ఎజెఎసికి చెందిన బాల కోటయ్యకు కేటాయించింది. గత ఎన్నికల్లో ఆయన తిరువూరు టిడిపి సీటును ఆశించి భంగపడ్డారు.ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కాస్ట్స్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ - ఆకేపోగు ప్రభాకర్ - కొడుమూరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు - పోతుల బాల కొట్టయ్య - నందిగామ,ఆంధ్రప్రదేశ్ కమ్మ కార్పొరేషన్ అధ్యక్షునిగా బ్రహ్మం చౌదరి - గురజాల, ఆంధ్రప్రదేశ్ ముదలియార్ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ - సి.ఎస్. త్యాగరాజన్ - చిత్తూరు,ఆంధ్రప్రదేశ్ బొందిలి సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ - డి. విక్రమ్ సింగ్ - కర్నూలు, హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్‌కి దాసరి శ్రీనివాసులు - తిరుపతి బిజెపికి కేటాయించారు. ఆంధ్ర ప్రదేశ్ వడ్డీ అభివృద్ధి కార్పొరేషన్ - గుంటసల వెంకట లక్ష్మి దెందులూరు - జెఎస్పి ఆంధ్ర ప్రదేశ్ ఆరెకటిక / కటిక / ఆరే సూర్యవంశీ సంక్షేమ,అభివృద్ధి సంఘం - హరికృష్ణరావు హనుమంతకరి - తాడిపత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ - కమ్మరి పార్వతి - పాణ్యం- టిడిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుంచిటి వక్కలిగ,వక్కలిగర, కుంచిటిగ సంక్షేమఅభివృద్ధి సంఘం - లక్ష్మీనారాయణ - మడకశిర ఆంధ్రప్రదేశ్ నగరాలు సంక్షేమ >>2

### కూటమి సర్కార్‌లో టిడిపి విధేయులకే ఎక్కువ పదవులు

### నాదెండ్ల బ్రహ్మం, పోతుల బాల కోటయ్య, కమ్మరి పార్వతి ప్రభృతులకు చోటు

### బిజెపికి దక్కిన తెలుగు, సంస్కృత అకాడెమీ చైర్మన్ పదవి

### జనసేనకు జానపదకళల అకాడెమీ

## ప్రైవేటు స్కూళ్లలో ఉచిత విద్య

### విద్యాహక్కు చట్టం కింద కోటా సీట్ల భర్తీకి అదనపు నోటిఫికేషన్

**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలోని పేద విద్యార్థులకు తీపి కబురు తెలిపింది. ఆర్థికంగా అట్టడుగున ఉన్న కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ప్రైవేట్ స్కూళ్లలో ఉచితంగా విద్యను అభ్యసించేందుకు ఎపి ప్రభుత్వం అవకాశం కల్పిస్తోంది. ఇందులో భాగంగా విద్యా సంవత్సరం 2025-26కు సంబంధించి విద్యాహక్కు చట్టం కోటా సీట్లభర్తీకి అదనపు నోటిఫికేషన్‌ను విద్యాశాఖ విడుదల చేసింది. రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్, అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యాహక్కు చట్టంకింద పేద, బలహీన వర్గాల పిల్లలకు ఉచితంగా విద్యనందించేందుకు 25శాతం సీట్లను కేటాయిస్తుంది. అయితే, 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఈ >>2

## తిరుపతి కేంద్రంగా ఆధ్యాత్మిక కారిడార్

### బిజెపి రాష్ట్ర చీఫ్ మాధవ్

**తిరుపతి, ఆగస్టు12. ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్రంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్రమోడీ అమలుచేస్తున్న సంక్షేమపథకాల స్పూర్తితో ఎపిలో బిజెపిని సంస్థాగతంగా బలపరచడానికి ఒక రోడ్‌మ్యాప్ రూపొందిస్తున్నట్లు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ తెలిపారు. రాష్ట్రంలో పార్టీకోసం పనిచేస్తున్న కార్యకర్తల శ్రమ వృధాకానివ్వబోనని భరోసానిచ్చారు. రాష్ట్రరాజధాని అమరావతిని స్మార్ట్ సిటీ పథకం క్రింద అభివృద్ధి చేయడానికి, అమలుకు కేంద్రప్రభుత్వం అనుమతిమంజూరు చేసిందన్నారు. రాష్ట్రంలో ఆధ్యాత్మికనగరం తిరు పతిని కేంద్రాంగా చేసుకుని ఆధ్యాత్మిక కారిడార్ ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో అన్యమత ఉద్యోగులను ఇతర >>2

## షెడ్యూలు ప్రకారం పోలవరం పనులు

### - మంత్రి నిమ్మల రామానాయుడు

**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టును అందుబాటులోకి 2027 డిసెంబర్ నాటికి తీసుకొచ్చేలా చురుకుగా పనులు జరుగుతున్నాయని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు. తెలిపారు. గత ప్రభుత్వం ముంచేసిన పోలవరం ప్రాజెక్టు పనులను గాడిలో పెట్టి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు షెడ్యూల్ విడుదల చేశారని, ఆయన విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ప్రాజెక్టు నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు ప్రాజెక్టు పనుల్లో కీలకమైన గ్యాప్2 డయా ఫ్రంవాల్‌ను 1396 మీటర్ల పొడవున నిర్మించాల్సి ఉండగా మంగళవారం నాటికి 500మీటర్ల పొడవున నిర్మాణ పనులు పూర్తిచేశామనిస్పష్టం చేశారు. >>2

## రాష్ట్రానికి కొత్తగా సెమీ కండక్టర్ ప్రాజెక్టు

### ఒడిశా, పంజాబ్‌లోనూ ఏర్పాటు

### కేంద్ర కేబినెట్ నిర్ణయం



**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో నాలుగు కొత్త సెమీ కండక్టర్ ప్రాజెక్టులు ఏర్పాటుచేయాలని కేంద్ర మంత్రిమండలి నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, పంజాబ్ రాష్ట్రాల్లో సెమీ కండక్టర్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. మొత్తంగా రూ.4594కోట్ల వ్యయంతో వీటిని ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు తెలియజేశారు. ఏపీలో అడ్వాన్స్‌డ్ సిస్టమ్ ఇన్ ప్యాకేజీ టెక్నాలజీస్ సంస్థ రూ.468 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది.
దేశంలో సెమీ కండక్టర్ ఎకో సిస్టమ్ గణనీయంగా ఊపందుకుంటున్న వేళ కేంద్ర కేబినెట్ నిర్ణయం మరింత ప్రయోజనకరంగా మారనుంది. ఇప్పటికే దేశంలో ఆరు సెమీ కండక్టర్ ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయి. తాజాగా ఆమోదించిన నాలుగు కొత్త ప్రాజెక్టులతో ఈ సంఖ్య మొత్తంగా 10కి చేరింది. తద్వారా 2034 నాటికి నైపుణ్యం కలిగిన వారికి మరింతగా ఉపాధి అవకాశాలు సృష్టించడంలో ఇవి కీలకంగా మారనున్నాయని కేంద్రంతెలిపింది. ఎలక్ట్రానిక్‌తయారీ ఎకో >>2

# జగన్ కనుసన్నల్లోనే లిక్కర్ కొనుగోళ్లు!

### ఎసిబి కోర్టుకు సమర్పించిన అనుబంధ ఛార్జిషీటు-2లో సిట్

### అప్పటి ఇంటెలిజెన్స్ డిజి పిఎస్‌ఆర్ ఆంజనేయులు పాత్ర కూడా..

### పలు డిస్టిలరీలతో జరిపిన చర్చల వివరాలు వెల్లడించిన సిట్

**విజయవాడ, ఆగస్టు 12, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి లిక్కర్ స్కామ్‌లో మాజీ సిఎం జగన్ పాత్ర ఉందని స్పష్టం చేసింది. ఈ కథంతా ఆయన ఆదేశాలతో, ఆయన అనుమతి జరిగిందని వాదిస్తుంది. సోమవారం సిట్ అనుబంధ చార్జ్‌షీట్-2ను విజయవాడ ఎసిబి కోర్టుకు సమర్పించింది.ఈ నివేదికలో జగన్ కనుసన్నల్లోనే లిక్కరు కొనుగోళ్లు జరిగినట్లు ప్రస్తావించింది. ఆధారాలను నిందితులు పక్కాప్రణాళికతో ధ్వంసం చేసినట్లు సిట్ గుర్తించింది. దీంతో మాజీ సిఎం జగన్‌కు ఉచ్చుబిగుస్తుంది. అప్పటి ఇంటెలిజెన్స్ డిజి పిఎస్‌ఆర్ ఆంజనేయులుకు ఇందులో పాత్ర ఉన్నట్లు అనుబంధ ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది. ఫోన్ నంబర్ల ఫోరెన్సిక్‌విశ్లేషణలోనూ నిందితులమధ్య జరిగిన సంభాషణలు, సంక్షిప్త సందేశాలు, ఎప్పుడెప్పుడు ఎక్కడెక్కడ సమావేశమైందనేదిసైతం బహిర్గతమైంది. ఎవరికి ఎంతెంత మద్యం ఆర్డర్లు ఇచ్చారనే వివరాలు తెలియజేసే ఓఎస్ దస్త్రాలు, అనుబంధ పత్రాలు మార్చేయడం, అందులోని వివరాలను ధ్వంసం చేయడంపై చర్చించేందుకు 2023 నవంబరు 2న వడ్డేశ్వరంలో కెసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, సత్యప్రసాద్, అప్పటి ఇంటెలిజెన్స్ డిజి పిఎస్‌ఆర్ ఆంజనేయులు, బెవరేజెస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డి,నాటి సిఎం కార్యదర్శి ధనుంజయరెడ్డి, ఓఎస్‌డి కృష్ణమోహన్‌రెడ్డి కలుసుకున్నారని సిట్ తన నివేదికలో పేర్కొంది. గోవిందప్ప బాలాజీ ఫోన్ నంబరుతోనూ లొకేషన్ పరిశీలించగా 2023 సెప్టెంబరు 14 న జూబ్లీహిల్స్ పెద్దమ్మగుడి సమీపంలో వైఎస్సార్సీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి, అవినాష్, వెంకటేశ్‌నాయుడుతో గోవిందప్ప బాలాజీ ఉన్నారు. ఏ1గా ఉన్న రాజ్ కెసిరెడ్డి పిఎ మల్లేశ్ ఫోన్‌ను ఫోరెన్సిక్ విశ్లేషణ కోసం పంపగా ఎస్‌ఓఎం డిస్టిలరీస్, బ్రూవరీస్ అధ్యక్షుడు దివాకరన్‌తో జరిపిన సంభాషణలు బయటకు వచ్చాయి. వీటి ఆధారంగా మద్యం కుంభకోణంలో రాజ్ కెసిరెడ్డి ప్రభావవంతమైన వ్యక్తిగా తేలింది. బూనేటి చాణక్య, విజయసాయిరెడ్డి బెదిరింపుల కారణంగా ముడుపులు చెల్లించాల్సి వచ్చిందని ఓం సన్స్ లిమిటెడ్ డిస్టిలరీలో పనిచేసే జయరాం ఫోన్ సంభాషణతో బయటపడింది. ఓం సన్స్ ఉన్నత కార్యనిర్వాహకులతో జయరాం చేసిన వాట్సప్ చాట్‌లను పునరుద్ధరించగా నిందితుల ఒత్తిడి కారణంగా వారికి భారీ మొత్తంలో నగదు ఎలా అందజేశారో తేలింది. రాజ్ కెసిరెడ్డి, అతని సహచరుల నుంచి ముడుపుల స్వీకరణ, ఆర్థిక అవకతవకలు, ముడుపులు దాచడానికి ప్రయత్నించారు. అంతేకాకుండా అధికారిక మద్యం సరఫరా ఆర్డర్లను తారుమారు చేసేందుకు, నాశనం చేయడానికి వ్యూహాలపై చర్చించడానికి తాడేపల్లిలో 2024 జనవరిలో సమావేశాలు నిర్వహించారు.
ఈ సమావేశాలకు ధనుంజయరెడ్డి హాజరైనట్లు సెల్‌టవర్ డేటా, సాక్షుల వాంగ్మూలాల ద్వారానిర్ధరించారు. ప్రభుత్వ రికార్డులను తారుమారు చేసేందుకు ప్రణాళికరూపకల్పన, అమలులో ఆయన ప్రమేయంఉంది. వైఎస్సార్సీ నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డి మద్యం ముడుపుల వార్‌రూమ్‌లో ఉన్నారని >>2

## రికార్డు వ్యవధిలో రాజధాని పనులు

### నిర్మాణాల పురోగతిపై సమీక్షించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ. ఆగస్టు 12 ,ప్రభాతవార్తప్రతినిధి:** రికార్డు టైమ్‌లో రాజధాని అమరావతి నిర్మాణ పనులు పూర్తి కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. నిర్దేశిత గడువు కంటే ఆరు నెలల ముందే పనుల్ని పూర్తి చేసి నగర నిర్మాణం పూర్తవ్వాలని సూచించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో రాజధాని నిర్మాణ పనుల పురోగతి సహా, వివిధ సంస్థలకు చేసిన భూ కేటాయింపులు తదితర అంశాలపై సిఎం సిఆర్‌డిఎ, ఎడిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసమీక్షకు మంత్రి పి.నారాయణ, పురపాలక, సీఆర్డీఏ, ఎడిసి అధికారులతో పాటు రాజధానిలో నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టు సంస్థలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. ప్రపంచంలో అత్యుత్తమ నివాసనగరంగా అమరావతి నిర్మాణం జరగాలని సిఎం >>2

# వచ్చే ఐదు రోజులు భారీ వర్షసూచన

### వాయుగుండం ఏర్పడే అవకాశం

**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** రాబోయే ఐదు రోజుల్లో పలు ప్రాంతాల్లో భారీ వానలు పడే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది.బంగాళాఖాతంలో బుధవారం అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం పేర్కొంది. ఆ తర్వాత అది వాయుగుండంగా బలపడి శనివారం నాటికి తీరం దాటొచ్చని ప్రైవేట్ వాతావరణ సంస్థ స్కైమెట్, ఇతర వాతావరణ మోడళ్లు అంచనా వేస్తున్నాయి. బుధవారం నుంచి శనివారం వరకు కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. మంగళవారంఅల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా, ఏలూరు, పశ్చిమగోదావరి, ఎన్టీఆర్, కృష్ణా, పల్నాడు, గుంటూరు, ప్రకాశం, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పలు చోట్ల సాధారణ నుంచి భారీ వర్షాలు కురిసాయి. సోమవారం రాత్రి నాటికి కాకినాడ జిల్లా రౌతలపూడిలో అత్యధికంగా 42.2 మిల్లీమీటర్లు, అల్లూరి జిల్లా పెదబయలులో 41 మిల్లీమీటర్లు, అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో 40.2మిల్లీమీటర్లు, గుంటూరు జిల్లా బేతపూడిలో 38 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైంది. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం దాములూరు శివారుకు కూడలి వద్ద వైరా, కట్టలేరు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కూడలి పల్లంపల్లి లో లెవెల్ కాజ్వే మీదుగా వరద నీరు ప్రవహించడంతో రాకపోకలు నిలిపివేశారు. ఖమ్మం జిల్లాలో కురిసిన వర్షాలకు వైరా ఏటికి భారీగా వరద నీరు >>2



మంగళవారం పార్లమెంటు వద్ద నిరసన ప్రదర్శన జరిపిన కాంగ్రెస్ ఎంపి సోనియా గాంధీ, డిఎంకె ఎంపి టిఆర్ బాలు, ఎన్‌ఎస్‌పి ఎంపి సుప్రియా సూలె ప్రభృతులు

# సాఫీగా 'స్త్రీ శక్తి'

>> సహకరించేలా 24 గంటలు ఆర్టీసీ సిబ్బంది బస్ స్టేషన్‌లో అందుబాటులో ఉండాలి.

**బ్రేక్ డౌన్‌లు తలెత్తకుండా..**

రద్దీకి అనుగుణంగా బస్సు సర్వీసులు అదనంగా నడపాల్సి వస్తుండటంతో బస్సులు ఎక్కడా బ్రేక్ డౌన్ కాకుండా చర్యలు తీసుకున్నామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డనరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులలో మహిళలు రాష్ట్రమంతా ప్రయాణించవచ్చని వివరించారు. వీరికి జీరో ఫేర్ టిక్కెట్ కోసం ఈపోస్ మిషన్లలో సాఫ్ట్‌వేర్ ఆగస్ట్ 14కల్లా అప్డేట్ చేస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి సిబ్బందికి శిక్షణ కూడా పూర్తయ్యిందని వెల్లడించారు. స్త్రీశక్తి పథకాన్ని ముఖ్యమంత్రి ఈనెల 15న మధ్యాహ్నం విజయవాడలోని పండింట్ నెహ్రూ బస్ స్టేషన్‌లో ప్రారంభిస్తారు. మరోవైపు సమీక్షలో ముఖ్యమంత్రి రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లకు అందించే సాయంపైనా అధికారులతో చర్చించారు. ఆటో డ్రైవర్లకు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలతో కలిపి... కొత్త పథకం రూపొందించేందుకు సమగ్రంగా అధ్యయనం చేయాలని సిఎం సూచించారు.



కేంద్రమంత్రి కిరణ్ రిజిజు మంగళవారం న్యూఢిల్లీలో 'హర్ ఘర్ తిరంగా ర్యాలీ'లో పాల్గొన్న దృశ్యం

# బాక్సుల్లో తీర్పు భద్రం

>> నుండి ఇరువర్గాలవారిని పంపించారు. ఉదయం నుండి ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద పెద్ద ఎత్తున బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పులివెందులలో 15 పోలింగ్ కేంద్రాల యందు 10601 ఓట్లు ఉండగా 80 శాతం పోలింగ్ నమోదైంది. కొన్ని చోట్ల అధికార పార్టీ నేతలు అక్రమాలకు పాల్పడ్డారని వైఎస్సార్సీ నేతలు విమర్శించారు. కొన్ని బూతుల్లో వైఎస్సార్సీ వర్గీయులు రిగ్గింగ్ చేస్తున్నారన్న సమాచారంతోనే తాము బూతుల వద్దకు వెళ్లాం తప్ప ఎటువంటి అక్రమాలకు పాల్పడలేదని టిడిపి నేతలు మీడియాకు వివరించారు. పులివెందులలో మొదటిసారి ఓటర్లు ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవడం చర్చనీయాంశంగామారింది. గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలన్నింటిలోను ఇక్కడ ఏకగ్రీవాలు జరిగేవి. ఈసారి అందుకు భిన్నంగా ఎన్నికలు జరగడం చర్చనీయాంశం అయింది. కర్నూలు రేంజ్ డిఐజి ప్రవీణ్ పులివెందులలో మకాం పెట్టి ఎన్నికలను పర్యవేక్షించారు. కడప ఎస్పీ అశోక్‌కుమార్‌తో కలిసి పులివెందులలోని వైఎస్సార్సీ కార్యాలయానికి వెళ్లి అక్కడున్న ఆ పార్టీ కార్యకర్తలను వెళ్లిపోవాలని హుకుం జారీ చేయడంతో కార్యకర్తలు తిరగబడ్డారు. దీంతో కొంతసేపు గందరగోళం ఏర్పడింది. గత సాధారణ జిల్లా పరిషత్ ఎన్నికల్లో జిల్లాలోని అన్ని స్థానాలు ఏకగ్రీవంగా కాగా ఈ ఉప ఎన్నికలు మాత్రం పోలింగ్ సజావుగా సాగింది. పోలింగ్ సరళిని పరిశీలిస్తే అధికార పార్టీకి రెండు చోట్ల విజయావకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

# జగన్ కనుసన్నల్లోనే లిక్కర్ కొనుగోళ్లు!

>> తేలింది. వైఎస్సార్సీ తరపున ఎన్నికల్లో డబ్బులను పంచేందుకు రాజ్ కెసిరెడ్డి నుంచి లంచాలు స్వీకరించారని సిట్ తన నివేదికలో తెలిపింది. మద్యం వ్యాపారం విషయంలో సత్యప్రసాద్‌తో రాజ్ కెసిరెడ్డి, వాసుదేవరెడ్డి సంబంధం కలిగి ఉన్నట్లు ఫోన్ల కాల్‌డేటా, సంక్షిప్త సందేశాలు రుజువు చేశాయి. మరో సందేశంలో ధనుంజయరెడ్డికి వాసుదేవరెడ్డి, వెంకట సత్యప్రసాద్‌కి మధ్య జరిగిన సంభాషణ ప్రధానంగా వెలుగుచూసింది. ఫోన్ నంబరు ఆధారంగా ధనుంజయరెడ్డి లొకేషన్లను పరిశీలించగా 2023 జులై 1న సైమన్ ప్రసన్న, పురుషోత్తం వరుణ్‌కుమార్, పైలా దిలీప్‌తో హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు 56లో సమావేశమైనట్లు తేలింది.

అదే రోజు హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు 72 లో వైఎస్సార్సీ మాజీ ఎంపి విజయసాయిరెడ్డి, పురుషోత్తం వరుణ్‌కుమార్, ముప్పిడి అవినాష్‌రెడ్డి, బూనేటి చాణక్యలను ఆయన కలిసినట్లు తేలింది. పెళ్లకూరు కృష్ణమోహన్‌రెడ్డి 2023 ఆగస్టు 6న హైదరాబాద్‌లోని మెహదీపట్నం, ఆసిఫ్ నగర్ ప్రాంతంలో వెంకటేశ్ నాయుడుతో కలిసి ఉన్నట్లు స్పష్టమైంది. సరిగ్గా అదేరోజు హైదరాబాద్‌లోని రేతిబౌలిలో బూనేటి చాణక్యతో ఉన్నారు. మద్యం వ్యాపారం విషయంలో సత్యప్రసాద్‌తో రాజ్ కెసిరెడ్డి, వాసుదేవరెడ్డి సంబంధం కలిగి ఉన్నట్లు ఫోన్ల కాల్‌డేటా, సంక్షిప్త సందేశాలు రుజువు చేశాయి. మరో సందేశంలో ధనుంజయరెడ్డికి వాసుదేవరెడ్డి, వెంకట సత్యప్రసాద్‌కి మధ్య జరిగిన సంభాషణ ప్రధానంగా వెలుగుచూసింది.

ఫోన్ నంబరు ఆధారంగా ధనుంజయరెడ్డి లొకేషన్లను పరిశీలించగా 2023 జులై 1న సైమన్‌ప్రసన్న, పురుషోత్తం వరుణ్‌కుమార్, పైలా దిలీప్‌తో హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు 56లో సమావేశమైనట్లు తేలింది. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు 72లో వైఎస్సార్సీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి, పురుషోత్తం వరుణ్‌కుమార్, ముప్పిడి అవినాష్‌రెడ్డి, బూనేటి చాణక్యలను ఆయన కలిసినట్లు తేలింది. పెళ్లకూరు కృష్ణమోహన్‌రెడ్డి 2023 ఆగస్టు 6న హైదరాబాద్‌లోని మెహదీపట్నం, ఆసిఫ్‌నగర్ ప్రాంతంలో వెంకటేశ్ నాయుడుతో కలిసి ఉన్నట్లు స్పష్టమైంది. సరిగ్గా అదేరోజు హైదరాబాద్‌లోని రేతిబౌలిలో బూనేటి చాణక్యతో ఉన్నారు.

# ఆధ్యాత్మిక కారిడార్

>> శాఖలకు బదలీ చేయాలని ఆయన సూచించారు. రాష్ట్ర బిజెపి చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా మంగళవారం ఉదయం 'సారధ్యం'కార్యక్రమంలో పాల్గొనేందుకు మాధవ్ తిరుపతికి చేరుకున్నారు. ఉదయం ఆయన నగరంలోని బైరాగిపట్టెడలో ఉన్న బాబూ జగజ్జీవన్‌రామ్ ఉద్యానవనం వద్దకు వచ్చారు. ఆయనకు బిజెపి తిరుపతి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, మాజీ ఎంపి డాక్టర్ వరప్రసాద్, బిజెపి నాయకులు చంద్రారెడ్డి, గుండాల గోపీనాథరెడ్డి, కోలా ఆనంద్, మునిసుబ్రమణ్యం, సైకం జయచంద్రారెడ్డి, పృధ్వీరెడ్డి, వరప్రసాద్, పొనగంటి భాస్కర్, గాలిపుష్పలత, సింగంశెట్టి సుబ్బరామయ్య, పిసి రాయల్, రాటకొండ విశ్వనాథ్, అక్కినపల్లి మునికృష్ణయ్య తదితరులు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన లీలామహల్‌కూడలికి చేరుకున్నారు. అక్కడ కృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాల వేసిపుష్పాంజలి ఘటించారు. అక్కడ నుండి నగరవీధుల్లో భారీప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కచ్చపి ఆడిటోరియంలో జరిగిన సభలో పార్టీ నాయకులు, కార్యకర్తలనుద్దేశించి మాధవ్ మాట్లాడారు. తిరుపతిని పూర్తిస్థాయిలో కేంద్రం 100కోట్ల రూపాయలు స్మార్ట్‌సిటీ నిధులతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.

# వర్షసూచన

>> చేరింది. బాపట్లజిల్లా చీరాలలో భారీ వర్షం దంచికొట్టింది. చీరాల, వేటపాలెం ప్రాంతాల్లో ఉరుములు మెరుపులతో కూడిన జోరున వర్షం కురిసింది. దీంతో చీరాల పట్టణంలోని ప్రధాన రహదారులోకి భారీగా వర్షపునీరు చేరి చెరువులను తలపించాయి. ఉత్తర కోస్తాంధ్ర మీదుగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. దీని ప్రభావంతో రాష్ట్రంలో రేపు పలుచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు, హోర్డింగ్స్ వద్ద ఉండరాదని హెచ్చరించారు. ఎల్లుండి వాయువ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడేందుకు అవకాశం ఉందని ప్రఖర్ జైన్ పేర్కొన్నారు. దీని ప్రభావంతో బుధ, గురు వారాల్లో కోస్తాంధ్రలో భారీ వర్షాలు కురిసేందుకు ఆస్కారం ఉందని తెలిపారు. సహాయక చర్యల కోసం విపత్తుల నిర్వహణ సంస్థలోని కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీనెంబర్లు 112, 1070, 18004250101 సంప్రదించాలని కోరారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు

# ప్రైవేటు స్కూళ్లలోఉచిత విద్య

>> సీట్ల భర్తీకోసం గతంలో ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే, 1వ తరగతిలో కేటాయించిన 25శాతం సీట్లలో మిగిలిన ఖాళీల భర్తీకి అదనపు నోటిఫికేషన్ విడుదలైంది. విద్యాహక్కు చట్టం- 2009 ప్రకారం.. 6 నుంచి 14 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఉచిత, నిర్బంధ విద్యను అందించాలి. ఈ చట్టంలోని సెక్షన్ 12(1)(సీ) ప్రకారం.. ప్రైవేట్ స్కూళ్లు తమ 1వ తరగతి సీట్లలో 25 శాతం సీట్లను వెనుకబడిన వర్గాల (ఎస్సీ,ఎస్టీ.బీసీ), ఆర్థికంగా బలహీన వర్గాల (ఈడబ్ల్యూఎస్), అనాథలు, హెచ్ఐవి బాధితులు, దివ్యాంగ పిల్లల కోసం రిజర్వ్ చేయాలి. ఈ సీట్ల కేటాయింపు లాటరీ విధానం ద్వారా జరుగుతుంది. ఇది పారదర్శకతను నిర్ధారిస్తుంది. ఈ పథకం ఆంధ్రప్రదేశ్‌లో 2022-23 నుంచి అమలులో ఉంది. మరోవైపు ఎపి ట్రిపుల్ ఐటి నోటిఫికేషన్ 2025 కూడా విడుదలై.. దరఖాస్తు ప్రక్రియ కొనసాగు తోంది. రాష్ట్ర సిలబస్ స్కూళ్లకు జూన్ 1, 2025 నాటికి ఐదు సంవత్సరాలు పూర్తి కావాలి. సీబీఎస్ఇ, ఐసీఎస్ఇ, ఐబీ స్కూళ్లకు ఏప్రిల్ 1, 2025 నాటికి 5 సంవత్సరాలు ఉండాలి. కుటుంబ వార్షిక ఆదాయం రూ. 2.5లక్షలకు మించకూడదు.

**దరఖాస్తుదారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాశ్వత నివాసిగా ఉండాలి.**

ఆన్‌లైన్‌లో ధరఖాస్తుకు ముఖ్యమైన తేదీలు, దరఖాస్తుల స్వీకరణ వివరాలు ఇలా ఉన్నాయి, ఈ రోజు నుంచి ఈ నెల 20వరకు అర్హత నిర్ధారణ, 25న ఫలితాలు వెల్లడిస్తారు, 31న అడ్మిషన్ ఖరారు చేస్తారు,

# రికార్డు వ్యవధిలో రాజధాని పనులు

>> స్పష్టం చేశారు. రాజధానిలో ఎల్పీఎస్ లే అవుట్లలో అభివృద్ధి పనుల పురోగతి సహా మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు, ఉద్యోగులు, న్యాయమూర్తుల నివాస భవనాలు, రహదారులు, డక్ట్‌లు లాంటి ట్రంక్ ఇన్ఫ్రా, వరద నియంత్రణ పనులు జరుగుతున్న తీరుపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. రాజధానిలో ప్రస్తుతం ప్రస్తుతం రూ.50,552 కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిచామని 74 పనులు ప్రారంభమయ్యాయని అధికారులు సిఎంకు వివరించారు. కాంట్రాక్టు సంస్థలు ఆయా పనుల్ని పరుగులు పెట్టించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అయితే నాణ్యతలో ఎక్కడా రాజీ పడకూడదని తేల్చి చెప్పారు. రాజధానిలో చేపడుతున్న నిర్మాణ పనుల ప్రగతి ప్రజలకు కనిపించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రతీ నెలా అమరావతి పనుల పురోగతిపై సమీక్ష చేస్తానని సిఎం అన్నారు. సమయం ప్రకారం పనులు పూర్తి కాకపోతే ఎందుకు కాలేదన్న అంశంపై సదరు కాంట్రాక్టు సంస్థతో పాటు అధికారులు కూడా బాధ్యత తీసుకోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. దీంతో పాటు రియల్ టైమ్ లో పనుల పురోగతిని కూడా పర్యవేక్షిస్తామని సీఎం స్పష్టం చేశారు. ఆటో పైలట్ మోడ్ లో పనులు జరగాలని సూచించారు.

**రైతులకు ఇబ్బంది లేని రీతిలో ప్లాట్ల బదిలీ**

రిటర్నబుల్ ప్లాట్ల విషయంలో రాజధాని రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ విషయంలో రైతుల విజ్ఞప్తులను పరిశీలించి మాస్టర్ ప్లాన్ కూడా ప్రభావితం కాకుండా ఆయా సమస్యల్ని పరిష్కరించాలని సీఎం స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన మంత్రి నారాయణ వారం రోజుల్లోగా ఈ అంశాన్ని కొలిక్కి తెస్తామని సీఎంకు వివరించారు. గత ప్రభుత్వ హయాంలో రాజధాని పనులు జరగక పోవటంతో నిర్మాణానికి తెచ్చిన ఇనుము, సామాగ్రి తుప్పు పట్టి పోయిందని కాంట్రాక్టర్లు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. నిర్మాణం కోసం సేకరించిన ఇసుక నిల్వల్ని కూడా గత పాలకులు ఎత్తుకెళ్లారని తెలిపారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ ఇసుకను భర్తీ చేయాల్సిందిగా మైనింగ్ శాఖ అధికారులను ఆదేశించారు.

## బాలికతో అనుచితంగా ప్రవర్తించిన వ్యక్తిపై పోక్సో కేసు

### విశాఖ స్టీల్ ప్లాంట్ లో ఘటన

**విశాఖ క్రైమ్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** పదిహేడేళ్ల బాలికతో అసభ్యంగా ప్రవర్తించివ్యక్తిపై విశాఖ స్టీల్ ప్లాంట్ పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం..స్టీల్ ప్లాంట్ ప్రాంతానికి చెందిన బాలిక మంగళవారం సాయంత్రం షటిల్ ఆడుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో పార్కింగ్ దగ్గర స్టీల్ ప్లాంట్ ఉద్యోగి కిరణ్ బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించాడు. అసభ్య పదజాలాలతో బాలికతో అనుచితంగా ప్రవర్తించడంతో బాధితురాలు తల్లి దండ్రులకుతెలియజేసింది. బాలిక తల్లిదండ్రులు స్టీల్ ప్లాంట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.. ఈ నేపథ్యంలో స్టీల్ ప్లాంట్ ఉద్యోగి కిరణ్‌పై ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# విడుదల

>> మన్నారు. అలాగే వసతుల మెరుగుపై దృష్టి సారించామని, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో అహ్లాదకరంగా ఉంటూ చదువుపై దృష్టి నిలిపేలాచర్యలు తీసుకుంటున్నామని వివరించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో నూతనంగా హస్టల్ భవనాలు నిర్మాణాలు చేపడుతున్నామని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి చెప్పారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సూచనల మేరకు సాంఘీక సంక్షేమ వసతి గృహాల్లో మెనూలో నాణ్యమైన బియ్యం అందిస్తున్నాము. ఈ ఏడాది నుండి పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు కార్పెట్, టవల్స్, బెడ్ షీట్స్ కూడా అందిస్తున్నామన్నారు.

# దోడా జిల్లాలో 1508 మీటర్ల జాతీయ పతాకంతో భారీ ర్యాలీ



**దోడా,ఆగస్టు 12:** జమ్మూకశ్మీర్‌లోని దోడా జిల్లాలో సోమవారం తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ నేపథ్యంలో సుమారు 1508 మీటర్ల పొడువైన జాతీయ పతాకాన్ని ప్రదర్శించారు. ఆ భారీ త్రివర్ణ పతాకంతో .. విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. తిరంగా ర్యాలీలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. దోడా జిల్లా డిప్యూటీ కమిషనర్ హర్విందర్ సింగ్ నేతృత్వంలో మెగా తిరంగా ర్యాలీ జరిగింది. జాతీయ జెండాను ప్రదర్శించిన విద్యార్థులు తమ దేశభక్తిని చాటుకున్నారు. వెల్కమ్ దోడా ఎంట్రీ గేటు నుంచి కమ్యూనిటీ హాల్ వరకు ఈ తిరంగా ర్యాలీ చేపట్టారు. విద్యార్థులు తమ స్ఫూర్తిని, ఐకమత్యాన్ని చాటారు. ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లకు చెందిన విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ప్రభుత్వంలోని వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు కూడా ఈ ఈవెంట్‌కు హాజరయ్యారు. దేశభక్తికి చెందిన గీతాలు పాడారు, నినాదాలు చేశారు. జిల్లాలోని ఇతర పట్టణాల్లో కూడా ర్యాలీ చేపట్టారు

# పోలవరం పనులు

>> మూడు ట్రెంచ్ కట్టర్లు, మూడు గ్రాబర్లతో గ్యాప్2 డయా ఫ్రంవాల్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఆయన చెప్పారు. 2025 డిసెంబర్ నాటికి డయాఫ్రమ్ వాల్ పూర్తి చేసేలా, అన్ని చర్యలు తీసుకున్నామని చెప్పారు. వరదల సమయంలో సైతం డివాటరింగ్ చేస్తూ శరవేగంగా పనులు జరుగుతున్నాయని, ఎగువ కాఫర్ డ్యాంను బలోపేతం చేసేలా నిర్మిస్తున్న బట్రస్ డ్యాం నిర్మాణ పనులు సైతం 90శాతంకు పైగా పూర్తయ్యాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన చారిత్రక తప్పిదాన్ని చక్క దిద్దామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం ప్రాజెక్ట నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని తెలిపారు. అనుకున్న లక్ష్యానికి అనుగుణంగా ధయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తవుతుందన్నారు.

## వారం - వర్జ్యం

13-08-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
చవితి ఉ.6.36, పంచమి తె.4.24
ఉత్తరభాద్ర ఉ.10.32
వర్జ్యం : రా.9.48-11.19
దు.ఉ.11.48-12.39
శుభసమయం: ఉ.6.45-7.30, సా.6.30-7.10
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** ముఖ్యమైన వ్యవహారాలలో ఎదురైన ఆటంకాలు తొలుగుతాయి.

**వృషభం :** వివాహ, ఉద్యోగ యత్నాలు సాగిస్తారు. సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు.

**మిథునం:** కుటుంబ సభ్యులందరి ప్రోత్సాహం లభిస్తుంది, ఆరోగ్యంపట్ల మెలుకువ అవసరం.

**కర్కాటకం :** శుభకార్యాలలో బంధు, మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. వస్తు లాభం.

**సింహం:** నూతన గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి.

**కన్య :** ఆర్థికపరమైన లావాదేవీలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. స్థలాలు కొనుగోలు చేస్తారు.

**తుల :** సంఘంలో గౌరవప్రతిష్ఠలు పెరుగుతాయి. అపురూపమైన వస్తువులు సేకరిస్తారు.

**వృశ్చికం:** ఇంటియందు శుభకార్యాల ప్రసాత్సన వుంటుంది. నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఓర్పు, నేర్పులతో ఎంతటి కార్యాన్నైనా సాధిస్తారు.

**మకరం:** భూములు, స్థలాలు కొనుగోలు చేస్తారు. బంధువ నుండి కీలక సమాచారం అందుకుంటారు.

**కుంభం:** రావలసిన పాతబాకీలు వసూలవుతాయి. నూతన పెటుబ్బడులకు అనుకూలమైన కాలం.

**మీనం :** సన్నిహితులనుండి శుభవార్తలు అందుకుంటారు. నూతన కాంట్రాక్టులు లాభిస్తాయి.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ప్రజాస్వామ్యం గెలిచిన రోజు

>> బెదిరింపులు, పోలీసులు చూడనట్టు చూడటం! ఇవన్నీ సాధారణమైపోయిన కాలమని గుర్తుచేశారు. పులివెందులలోనే 11 మంది, ఒంటిమిట్టలో పలువురు అభ్యర్థులు స్వేచ్ఛగా నామినేషన్లు దాఖలు చేయడం ప్రజాస్వామ్యం మళ్లీ శ్వాస తీసుకున్న సంకేతమని ఆయన అన్నారు. వైఎస్సార్సీ 'లక్కీ నంబర్' అని చెప్పుకునే 11 నామినేషన్లు పులివెందులలో రావడం, ప్రజలు ఇక భయంకి లోబడరనే స్పష్టత ఇస్తోంది అన్నారు. ఓటమి భయం ముందే పసిగట్టి వైఎస్సార్సీ అడ్డగోలు ఆరోపణలకు దిగిందని, ఎన్నికల కమిషనర్ టిడిపికి అనుకూలంగా వ్యవహరించారనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. నీలం సాహ్ని గారు వైఎస్సార్సీ ప్రభుత్వంలోనే నియమితులైనవారు ఈ వాస్తవం మర్చిపోకూడదు అని గుర్తుచేశారు. ప్రజల ఓటు హక్కును కాపాడడంలో ఈసారి పోలీసులు తటస్థంగా, ధైర్యంగా వ్యవహరించారని ప్రశంసించారు. ఎక్కడా భయభ్రాంతులులేకుండా దాదాపు 85శాతం పోలింగ్‌జరగడం ప్రజల్లోని ఉత్సాహానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఇది ప్రజాస్వామ్యం గెలిచిన రోజు. వైఎస్సార్సీ ఏకగ్రీవ పాలనకు ముగింపు పలికిన రోజు. పులివెందుల, ఒంటిమిట్టలో టిడిపి అభ్యర్థుల ఘన విజయం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణకు ఇదిఆరంభమని, పార్టీశ్రేణులు మరియు ప్రజాస్వామ్యవాదులందరికీ అభినందనలు తెలిపారు.

# రెండు స్థానాలు టిడిపివే: మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**కడప కార్పొరేషన్, ఆగస్టు 12 ప్రభాతవార్త:** ఉమ్మడి కడప జిల్లాలో నిర్వహించిన రెండు జడ్పిటిసి స్థానాలను టిడిపి కైవసం చేసుకుంటుందని రాష్ట్ర రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికల ఇన్చార్జిగా తనను నియమించారని పేర్కొన్నారు. అభివృద్ధిని చూసి ఓటు వేయాలని తాము ప్రజలను కోరామని తెలిపారు. రాష్ట్ర విభజన సమయంలో భద్రాచలం తెలంగాణకువెళితే, ఒంటిమిట్ట కోదండరామ స్వామి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా నిర్వహించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. రెండు జెడ్పిటిసి స్థానాలు గెలిచి సిఎంకు కానుకగా ఇస్తామని పేర్కొన్నారు. కొన్ని మీడియా ఛానళ్లలో మంత్రి రౌడీయిజం చేస్తున్నాడని ప్రచారం చేయడం దుర్మార్గమన్నారు. టిడిపి కార్యకర్తకు ఆపద వస్తే పార్టీ తరపున తాము ఆదుకుంటామని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం ఉంది కాబట్టే వైఎస్సార్సీ అభ్యర్థులు నామినేషన్ వేశారని గుర్తుపెట్టుకోవాలన్నారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో మూడు కోట్లకు పైగా ఓటు హక్కు ఉన్న స్థానాలను ప్రత్యర్థులను భయపెట్టి ఏకగ్రీవం చేశారని, ప్రస్తుతం 35 వేల ఓట్లు ఉన్న స్థానానికి మాత్రమే ఇక్కడ ఎన్నికలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఎవరి హయాంలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారో దీనిని బట్టి స్పష్టమవుతుందని తెలిపారు. అభ్యర్థులను కనీసం నామినేషన్ కూడా వేయించలేదని చెప్పారు. ప్రేమ, అనురాగాలతో ఓటు అడిగాము తప్ప, ఎక్కడ రాజీ, లాలూచీ తాము పడలేదని పేర్కొన్నారు. టిడిపి ఏజెంట్లపై వైఎస్సార్సీ మూకలు రౌడీయిజం, దుర్భాషలాడడం చేశారని తెలిపారు. పెన్షనర్లు ఓటు హక్కు వినియోగించుకునేందుకు వెళితే వైఎస్సార్సీ మూకలు బెదిరించాలని చెప్పారు. ఎమ్మెల్యే ఆర్కే పార్టీ అమర్నాథ్ రెడ్డి మంత్రి రాంప్రసాద్ రెడ్డికి ఇక్కడ ఏం పని అనడం హాస్యాస్పదమన్నారు.

# సీమలో తొలి రైల్వే లోకోపైలట్‌గా అమల కుమారి

## 29మందికి లోకోపైలట్ పదోన్నతులు



**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 12,ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో ఇటీవల జరిగిన లోకో పైలట్‌ల పదోన్నతులలో అమల కుమారి అనే మహిళ సైతం రైల్వే లోకోపైలట్‌గా ఎంపికయ్యారు. స్థానిక డిఆర్ఎం కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిఆర్ఎం చంద్రశేఖర్‌గుప్తా, సీనియర్ డిఇఇ (టిఆర్ఎస్ఓ) సి వీరయ్య, డిపిఓ కోఆర్డినేషన్ హెచ్ఎల్ఎన్ ప్రసాద్‌లు అమల కుమారికి లోకోపైలట్ నియామక పత్రాలు అందచేశారు. ఆర్ఆర్‌బి 2019బ్యాచ్‌కి చెందిన అమల కుమారి శిక్షణ అనంతరం 2020 ఏప్రిల్ 20న సహాయ లోకో పైలట్‌గా తనకెరీర్‌ను ప్రారంభించారు. అహర్నిశ శ్రమ, కృషి,వృత్తి పట్ల నిబద్ధతను ప్రద ర్శించి తాజాగా జరిగిన లోకోపైలట్ పదోన్నతుల ప్రక్రియలో 29మంది అభ్యర్థులు ఎంపిక కాగా వీరిలో గుంతకల్లు డివిజన్‌లో తొలి మహిళా లోకోపైలట్(గూడ్స్)గా అమల కుమారి పదోన్నతి పొందారు.

**ప్రమాదాన్ని నివారించిన లోకో పైలట్‌కు అవార్డు :** గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని గుత్తిలో లోకో పైలట్‌గా పనిచేస్తున్న నరేంద్రకుమార్ మీనా సమయస్ఫూర్తి చాకచక్యంతో వ్యవహరించి రైలు ప్రమాదాన్ని నివారించేందుకు డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైల్వే ఉద్యోగి వృత్తి పట్ల బాధ్యతగా భావించి విధులు నిర్వర్తించాలని కోరారు.

# రాష్ట్రానికి కొత్తగా సెమీ కండక్టర్ ప్రాజెక్టు

>> సిస్టమ్‌కు ఉత్ప్రేరకంగా పని చేయడం ద్వారా ఇవి పరోక్షంగా అనేక ఉద్యోగాల కల్పనకు దోహదపడతాయని కేంద్రం పేర్కొంది. డేటా సెంటర్లు, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, టెలికాం, ఆటోమోటివ్, ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్‌లో సెమీకండక్టర్లకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ నాలుగింటిని కొత్తగా ఆమోదించామని వివరించింది. నూతన సెమీ కండక్టర్ ప్రాజెక్టులు దేశంలో సాంకేతిక పరిజ్ఞానంలో స్వావలంబన సాధించడంతో పాటు ఆత్మనిర్భర్ భారత్‌ను సాకారం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని కేంద్రం వెల్లడించింది. నిత్య జీవితంలో వాడే సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ఎల్ఇడి టీవీలు, వైద్య పరికరాలు, స్మార్ట్ వాహనాలు ఇవన్నీ సులభంగా పనిచేయడానికి సెమీ కండక్టర్ టెక్నాలజీయే కీలకం. జర్మేనియం, సిలికాన్, గేలియం ఆర్సెనైడ్ వంటి పదార్థాలను సెమీ కండక్టర్‌లుగా ఉపయోగిస్తుంటారు. వీటితో ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్స్ (ఐసీ) లేదా మైక్రోచిప్స్‌ను తయారు చేస్తారు. ఇవి ఎలక్ట్రానిక్ వస్తువులకు మెదడులా పని చేస్తాయి. సాంకేతికత పురోగతిలో సెమీ కండక్టర్ల ప్రాధాన్యం పెరుగుతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), నానో టెక్నాలజీ, 5జీ కమ్యూనికేషన్, అంతరిక్ష, రక్షణ పరిశోధనలు, గ్రీన్ హైడ్రోజన్ ఇంధన తయారీ, ఎలక్ట్రిక్ వెహికల్స్ వంటి రంగాల్లో వీటి పాత్ర కీలకంగా మారుతోంది.

**ప్రధానికి సిఎం కృతజ్ఞతలు**

రాష్ట్రానికి సెమీకండక్టర్ పరిశ్రమ కేటాయించిన ప్రధాని మోడీకి ముఖ్యమంత్రి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. చిప్ ప్యాకేజింగ్‌తో బ్యాకెండ్ సెమీకండక్టర్ తయారీ సామర్థ్యం పెరుగుతుందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఎపిలో పూర్తి ఎలక్ట్రానిక్స్ పర్యావరణ వ్యవస్థను పెంపొందిస్తుందన్నారు.

**మంత్రి నారా లోకేశ్ హర్షం**

ఆంధ్రప్రదేశ్‌కు సెమీ కండక్టర్ల ప్రాజెక్టు కేటాయిస్తూ కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయంపై మంత్రి లోకేశ్ ఎక్స్ వేదికగా హర్షం వ్యక్తం చేశారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌నేతృత్వంలో సెమీకండక్టర్‌తయారీ ఎపికి వస్తోందని చెప్పారు. ఈ ప్రాజెక్టును మంజూరు చేసినందుకు ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# 31 నామినేటెడ్ పోస్టుల భర్తీ

>> మరియు అభివృద్ధి కార్పొరేషన్ – మరుపిల్ల తిరుమలేశ్వరరావు – విజయవాడ వెస్ట్ – ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాల ఏకరి, ఏకిల, వ్యాకుల, ఏకిరి, నాయనివారు, పాలెగారు, తోలగారి, కవలి సంక్షేమ .అభివృద్ధి సంఘం – నాగేశ్వర నాయుడు కందూరి – రాయచోటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూర్బాష / దుదేకుల కార్పొరేషన్ – నాగుల్ మీరా కాసునూరి – విజయవాడ వెస్ట్ – టిడిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురకుల, పొందర సంక్షేమ మరియు అభివృద్ధి సంఘం – నరసింహులు దామోదర – నరసన్నపేట – టిడిపి ఆంధ్రప్రదేశ్ వికలాంగులు మరియు వృద్ధ పౌరుల సహాయ కార్పొరేషన్ – నారాయణ స్వామి – రాప్తాడు – టిడిపి ఆంధ్రప్రదేశ్ కనీస వేతన సలహా బోర్డు – పెళ్ళకూరు శ్రీనివాసులు రెడ్డి – కోవూరు – టిడిపి, మాంసం అభివృద్ధి కార్పొరేషన్ – ప్రకాశ్ నాయుడు – సింగనమల . తెలుగు మరియు సంస్కృత అకాడమీ – ఆర్. డి. విల్సన్ – నెల్లూరు సిటీ – బిజెపి, ఆంధ్రప్రదేశ్ సగర / ఉప్పర సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ – ఆర్. వెంకటరమణప్ప – పెనుకొండ – టిడిపి ఆంధ్రప్రదేశ్ నాగవంశం సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ – రామనారాయణ రావు ఎరుబోతు– విజయవాడ సెంట్రల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాళింగ కోమటి/ కాళింగ వైశ్య సంక్షేమ మరియు అభివృద్ధి సంఘం – రమేష్ మొదలవలస– ఆమదాలవలస, సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ – రవి మండలపు– రాజమండ్రి సిటీ – టిడిపి ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక కార్పొరేషన్ – రెడ్డి అనంత కుమారి – కొత్తపేట, ఆంధ్రప్రదేశ్ బెస్తా సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ – శ్రీధర్ బొమ్మన – సుల్లూరుపేట ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ – షేక్ రియాజ్ –జెఎస్పి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీరశైవ లింగాయత, లింగబలిజ సంక్షేమ మరియు అభివృద్ధి సంఘం – స్వప్న – అనంతపూర్ అర్బన్ – టిడిపి, ఆంధ్రప్రదేశ్ కృష్ణ బాలిజ / పూసల సహకార ఆర్థిక కార్పొరేషన్ లిమిటెడ్ – త్రిమూర్తులు గంట – భీమవరం – టిడిపి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జంగం సంక్షేమ మరియు అభివృద్ధి సంఘం – వి. చంద్రశేఖర్ – పీలేరు – టిడిపి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దాసరి సంక్షేమ మరియు అభివృద్ధి సంఘం – వెంకట రత్నాజీ పొత్నూరు – శృంగవరపుకోటలను నామినేట్ చేసారు.

13-08Pg3exHMNWJQETCRK_13-08Pg3exHMNWJQETCRK.qxd 8/12/2025 10:41 PM Page 1



# 'ఫాస్టాగ్' ఉంటేనే

## అలిపిరి టోల్‌గేట్‌లో వాహనాలకు అనుమతి!



**తిరుమల,ఆగస్ట్ 12ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి దేశం నలుమూలల నుండి తమ సొంత వాహనాల్లో, ట్యాక్సీల్లో తిరుమలకు విచ్చేస్తున్న యాత్రికులు "ఫాస్టాగ్"తప్పనిసరిగా ఉంటేనే అలిపిరి టోల్‌గేట్‌లో వాహనాలను అనుమతించనున్నారు. ఈ నూతన నిబంధనలు ఆగస్ట్ 15వతేదీ శుక్రవారం ఉదయం నుండి అమలులోకి వస్తున్నాయి. ఫాస్టాగ్ లేని వాహనాలకు అలిపిరి టోల్‌గేట్‌వద్దే ఐసిఐసిఐ బ్యాంక్ సహకారంతో ప్రత్యేక ఫాస్టాగ్ జారీకేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఎవరైనా యాత్రికులు తమ వాహనాలకు ఫాస్టాగ్ సదుపాయం లేకుంటే ఈ కేంద్రంలో తక్కువ సమయంలోనే ఆ సదుపాయం పొంది ,ఆ తరువాత వాహనాల్లో తిరుమలకు చేరుకునేలా చూస్తారు. వాహనాల రద్దీని నియంత్రించడం, భక్తులకు మెరుగైన భద్రతా ప్రమాణాలు కల్పించడంకోసం పారదర్శకమైన సేవలు అందించడమే టిటిడి నిర్ణయం తీసుకున్నట్లు టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు తెలిపారు. ప్రతిరోజూ తిరుమలకు దేశం నలుమూలల నుండి సరాసరి 10వేలవరకు యాత్రికుల వాహనాలు...6వేలకుపైగా ట్యాక్సీలు, స్థానికుల వాహనాలు, కొండపై వ్యాపారుల వాహనాలు ఇలా 20వేలవరకు తిరుమలకు చేరుతున్నాయి. వాహనాలకన్నిటికీ దాదాపు ఫాస్టాగ్‌సౌకర్యం కలిగిఉంటారు. తక్కువ సంఖ్యలో వాహనాలకు ఫాస్టాగ్ లేకుండా డిజిటల్ విధానంలో టోల్‌గేట్‌లో ఫీజు చెల్లింపులు జరుగుతున్నాయి. ఇకపై ఆ విధానం కూడా స్వస్తిపలికి తప్పనిసరిగా ప్రతి వాహనం ఫాస్టాగ్ ఉంటేనే తిరుమలకు అనుమతించాలని టిటిడి తాజా ఉత్తర్వులు వెలువడించింది.

> 15నుండి కొత్త నిబంధనలు విధిగా అమలు
>
> భద్రత, రద్దీ నియంత్రణకోసమే టిటిడి నిర్ణయం

దేవదేవుని దర్శనం కోసం తిరుమలకు సొంత వాహనాలేగాక ట్యాక్సీలు కూడా యాత్రికులు వస్తున్నారు. ఇదేగాక 450వరకు ఆర్టీసి బస్సులు అలిపిరి టోల్‌గేట్ దాటుకుని వస్తుంటాయి. అక్కడ సప్తగిరి తనిఖీ కేంద్రం లో 12,13 లేన్లు వర కు వాహ నాలను అను మ తిని స్తు న్నా రు. వాహ నా లను తనిఖీ చేసుకోవడమేగాక వాటికి టోల్‌ఫీజు కూడా చెల్లించడం తప్పనిసరి. దీనివల్ల వాహనాలు కిలోమీటర్లు బారులుతీరుతున్నాయి. టోల్‌గేట్‌లో వాహనాలకు ఫాస్టాగ్ అమలుచేస్తే మరింత త్వరగా వాహనాలు తిరుమలకు కదిలే వీలుంటుందని టిటిడి భద్రత వర్గాలు సూచించాయి. ఎక్కడ నుండైనా తిరుమలకు వచ్చే వాహనాలకు ఫాస్టాగ్ సౌకర్యం తప్పనిసరి చేస్తూ టిటిడి కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కొత్త నిబంధనలు ఆగస్ట్ 15నుండి అమల్లోకి వస్తున్నాయి. ఫాస్టాగ్ లేని వాహనాలను తిరుమల ఘాట్‌లో ఎట్టిపరిస్థితు ల్లోనూ అనుమతించడం జరగదని ఛైర్మన్ నాయుడు తెలిపారు. టిటిడి తీసుకున్న మార్పులను భక్తులు కూడా పాటించి టిటిడికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తిరుమలకు వాహనాల్లో వచ్చే భక్తులు తమ వాహనాలకు ఫాస్టాగ్ తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు.

# తిరుమల సమాచారం

## ఎస్వీ అన్నప్రసాదం, గోసంరక్షణ ట్రస్ట్‌లకు భూరి విరాళం

### - రూ.1.10కోట్ల రూపాయలు అందజేసిన దాత



**తిరుమల,ఆగస్ట్ 12ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు ట్రస్ట్‌లు, పథకాలకు భక్తులైన దాతలు తమ వంతుగా విరాళాలందించి అవసరమైన వారికి సేవలందించేందుకు ముందుకు వస్తున్నారు. ఇందులో భాగంగా తిరుమలకు వచ్చిన భక్తులకు ఆకలి అనేది తెలియకుండా నిరంతరాయంగా రుచిగా శుచిగా అందిస్తున్న ఉచిత అన్నప్రసాదం ట్రస్ట్‌కు ,గోసంరక్షణ ట్రస్ట్‌కు ఓ దాత 1.10కోట్ల రూపాయలు విరాళాలిచ్చాడు. హైదరాబాద్‌కు చెందిన కాప్టన్‌సర్వీసెస్ సంస్థ అధినేత కొడాలి శ్రీకాంత్ భారీ విరాళాలకు సంబంధించి చెక్కులను అందజేశాడు. మంగళవారం ఉదయం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి ఆలయంలోపల రంగనాయకుల మండపంలో ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు కోటిరూపాయలు, గోసంరక్షణకు 10లక్షలు విరాళాలను అందించాడు.

## టిటిడికి రూ.11లక్షల బ్యాటరీ బగ్గీ వాహనాలు విరాళం



**తిరుమల,ఆగస్ట్ 12ప్రభాతవార్తప్రతినిధి:** ఇష్టదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనార్థం తిరుమలకు వచ్చిన భక్తులను రాంభగీచా అతిధిగృహాల వద్దనుండి ఆలయం వరకు, తిరిగి అదే స్థానానికి చేర్చేందుకు వీలుగా ఓ దాత రెండు బ్యాటరీతో నడిచే బగ్గీ వాహనాలు విరాళమిచ్చారు. 11లక్షలు రూపాయలు విలువైన రెండు,ఆరు సీటర్ల బ్యాటరీ వాహనాలను బెంగుళూరుకు చెందిన చంద్రశేఖర్ భక్తుడు అందించాడు. ఈ వాహనాలకు మంగళవారం ఉదయం ఆలయం ముందు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథంకు వాహనాల రికార్డులు, తాళాలు అందజేశారు. టిటిడి అధికారులు దాతను అభినందించారు.

# విజయవాడలో 24న జాతీయ స్థాయి ఆరోగ్య సదస్సు!

**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:**వైద్యరంగం ప్రైవేటీకరణ ప్రభావాలుపరిష్కారాల్తు అనే అంశంపై ఈ నెల 24న విజయవాడ ఎంజీ రోడ్డులోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో జాతీయ స్థాయి ఆరోగ్య సదస్సు నిర్వహించనున్నట్లు ప్రజారోగ్యవేదిక రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎంవి రమణయ్య, టి కామేశ్వరరావు పేర్కొన్నారు. సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం బాలోత్సవ భవన్‌లో పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ.. ప్రజారోగ్యం ప్రైవేటీకరణ అంశంపై లండన్ స్కూల్ ఆఫ్ హైజీన్ అండ్ ట్రాఫికల్ మెడిసిన్, ఐసిఐహెచ్‌లో బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రొఫెసరు జివిఎస్ మూర్తి, కేన్సర్ల తీవ్రతనివారణ అంశంపై హైదరాబాద్‌లోని ఎంఎన్‌జె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ ప్రొఫెసరు రఘునాథరావు, హైదరాబాద్ సెయింట్ థెరిసా హాస్పిటల్, ఎఎస్‌విఐఎన్‌ఎస్ హాస్పిటల్ నుంచి డి లీల హాజరవుతారని తెలిపారు. వైద్యరంగంలో ప్రభుత్వం తీసుకొస్తున్న సంస్కరణల వల్ల ఈ రంగం తీవ్రంగా ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యాన 10 మెడికల్ కళాశాలలను ప్రైవేటు వారి చేతిలో పెట్టడం, ఎమ్మెల్యేలు వారి వారి నియోజకవర్గాల్లో పబ్లిక్‌ప్రైవేట్ భాగస్వామ్యం (పిపిపి) నమూనాలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఆందోళనను రేకెత్తిస్తోందన్నారు. గవర్నమెంటు మెడికల్ కళాశాలల్లో సెల్ఫ్‌ఫైనాన్స్ పేరుతో 107, 108 జిఓలను తెచ్చి సగం సీట్లను అమ్ముకుంటున్నారని, ఈ పద్ధతిలో రిజర్వేషన్లు సగం తగ్గిపోతాయని రమణయ్య, కామేశ్వరరావు తెలిపారు. ఫలితంగా అణగారిన వర్గాలు, దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న వర్గాల విద్యార్థులు డాక్టర్లు అయ్యే అవకాశం బాగా తగ్గిపోతుందన్నారు. ఏడాదికి రూ.15 వేలు చెల్లించాల్సిన ఫీజు సెల్ఫ్ ఫైనాన్స్ విధానంలో రూ.20 లక్షలు చెల్లించాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ప్రజారోగ్యవేదిక డిమాండ్ చేస్తోందన్నారు.

ఇప్పటికే ఫిబ్రవరి 23న బలమైన ప్రజా ఉద్యమాన్ని ప్రారంభించామని, పలు నగరాల్లో ప్రజలను చైతన్యవంతం చేసేందుకు సెమినార్లు నిర్వహించామన్నారు. 24న విజయవాడలో జరిగే జాతీయ సదస్సుకు నగరంలోని డాక్టర్లు, మేధావులు, ప్రజలు, విద్యార్థులు, ప్రజా సంఘాలు, వివిధ రంగాల్లోని నిష్ణాతులు అత్యధిక సంఖ్యలో హాజరుకావాలని ప్రజారోగ్య వేదిక నేతలు విజ్ఞప్తి చేశారు.

# రాఘవేంద్రస్వామి మహా రథోత్సవం

### - వైభవంగా ఉత్తరారాధన వేడుకలు - స్వామివారికి వసంతోత్సవం



పూజలందుకున్న రాఘవేంద్రస్వామి, రథోత్సవ వేడుకల్లో పాల్గొన్న భక్తుల దృశ్యాలు

**మంత్రాలయం, ఆగస్టు12, ప్రభాతవార్త;** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మహా రథోత్సవం మంగళవారం కన్నుల పండువగా జరిగింది. జయ హో... రాఘవేంద్ర నమో నమా మీ అంటూ భక్తులు భక్తి పారవశ్యంలో మునిగి తేలారు. శ్రీ రాఘవేంద్రస్వామి 354వ సప్త రాత్రోత్సవాల్లో భాగంగా ఉత్తరారాధన వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగం గా స్వామివారి బృందా వనానికి ఉదయం నుంచే పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ, నిర్మల విసర్జన సేవ, రాయర పాదపూజ, మహా మంగళహారతి తదితర పూజ లు చేశారు. అనంతరం వసంతో త్సవం నిర్వహించారు. రంగులు చల్లుకుంటూ తమ భక్తిని చాటుకున్నారు. పీఠాధిపతి భక్తులకు భవిష్యవాణి వినిపించారు. లక్షల సంఖ్యలో భక్తుల మధ్య జయహో రాఘ వేంద్ర అంటూ మహా రథోత్సవం నిర్వహించారు. ఈ రథోత్స వంలో పీంఠధిపతి హెలికాప్టర్దఓ పుష్పాలను రథంపై అభిషేకిం చారు. ఉత్సవాల సందర్భంగా టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి, జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డిలు స్వామివారిని దర్శించుకుని పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. తరలివచ్చిన భక్తులకు శ్రీ మఠం ఆధ్వర్యంలో అన్న దానం, పార్కింగ్ సౌకర్యం, తాగునీరు, వైద్య సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో పండిత కేసరి రాజా ఎస్. గిరియాచార్, ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్‌లు శ్రీనివాసరావు, సురేష్ కోణాపూర్, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి, అసిస్టెంట్ మేనే జర్ ఐపీ నరసింహామూర్తి, పీఆర్వో వ్యాస రాజ ఆచారి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య పోరాటంలో ఉర్దూ భాష పాత్రపై పోటీలు

### - 10వ తరగతి ఉర్దూ విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

### - న్యాయ,మైనార్టీ సంక్షేమ మంత్రి ఎన్ఎండి ఫరూక్



**సచివాలయం,ఆగష్టు 12,ప్రభాతవార్త :** భారత స్వాతంత్ర్య పోరాటంలోఉర్దూ భాష పాత్ర అనే అంశం పై రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఉర్దూ పాఠశాలల్లో వ్యాసరచన,వక్తృత్వ పోటీలను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.ఆగష్టు 15వ తేది 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉర్దూ మాధ్యమ పాఠశాలల్లో 10వ తరగతి చదివే విద్యార్థులకు పోటీలను నిర్వహిస్తున్నట్లు మంగళవారం అమరావతిలో విడుదల చేసిన ప్రకటనలో మంత్రి పేర్కొన్నారు.ఏపి ఉర్దూ అకాడమి నేతృత్వంలో రా ష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ,విద్యాశాఖల సంయుక్త నిర్వహణలో భారత స్వాతంత్ర పోరాటంలో ఉర్దూ భాష పాత్ర అంశంపై పోటీలను 13,14వ తేదీల్లో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు.రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఆయా జిల్లాల మైనార్టీ సంక్షేమశాఖ అధికారులను నోడల్ అధికారులుగా నియమించి పర్యవేక్షణకు ఏర్పాటు చేశామన్నారు.రాష్ట్ర రెండవ అధికారిక భాష ఉర్దూను ప్రోత్సహించడానికి,అభివృద్ధి చేయడానికి మైనార్టీ సంక్షేమ శాఖ అమలు చేస్తున్న కార్యాచరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వ్యాసరచన,వక్తృత్వ పోటీల నిర్వహణతో భాష అభివృద్ధి చెందడమే కాకుండా,ఉర్దూ మాధ్యమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల్లో దేశభక్తి భావాలు కూడా పెంపొందుతాయని మంత్రి ఫరూర్ పేర్కొన్నారు.కుల,మత ప్రాంతీయ భాషా బేధాలకు అతీతంగా నేడు మనం అనుభవిస్తున్నస్వేచ్ఛను స్వాతంత్రోద్యమంలో భారతీయుల ఐక్యతతో కూడిన పోరాటాలే మనందరికీ స్వాతంత్ర్య ఫలాలను అందించాయన్నారు.ఆనాటి స్వాతంత్ర ఉద్యమంలో ఉర్దూ భాష పాత్రపై వ్యాసరచన,వక్తృత్వపోటీల్లో పాల్గొని అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు మొదటి,రెండవ,మూడవ బహుమతులను ప్రదానం చేయడం జరుగుతుందని మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

# తిరుపతి స్మార్ట్‌సిటీ అభివృద్ధి బిజెపిదే!

### రూ.100కోట్లు నిధులు విడుదల చేసిన కేంద్రం

### - తిరుపతిలో బిజెపిరాష్ట్ర అధ్యక్షుడు మాధవ్



తిరుపతిలో ఛాయ్‌పే చర్చలో బిజెపి చీఫ్ మాధవ్

**తిరుపతి రవాణా,ఆగస్ట్ 12 ప్రభాతవార్త:** రాష్ట్రంలో తిరుపతిని స్మార్ట్‌సిటీగా వంద కోట్ల రూపాయలు నిదులు విడుదల చేసి అభివృద్ధి చేసిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేనని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ఉద్ఘాటించారు. ఆంధ్రప్రదేశ్‌లో అన్ని నగరాలు, పట్టణా లను పూర్తిస్థాయిలో అభివృద్ధికి మోదీ కంకణబద్దుల య్యారని అన్నారు. బిజెపి రాష్ట్రఅధ్యక్షుడుగా నియామకమైన తరు వాత మంగళవారం ఉదయం తిరుపతికి వచ్చారు. సారధ్యంయాత్రలో భాగంగా తొలుత ఛాయ్‌పే కార్యక్రమానికి తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్‌తో కలసి ఆయన ద్విచక్రవాహనంపై సాధారణ వ్యక్తిలా హాజరయ్యారు. వాకర్స్ అసోసియేషన్ నాయకులతో కలసి ఆయన ఛాయ్ తాగుతూ తిరుపతిలో సమస్యలు తెలుసుకున్నారు. తిరుపతిని కేంద్రం,బిజెపి చేసిన అభివృద్ధి గురించి చర్చించారు. రాష్ట్రంలో పార్టీ పగ్గాలు చేపట్టిన తరువాత సారధ్యం యాత్రపేరుతో ప్రధాని మోదీ స్ఫూర్తితో చేపట్టానన్నారు. ఛాయ్‌పేలో స్థానికుల నుండి సమస్యలు తెలుసుకునేందుకు వీలు కలుగుతుందన్నారు. రాష్ట్రరాజధాని అమరావతిని స్మార్ట్‌సిటీ పథకం అమలుకు కేంద్రప్రభుత్వం అనుమతిమంజూరు చేసిందన్నారు. తిరుపతిలో సాంస్కృతిక వైబవం గురించి తెలుసుకున్నారు. వాకర్స్ కు సౌకర్యాలు కల్పించాలని బిజెపి నాయకులు, సీనియర్ సిటిజన్స్ వినతి పత్రాలు అందించారు. చాయ్‌పే చర్చలో బిజెపి తిరుపతి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, మాజీ ఎంపి డాక్టర్ వరప్రసాద్, బిజెపి నాయకులు చంద్రారెడ్డి, గుండాల గోపీనాథరెడ్డి, కోలా ఆనంద్,మునిసుబ్రమణ్యం, సైకం జయచంద్రారెడ్డి, పృథ్వీరెడ్డి, వరప్రసాద్, పొనగంటి భాస్కర్, గాలిపుష్పలత, సింగంశెట్టి సుబ్బరామయ్య, పిసి రాయల్,రాటకొండ విశ్వనాథ్, పాల్గొన్నారు.


## ఎస్సీ వర్గీకరణ దళితుల ఐక్యతపై మోడీ చేసిన కుట్ర



మీడియాతో మాట్లాడుతున్న డాఆర్ఎస్ రత్నాకర్

**విజయవాడ, ఆగస్టు 12, ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణ దళితుల ఐక్యతపై మోడీ, బిజెపి జాతీయస్థాయిలో చేసిన అతిపెద్ద కుట్ర కు వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధం కావాలంటూ మాల మహానాడు అండ్ రాక్స్ జాతీయ అధ్యక్షుడు డా ఆర్ఎస్ రత్నాకర్ మాలల జాతికి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు నాటి కాంగ్రెస్ పార్టీ పంజాబ్, హర్యానాలో బీజం వేస్తే నేడు మోడీ దేశం మొత్తం అమలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వందలో కేవలం నలుగురుకి మాత్రమే వర్గీకరణ ఫలాలు దేశవ్యాప్తంగా వున్న 1108 కులాలకు మోడీ, అదేవిధంగా నాలుగు సీట్లను తెలుగు రాష్ట్రాల్లో 59 ఎస్సీ కులలకు చంద్రబాబు, రేవంత్‌రెడి ఎలా పంచుతారని ప్రశ్నించారు. ఇది దళితుల ఐక్యతపై కుట్ర అన్నారు. చంద్రబాబు మాల సామాజికవర్గంపై పగ తీర్చుకుంటుంటే దానిపై జగనన్న ముద్దులతో సరిపెట్టేశాడు తప్ప నేటికి స్పందన కరువైందని ఇలా అన్ని రాజకీయ పార్టీలు టార్గెట్ చేసి మాలలను అణచివేస్తుంటే చెంచాగిరికి అలవాటు పడ్డ మాల ప్రజా ప్రతినిథులు నోరు మెదపకపోవడం మాల జాతి ప్రజలు గమనిస్తూనే వున్నారని హెచ్చరించారు.

# బసవ ఎక్స్‌ప్రెస్‌లో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్న ఆర్‌డిఎస్ఓ




బసవ ఎక్స్‌ప్రెస్ బ్రేకింగ్ సిస్టమ్ చిత్రం

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 12,ప్రభాతవార్త** వారం రోజుల నుంచి రైల్వే యంత్రాంగానికి విశ్రాంతి లేకుండా చేసిన బసవ ఎక్స్‌ప్రెస్ బ్రేక్‌ప్రెషర్ డ్రాప్ సమస్యను రైలు యాంత్రిక, సాంకేతిక లోపాలను గుర్తించేందుకు లక్నోలోని రీసెర్చ్ డిజైన్డ్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్(ఆర్‌డిఎస్ఓ) రంగంలోకి దిగింది. రాయలసీమ జిల్లాల మీదుగా మైసూర్-బాగల్‌కోట్-మైసూరు మధ్య తిరిగే 17307/08 బసవ ఎక్స్‌ప్రెస్‌లో ఏర్పడిన యాంత్రిక, సాంకేతిక సమస్యల కారణంగా గత వారం రోజులుగా ఈ నెల 5వ తేదీ నుండి రైల్వే యంత్రాంగానికి ముఖ్యంగా యాంత్రిక విభాగానికి అంతుబట్టని సమస్యగా మారింది. బసవ ఎక్స్‌ప్రెస్ బ్రేకింగ్‌లో లోపంలో బసవ ఎక్స్‌ప్రెస్ ఫార్మేషన్ రేక్‌ను రైల్వే ఉన్నతాధికారుల ఆదేశాలతో హుబ్లీ డివిజన్ కోచింగ్ డిపోకు తరలించారు. జర్మనీ దేశపు అత్యాధునిక యాంత్రిక,సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన లింక్ హాఫ్ మెన్ బుష్(ఎల్ఎచ్‌బి) బోగీలు కలిగిన బసవ ఎక్స్‌ప్రెస్ ఫార్మేషన్‌లో 50కి.మీల వేగానికి చేరుకోగానే బ్రేక్ షెఫర్డ్ డ్రాప్ కావడం రైలు మొరాయించడం/ఆగిపోవడం సమస్యలతో ప్రయాణికులు, రైల్వే సిబ్బంది పడ్డ ఇబ్బందులు వర్ణణాతీతం. రైల్వే అధికార యంత్రాంగం ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో బోర్డు ఆదేశాల మేరకు లక్నోలోని ఆర్‌డిఎస్ఓ కోచింగ్ డైరెక్టర్, డైరెక్టరేట్ బృందం బసవ ఎక్స్‌ప్రెస్ బ్రేకింగ్ విధానంలో ఏర్పడిన లోపాన్ని గుర్తించే పనిలో పడ్డారు. ఇందులో భాగంగా సోమవారం నైరుతి రైల్వే హుబ్లీ కోచింగ్ డిపోలో బసవ ఎక్స్‌ప్రెస్‌కు చెందిన 21ఎల్‌హెచ్‌బి బోగీల ఫార్మేషన్ బ్రేకింగ్ విధానంలో బ్రేకింగ్ కంట్రోల్ ప్యానెల్, పైప్‌లైన్లు,బ్రేక్‌ప్రెషర్,ఎఫ్‌పి,బ్రేకింగ్ డిస్కులను,అలారం చైన్ పుల్లింగ్(ఏసిపి),ఫేయిలూర్ ఇండక్షన్ బ్రేక్ అప్లికేషన్(ఫిబా),ఫైర్ డిడక్షన్ యూనిట్(ఎఫ్‌డియు),బ్రేక్ అగ్జిలేటర్ యూనిట్(బిఏసి), ఏఎల్‌పి/టీఎంఆర్ ఎమర్జెన్సీ,ఎయిర్ సప్లై యూనిట్(ఏఎస్‌పి) వంటి కీలక విషయాల పనితీరును ఇప్పటికే గుంతకల్లు రైల్వే డివిజన్ సిబ్బంది శ్రమించిన ఫలితం లేకపోయింది. ప్రస్తుతం హుబ్లీ కోచింగ్ డిపోలో బసవ ఎక్స్‌ప్రెస్ రైలు రేక్‌ను ఆర్‌డిఎస్ఓ కోచింగ్ డైరెక్టర్,డైరెక్టరేట్ బృందం,హుబ్లీ సిఅండ్‌డబ్ల్యూ అధికారులు, నిపుణులైన స్కిల్డ్ ఆర్టిజాన్‌లు టెక్నీషియన్స్ సిబ్బంది రైలులో ఏర్పడిన లోపాన్ని గుర్తించేందుకు బోగీల వారిగా శతవిధాలుగా ప్రయత్నిస్తున్నారు.

# అమరావతిలో నేడు బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి శంకుస్థాపన

**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:**అమరావతిలో బసవతారకం ఆసుపత్రికి 21 ఎకరాల కేటాయింపు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరుకానున్న బాలకృష్ణ, కుటుంబ సభ్యులు తొలి దశలో 300 పడకల సామర్థంలో ఆసుపత్రి నిర్మాణం అమరావతిలో బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి బుధవారం శంకుస్థాపన చేయనున్నారు. తుళ్లూరు అనంతవరం గ్రామాల మధ్య ఈ ఆసుపత్రిని నిర్మించబోతున్నారు. బసవతారకం ఆసుపత్రి కోసం 21 ఎకరాల భూమిని సీఆర్డీయే కేటాయించింది. రేపు ఉదయం 9.30 గంటలకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమానికి టీడీపీ ఎమ్మెల్యే, బసవతారకం ఆసుపత్రి ఛైర్మన్ నందమూరి బాలకృష్ణ, కుటుంబ సభ్యులు హాజరుకానున్నారు. అమరావతి బసవతారకం ఆసుపత్రిని తొలి దశలో 300 పడకల సామర్థంతో నిర్మించనున్నట్టు సమాచారం. ఆ తర్వాత దీన్ని వెయ్యి పడకలకు విస్తరించనున్నారు. వాస్తవానికి 201419 మధ్య కాలంలోనే అమరావతిలో క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి అడుగులు పడ్డాయి. అప్పట్లోనే ప్రభుత్వం ఆసుపత్రికి భూమిని కేటాయించింది. అయితే 2019లో వైసీపీ విజయం సాధించడంతో ఆసుపత్రి నిర్మాణ పనులు ముందుకు సాగలేదు. ఇప్పుడు మరోసారి ప్రభుత్వం స్థలం కేటాయించడంతో... ఆసుపత్రి నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని భావిస్తున్నారు.

# దేశ రక్షణలో సైనికుల సేవలు మరువలేం

### - హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్



:మాజీ సైనికుల సంక్షేమశాఖ ఏర్పాటు చేసిన సదస్సులో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్

**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:**దేశ రక్షణలో సైనికుల సేవలు మరువలేమని హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్ అన్నారు. మాజీ సైనికోద్యోగులకు డ్రోన్ల వినియోగంతో మరోసారి దేశానికి, సమాజానికి సేవలు అందించే అవకాశం వచ్చిందని, దాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్ తెలిపారు. మంగళవారం హోటల్ మినర్వాలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్ హాజరయ్యారు.జ్యోతి ప్రజ్వలన చేసారు. ఈ సందర్భంగా హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్ మాట్లాడుతూ దేశానికి సేవలు అందించిన మాజీ సైనికోద్యోగులు డ్రోన్ల వినియోగంతో మరోసారి సమాజానికి సేవలు అందించే అవకాశం వచ్చిందన్నారు. దీని ద్వారా వాళ్లు ఉపాధి పొందుతూ కొద్దిమందికి స్వయం ఉపాధి అవకాశాలను కూడా కల్పించవచ్చాన్నారు. రాష్ట్రప్రభుత్వంలో సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ ఎంతో ప్రాముఖ్యం కలిగి ఉందని, మాజీ సైనికోద్యోగులకు ఎంతో సేవలు అందిస్తుందన్నారు. అంతేకాకుండా వారికి ఇంకా ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనాఉందన్నారు. దేశ రక్షణకు పాటుపడిన వారికి ఎన్ని అవకాశాలు కల్పించినా తక్కువేనన్నారు. డ్రోన్ల వినియోగంలో కోరమాండల్ కల్పిస్తున్న అవకాశాలను వారు ఉపయోగించుకోవాలని, ఇది ఆరంభం మాత్రమేనన్నారు.

కోరమాండల్ కంపెనీ, మాజీ సైనికోద్యోగులు ఇద్దరూ దీన్ని ఉపయోగించుకొని ముందుకు వెళ్లాలన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయాధారిత రాష్ట్రమని రైతులు ఎరువులు, పురుగు మందుల వినియోగానికి డ్రోన్ల ద్వారా స్ప్రే చేయడంతో తక్కువ సమయంలో పని పూర్తి చేయవచ్చన్నారు.

## రాష్ట్రంలో మద్యం దుకాణాలకు అనుసంధానంగా పర్మిట్ రూమ్‌లు

**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం మద్యపాన ప్రియులకు గుడ్ న్యూస్ చెప్పింది. ఏపీ ఎక్సైజ్ రూల్స్ 2024ను సవరణ చేస్తూ.. ఏపీలో పర్మిట్ రూమ్‌లు అనుమతించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ మీనా జీవో ఎంఎస్ నెంబర్ 273కి అనుమతించింది. పర్మిట్ రూమ్‌కు సంబంధించి నియమ నిబంధనలను ఉత్తర్వుల్లో వెల్లడించింది.మద్యం దుకాణాలకు అనుసంధానంగా గదులు లేకపోవడంతో మద్యం ప్రియులు రోడ్లపై చేరి అల్లరు చేస్తున్నారు.అనేక సమస్యలు సృష్టిస్తున్నారు.ఈ క్రమంలో ప్రభుత్వం పర్మిట్ రూమ్‌లకు అనుమతినిచ్చింది.

## ఆశా వర్కర్లకు 6 నెలలు ప్రసూతి సెలవులు

**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి :** ఆశా వర్కర్లకు సంబంధించి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఆశా వర్కర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం మూడు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంది. తాజాగా ప్రభుత్వం ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసింది. మొదటి రెండు ప్రసవాల కోసం 180 రోజులు (6 నెలలు) పూర్తి జీతంతో ప్రసూతి సెలవులు ప్రకటించింది. ఆశా వర్కర్ గా పనిచేయడానికి గరిష్ట వయసు 62 సంవత్సరాలుగా నిర్ణయించింది. సంవత్సరానికి నెలవారీ గౌరవ వేతనం 50 శాతం అంటే రూ.5,000 చెల్లింపు చేపట్ట నుంది. గరిష్టంగా మొత్తం 1,50,000 వరకు చెల్లింపు చేపట్టనుంది. రిటైర్మెంట్ తరువాత ఆర్థిక భద్రత ఉద్దేశంగా ప్రభుత్వం నిర్ణయం.

VMRDA VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY

"e"-Procurement Tender Notice

The VMRDA Visakhapatnam invites RFP Bids on "e" Procurement Platform for following works

| Name of the Project | Tender Notice Nos | Last Date |
|---|---|---|
| Development of the Land Parcel Located in Madhurawada Heights, Visakhapatnam on Area-Share Model through PPP Mode. | 34/2025-26/ CE/SE-I/EE-I/ VMRDA Dt: 08-08-2025 | 09-09-2025 03.00 PM |

For further details please logon to www.apeprocurement.gov.in METROPOLITAN COMMISSIONER, VMRDA

వార్త

చేయకుండానే చేశాననేవాడు అధముడు, కొద్దిగా చేసి కొండంత చేశానని చెప్పేవాడు గర్వపోతు. ఎంతో చేసి కొంచెమే చేశానని చెప్పేవాడు సజ్జనుడు.

-ఆది శంకరాచార్యులు

# బురద వరద!

వానొచ్చె.. వరదొచ్చె.. కాదు కాదు ఈసారి బురదను కూడా వెంటబెట్టుకొని వచ్చింది. ఏదో ఉత్తరాఖండ్‌లో పెద్దఎత్తున వరద బురదను కూడా తీసుకొచ్చింది. ఎన్నో ప్రాంతాలను ముంచెత్తింది. ఎన్నో జీవితాలను అతలాకుతలం చేసిందని పత్రికల నిండా వార్తలే. ఎన్నో ప్రత్యక్ష కథనాలూ చూశాం. కాగా ఇప్పుడు హైదరాబాద్‌లో కూడా కుండపోత వర్షాలకు బురద కొట్టుకొని వచ్చిందని కొన్ని ప్రాంతాల వార్తా కథనాలు. ఉత్తరాఖండ్‌లో బురద పొంగి పొర్లటానికి అక్కడ క్లౌడ్‌బరస్ట్ వల్లనే అలా జరిగిందని వాతావరణ శాస్త్రజ్ఞులు ముందే చెప్పారు. అలాగే జరిగింది. కాగా హైదరాబాద్‌లో కూడా ఆది,సోమవారాల్లో కురిసిన భారీ వర్ష తదనంతర పరిస్థితులను చూసి ఇక్కడా క్లౌడ్ బరస్ట్ జరిగిందని నగరవాసులు చర్చించుకుంటున్నారు. చిన్నపాటి వర్షానికే జంటనగరాల్లో మురికి కాల్వలు పొంగుతాయి. చెరువులన్నీ నిండుతాయి.లోతట్టు ప్రాంతాలూ మునుగుతాయి. భూగర్భ డ్రెయినేజీ వ్యవస్థ గురించి పలుసార్లు అనుకుంటాంగానీ హైదరాబాద్ అనగానే చెరువులే కదా? అందుచేత నీరు నిండిపొర్లుతున్నప్పుడు కొద్దిసేపు నీరు రోడ్ల మీద నిల్వ ఉండడం వాన ప్రక్రియే. జంట నగరాల్లో వరదనీరు సాఫీగా వెళ్లే మార్గాలు లేకనే రోడ్ల మీద 3,4 అడుగుల మేరకు నీరుతో నిండిపోతోంది. గొలుసుకట్టు చెరువులునూ నీటి ప్రవాహానికి ఆటంకం వలన కూడా రోడ్ల మీద నీళ్లు ఎక్కువసేపు నిలిచిపోతున్నాయి. దీని కారణంగానే నాలాల్లోకి త్వరత్వరగా నీరు తీసుకోలేకపోవడమే భారీ వర్షాలనంతరం జనజీవనానికి అడ్డంకులు ఏర్పరుస్తోంది. వందేళ్లలో మూసీ ఆక్రమణలు ఇంతింత కాదు. అవి కూడా వరద కాల్వల్లో ఏటా పూడిక తీయలేకపోవడమూ భాగ్యనగరానికి ముప్పే! వరద నీరు ఇంకే ఇంకుడు గుంతలే ప్రతి ఇంటికి శ్రీరామరక్ష. అయినా ఈసారి వచ్చిన వర్షాలు ఆగమాగం చేస్తున్నాయి. వారం పదిహేను రోజులుగా దేశమంతటా ఇదే పరిస్థితి. వరుణుడు విరుచుకుపడ్డాడనే అనుకుంటున్నాం. కానీ ఇప్పటి వానలు కర్షకుడికి హర్షం తెప్పించేవే. నిన్న మొన్నటి వర్షాలకు నగరం చిగురుటాకులా వణికిపోయింది. జనజీవనం స్తంభించింది. లోతట్టు ప్రాంతాలు మునిగిపోయాయి. అపార్టుమెంట్ల సెల్లార్లన్నీ చెరువుల్ని తలపిస్తున్నాయి. నాలాలు నోర్లు తెరుచుకున్నాయి. డ్రెయినేజీల మ్యాన్‌హోల్స్ పొంగిపొర్లాయి. కార్లు, స్కూటర్ల వంటి వాహనాలు వరద నీటిలో మునిగాయి. కొట్టుకుపోయి అల్లంత దూరానికి వెళ్లిపోయాయి. ఇవన్నీ వానొచ్చినప్పుడల్లా ప్రత్యక్షమయ్యే దృశ్యాలు.గోదావరి పొంగినప్పుడు మాత్రమే వరద, బురద దృశ్యాలు తలపిస్తాయి.అప్పుడు కూడా వరద ముందొచ్చి బురద తర్వాత చేరుతుంది. నీరు ఇంకిపోయినప్పుడు మాత్రమే బురదపైకి పేరుకుపోయి కాళ్లకు అడ్డం పడుతుంది. కానీ మొన్న ఉత్తరాఖండ్‌లో ధరాలీ గ్రామం ఉత్తరకాశీలో కురిసిన కుండపోత వానలు,కొండచరియలు విరిగిపడిన ఘటనల్లో చిక్కుకున్న వారిని స్నైపర్ శునకాలు, డ్రోన్లు వెంటవెంటనే రంగంలోకి దిగి దాదాపు 650 మందిని చావుకు దూరంగా తీసుకొచ్చాయి. ఆగ్రామం సగానికి సగంబురదలో కూరుకుపోయింది.అడుగు తీసి అడుగువేయగల సత్తా లేని పరిస్థితి ఏర్పడింది. మానవాళి ఇలాంటి ప్రత్యేక పరిస్థితులు చవిచూసిన సందర్భాలన్నీ చేదు అనుభవాలే. ఇవి తర్వాతి తరానికి మార్గదర్శకాలు కావాలి. ఇలాంటి సూచనలు పాటిస్తే ప్రకృతి విలయాల్లో ప్రమాదాలొచ్చినప్పుడు చాకచక్యంగా బయటపడొచ్చు. ధరాలీ గ్రామంలో పలు ప్రాంతాల్లో భారీగా 7,8 అడుగుల మేర బురద, రాళ్లు పేరుకుపోయాయి. వరదొచ్చి వారం రోజులైనా తేరుకోలేదు. ఇవన్నీ ఇలా ఉంటే మరో 3,4రోజులు భారీ వర్షాలను తట్టుకోవాల్సి ఉంటుందని స్థానిక వాతావరణ శాఖ హెచ్చరించింది. తాజాగా పశ్చిమ మధ్య బంగాళాఖాతం, సమీప ప్రాంతంలో ఈనెల 13న అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికలు ఉండనే ఉన్నాయి. ప్రస్తుతం తూర్పు ఆగ్నేయదిశలో ఈశాన్య బంగాళాఖాతం వరకు ఉపరితల ద్రోణి కొనసాగుతోంది.మరోవైపు దక్షిణ ఆంధ్రకోస్తా తీరం వద్ద సగటు సముద్ర మట్టం నుంచి 3 కి.మీలోపు మధ్య భాగాన ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. ఈనేపథ్యంలో వాతావరణంలో ఏర్పడిన మార్పులు, మరికొద్ది రోజులు జనజీవనాన్ని భయభ్రాంతులు చేస్తాయి.మరో ఐదురోజులు తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశంఉందని వాతావరణ కేంద్రాలు హెచ్చరిస్తున్నాయి. ఉరుములు, మెరుపులు, పిడుగులు,ఈదురు గాలులు ఇవన్నీసామాన్య ప్రజానీకా నికి అవరోధాలుకల్పించేవే. గతంకన్నా ఇప్పుడు తేడాగా భారీ వర్షసూచనలకు కొనసాగింపుగా అత్యవసరం అయితేనే బయటకు రావాలని మధ్యాహ్నం మూడుగంటల్లోగా ఇళ్లకుచేరుకోవాలని హెచ్చరికలు చేస్తున్నారు. ఇదంతా వర్ష తీవ్రతను తెలుపుతున్నాయి. వానలు, వరదలు, సునామీలు, తుఫానులు, వాయుగుండాలు, భూప్రకంపనలు, వంటి అన్నిరకాల ప్రకృతి బీభత్సాలను చవిచూసిన జనానికి కొత్తగా వరద వెంట తెచ్చిన బురదల గురించి తెలుసుకోవాల్సి వచ్చింది. ఇదిలావుంటే తెలుగు రాష్ట్రాల్లో చాలా ప్రాంతాల్లో వర్షాభావం ఉన్నట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు వార్తలందాయి. సాధారణంగా ఈ యేడాది నైరుతి రుతుపవనాలు మాటతప్పి ముందస్తుగానే వచ్చేశాయి. అయినా ఎండలు మండే సమయంలో వర్షాలు, వర్షాలు కురిసే సమయంలో రైతుకుపనిలేకుండా పోయింది. ముఖ్యంగా రాయలసీమలోనూ, ఉత్తరాంధ్ర వర్షాభావం ఉంది. రుతుపవనాల సీజన్‌లో విశాఖపట్నం జిల్లాలో 38.9 శాతమే వర్షం కురిసింది. ఆ ప్రాంత రైతుకు మాత్రమూ సరిపోదు.

కొంత మందిని అదృష్టం వరిస్తుంది. చిత్రమేమిటంటే వారెప్పుడూ అదృష్టంపై ఆధారపడే వారు కాదు.



ఫ్రాంక్లిన్

సాధన లేకుండా విజయాన్ని ఆశించడం ఎడారిలో మంచినీళ్ల కోసం వెతకడం వంటిది.



విశ్వేశ్వరయ్య

# ‘బ్రిక్స్’తో బహుళ ధృవ ప్రపంచం సాధ్యమా?

**ముడి చమురును ఇతర దేశాలకు సరఫరా చేయడంలో రష్యా ప్రధాన పాత్ర వహిస్తున్నది. సోవియట్ యూని యన్ మనుగడలో ఉన్నప్పుడు,అమెరికా వైపు కొన్నిదేశాలు, సోవియట్ వైపు మరికొన్ని దేశాలు మద్దతుగా నిలబడేవి. అప్పట్లో ద్విధృవ ప్రపంచం అస్తిత్వంలో ఉండేది. ఇరు అగ్రరాజ్యాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం(కోల్డ్‌వార్) కొనసాగేది. సోవియట్ యూనియన్ పతనం తర్వాత అమెరికా సారథ్యంలో ఏకధృవ ప్రపంచం (యూనీ పోలార్ వరల్డ్) ఏర్పడింది. రష్యా ఎప్పుడూ భారత్‌కు అండగా ఉంటూ నిజమైన స్నేహానికి దర్పణంగా నిలిచింది. చైనా, భారత్‌లు చాలాకాలం మిత్రదేశాలుగా చెలామణి కాబడ్డాయి. అయితే 1962లో జరిగిన భారత్, చైనా యుద్ధం కారణంగా ఇరు దేశాలు కత్తులు దూసుకుంటున్నాయి. ఇప్పటికైనా చైనా వైఖరి మారి, భారత్‌లోని ఈశాన్య రాష్ట్రాలపై అనవసర వివాదానికి స్వస్తిచెబితే ఇండో, చైనాలు ప్రపంచంలో బలమైన దేశాలుగా ఏర్పడి అమెరికా ఆధిపత్యానికి చరమగీతం పలకవచ్చు. అయితే ఇది సాధ్యమా? చైనా ఇందుకు సహకరిస్తుందా? రష్యా చొరవ తీసుకుని భారత్, చైనాల మధ్య సయోధ్య కుదుర్చుతుందా? వేచి చూడాలి.**



సుంకవల్లి సత్తిరాజు

అమెరికా ఫస్ట్,మేక్ అమెరికా గ్రేట్ అండ్ గ్లోరియస్ అగైన్ అంటూ అధ్యక్ష ఎన్నికల సందర్భంగా ప్రచారం చేసిన ట్రంప్ అమెరికా అధ్యక్ష పగ్గాలు చేపట్టిన తర్వాత, అందుకోసం విస్తృతంగా ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఇందుకోసం ట్రంప్ ఎంచుకున్న మార్గం అనైతికంగా, అనుచితంగా ఉంది. ఇతర దేశాలను వాణిజ్య సుంకాల పేరుతో భయపెట్టి, లాభపడాలనుకోవడం హర్షించదగ్గ పరిణామం కాదు. ఇటీవలి కాలంలో ట్రంప్‌లో కాఠిన్యం పెరిగిపోతున్నది. తన విజయానికి బాటలు వేసిన ఎలాన్ మస్క్‌ను సాగనంపడం, భారత్ వంటి మిత్ర దేశాలను దూరం చేసుకోవడం, పాక్‌కు మద్దతుగా మాట్లాడడం ట్రంప్ దిగజారుడుతనాన్ని ప్రస్ఫుటం చేస్తున్నది. ఇప్పటికే పలు దేశాలు అమెరికా ధోరణి నచ్చక ఎదురు తిరుగుతున్నాయి. ప్రపంచ వాణిజ్య నిబంధనలకు వ్యతిరేకంగా భారత్ పై అమెరికా వాణిజ్య పరమైన యుద్ధానికి దిగడం తగని పని. ఈ కారణంగానే బ్రిక్స్‌దేశాలు అమెరికా అహంభావంపై సమరనాదం మోగించడానికి సిద్ధమోతున్న సూచనలు గోచరిస్తున్నాయి. అమెరికా ఆధిపత్యానికి బ్రిక్స్‌దేశాలు చెల్లు చీటీ ఇవ్వనున్నాయా? అనే మాటకు అవుననే సమాధానం వస్తుంది. ట్రంప్ మొండితనం, భారత్ పట్ల అర్థం లేని అసూయ చివరికి ప్రపంచంలో అమెరికా స్థానాన్ని అధఃపాతాళానికి దిగజార్చే విధంగా ఉంది. బ్రిక్స్ దేశాలు అమెరికా వాణిజ్య సుంకాలపై, ట్రంప్ దుందుడుకు ధోరణిపై ద్వంద్వ ప్రమాణాలపై ఐక్యంగా పోరాడే అవకాశాలున్నాయి. త్వరలో భారత ప్రధాని మోడీ చైనా పర్యటనకు వెళ్లనున్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్ సందర్శనకు రానున్నారు. ఇప్పటికే బ్రెజిల్‌తో భారత్ ద్వైపాక్షిక,వాణిజ్య సంబంధాలు నెలకొల్పుకున్నది. అమెరికా డాలర్ ప్రపంచాన్ని శాసిస్తున్న వర్తమాన పరిస్థితుల నేపథ్యంలో బ్రిక్స్ దేశాలు డాలర్‌కు ప్రత్యామ్నాయంగా నూతన కరెన్సీ రూపొందించుకోవాలని గతంలోనే రష్యా అధ్యక్షుడు పుతిన్ సూచించారు. అయితే బ్రిక్స్ దేశాల పట్ల ట్రంప్ అక్కసు వెళ్లగక్కుతూ ప్రతీకార సుంకాలు విధిస్తానని గతంలోనే ప్రకటించారు. ఇప్పుడు భారత్ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయడానికి ప్రతీకార సుంకాలను విధించడం అర్థరహితం. ట్రంప్ చర్యల వలన భారత్ కొంతవరకు వాణిజ్య పరంగా, ఆర్థిక పరంగా దెబ్బతినే అవకాశాలు లేకపోలేదు. అమెరికా టారిఫ్‌ల వలన భారత్‌లో ఫార్మా, ఆక్వా, ఎలక్ట్రానిక్ రంగంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశముంది. భారతదేశం అమెరికాకు సుమారు 90బిలియన్ డాలర్ల వస్తువులను ఎగుమతి చేస్తున్నది. అల్యూమినియం, ఆభరణాలు, ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ వస్తువులు, బాసుమతి బియ్యం, దుస్తులు మొదలైనవి వీటిలో ఉన్నాయి. అమెరికాకు భారత్ సుమారు 8 లక్షల కోట్ల వస్తూత్పత్తులు,సేవలను అందిస్తున్నది. యూరో



పియన్ దేశాలతో పాటు యు.కె, పాకిస్థాన్ వంటి దేశాలకు అమెరికా తక్కువ సుంకాలతో వస్తువులను అందిస్తున్నది. అమెరికా దేశానికి పెద్ద మార్కెట్‌గా ఉన్న భారత్‌పై ట్రంప్ నిర్దాక్షిణ్యంగా సుంకాలు విధించడం అసమంజసం. అయితే ట్రంప్ దుందుడుకుచర్యలతో అమెరికా కూడా తీవ్రంగా నష్టపోయే అవకాశాలున్నాయి. అమెరికా ఆర్థికవ్యవస్థలో భారత్ కీలక పాత్ర వహిస్తున్నది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధానికి ముందు అతి తక్కువ శాతం ముడి చమురును రష్యానుండి భారత్ దిగుమతి చేసేది. అయితే రష్యా,ఉక్రెయిన్ యుద్ధం వలన ప్రపంచంలో చమురు కొరత ఏర్పడింది. ఆర్థిక మాంద్యం తాండవించింది. ఈ పరిణామాలను గమనించిన భారత్,రష్యా నుండి భారీగా ముడిచమురు దిగుమతి చేసుకుని,శుద్ధిచేసి పశ్చిమ దేశాలకు విక్రయిస్తున్నది. చైనా,టర్కీ దేశాలు కూడా రష్యా నుండి చమురు దిగుమతులు చేసుకుంటున్నాయి. ఏ దేశంపైన విధించని టారిఫ్‌లనుఅమెరికా భారత్‌పై విధించడం క్షంతవ్యం కాదు. ఇలాంటి పరిస్థితుల్లో భారత్ తన ఆర్థిక, వాణిజ్య వ్యూహాలకు పదును పెట్టాలి. చైనా, రష్యాలతో వ్యూహాత్మక రక్షణ, వాణిజ్య,ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరచుకోవాలి. భారత్,రష్యా,చైనాలు ఏకమైతే బహుళ ధృవ ప్రపంచాన్ని ఆవిష్కరించవచ్చు. గాల్వాన్ సంఘటన జరిగిన సుదీర్ఘ విరామం తర్వాత మోడీ చైనాలో పర్యటించడం షాంఘై కో ఆపరేషన్‌సదస్సు సందర్భంగా జిన్‌పింగ్, మోడీ, పుతిన్‌ల మధ్య వాణిజ్య పరమైన సంభాషణలు జరగబోవడం హర్షదాయకం. రష్యా ఇండియా, చైనాలు కలిసికట్టుగా ఉంటే అమెరికా సారథ్యంలోని ఏక ధృవ ప్రపంచం అంతమై మల్టీ పోలార్ ఆర్డర్‌కు దారితీయవచ్చు. బ్రిక్స్ కూటమి బలపడవచ్చు. వైజ్ఞానిక, వాణిజ్య, సాంస్కృతిక, రాజకీయ సంబంధాలను మెరుగుపరచుకుని, తమ తమ ఆర్థిక వ్యవస్థలను పటిష్టం చేసుకోవడానికి, శాంతి సుస్థిరతలకు నెలకొల్పుకోవడానికి, బహుళ ధృవప్రపంచ నిర్మాణానికి బ్రిక్స్‌దేశాలు పనిచేయాలి.బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా దేశాలతో ఏర్పడిన బ్రిక్ సౌత్ ఆఫ్రికా రాకతో బ్రిక్స్‌గా మారింది. ఈజిప్టు, ఇతియోపియా, ఇరాన్, ఇండోనేషియా, సౌదీ అరేబియా, యు.ఎ.ఇ లతో కలిసి ప్రస్తుతం బ్రిక్స్ కూటమిలో 11 దేశాలున్నాయి. సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమైనప్పటికీ, ఇప్పటికీ రష్యా అగ్రదేశంగా కొనసాగుతున్నది. ఆయుధ పరంగాను, సాంకేతిక పరంగాను, ఇతర రంగాలలోను రష్యా శక్తిసంపన్నమైన దేశం. ముడి చమురును ఇతర దేశాలకు సరఫరా చేయడంలో రష్యా ప్రధాన పాత్ర వహిస్తున్నది. సోవియట్ యూనియన్ మనుగడలో ఉన్నప్పుడు,అమెరికా వైపు కొన్నిదేశాలు, సోవియట్ వైపు మరికొన్ని దేశాలు మద్దతుగా నిలబడేవి. అప్పట్లో ద్విధృవ ప్రపంచం అస్తిత్వంలో ఉండేది. ఇరు అగ్రరాజ్యాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం(కోల్డ్‌వార్) కొనసాగేది. సోవియట్ యూనియన్ పతనం తర్వాత అమెరికా సారథ్యంలో ఏకధృవ ప్రపంచం (యూనీ పోలార్ వరల్డ్) ఏర్పడింది. రష్యా ఎప్పుడూ భారత్‌కు అండగా ఉంటూ నిజమైన స్నేహానికి దర్పణంగా నిలిచింది. చైనా, భారత్‌లు చాలాకాలం మిత్రదేశాలుగా చెలామణి కాబడ్డాయి. అయితే 1962లో జరిగిన భారత్, చైనా యుద్ధం కారణంగా ఇరు దేశాలు కత్తులు దూసుకుంటున్నాయి. ఇప్పటికైనా చైనా వైఖరి మారి, భారత్‌లోని ఈశాన్య రాష్ట్రాలపై అనవసర వివాదానికి స్వస్తిచెబితే ఇండో, చైనాలు ప్రపంచంలో బలమైన దేశాలుగా ఏర్పడి అమెరికా ఆధిపత్యానికి చరమగీతం పలకవచ్చు. అయితే ఇది సాధ్యమా? చైనా ఇందుకు సహకరిస్తుందా? రష్యా చొరవ తీసుకుని భారత్, చైనాల మధ్య సయోధ్య కుదుర్చుతుందా? వేచి చూడాలి. ●

# వేతన జీవుల పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్యం!

తరిగోపుల నారాయణస్వామి

ఆంధ్రప్రదేశ్‌లో వేతన జీవుల పరిస్థితి ఏ ప్రభుత్వంలోనూ పెద్దగా మారలేదు. గత ప్రభుత్వ కాలంలోనూ, తాజాగా ఏర్పడిన కూటమి ప్రభుత్వంలోనూ ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు యథాతథంగానే కొనసాగుతున్నాయి. ముఖ్యంగా వేతన సవరణ, కరువు భత్యం విషయాల్లో ప్రభుత్వ వైఖరి నిరాశ కలిగిస్తోంది. గత ప్రభుత్వం అమలు చేసిన వేతన సవరణ పద్ధతి ఉద్యోగులకు ఎలాంటి ఆర్థిక లాభం ఇవ్వలేకపోయింది. వాస్తవానికి, ధరల పెరుగుదలతో పోలిస్తే వేతనాలు పెరగాల్సిన చోట, పెరుగుదల గణనీయంగా తక్కువగా ఉండటంతో ఉద్యోగుల కొనుగోలు శక్తి తగ్గిపోయింది. ఈ పరిస్థితి వేతన జీవుల దైనందిన జీవితంలో మరింత ఆర్థిక ఒత్తిడిని తెచ్చింది. కేంద్ర ప్రభుత్వం, ద్రవ్యోల్బణ సూచిక ఆధారంగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి కరువు భత్యం పెంచి, ఉద్యోగులకు అందిస్తోంది. కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం చట్టబద్ధంగా ఇవ్వాల్సిన కరువు భత్యాన్ని తరచూ వాయిదా వేస్తూ వస్తోంది. ఫలితంగా ఉద్యోగుల వేతనాలు ధరల పెరుగుదలకు అనుగుణంగా పెరగడం లేదు. వేతనాలు స్థిరంగా ఉండగా, కూరగాయల నుండి ఇంధన ధరల వరకు అన్నీ పెరుగుతుండటంతో, ఆర్థిక కష్టాలు తీవ్రతరమవుతున్నాయి. సంక్షేమ పథకాల పేరిట నిధుల మళ్లింపు, ప్రభుత్వాలు ఉద్యోగులకు ఇవ్వాల్సిన వేతన బకాయిలు,కరువు భత్యం వంటి చెల్లింపులను వాయిదా వేస్తూ, ఆ సొమ్మును సంక్షేమ పథకాల పేరిట వేరే



అవసరాల కు వినియోగిస్తున్నాయి. ఆదాయపు పన్నులు, వివిధ వనరుల నుండి వచ్చే రాష్ట్ర ఆదాయం,అలాగే రిజర్వ్ బ్యాంకునుండి అప్పులు తీసుకుని, ఉచిత పథకాల రూపంలో ప్రజలకు సబ్సిడీలు అందించడం రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగపడుతున్నా,వేతనజీవుల హక్కుల విషయంలో మాత్రం నిర్లక్ష్యం కొనసాగుతోంది. ఉద్యోగుల ఆవేదన, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఇప్పుడు ద్వంద్వ సమస్యలను ఎదుర్కొంటున్నారు. చెల్లించని కరువు భత్యం, తగిన లాభంఇవ్వని వేతన సవరణ ఇవి రెండూ కలిసి వారి వాస్తవ వేతనాన్ని తగ్గిస్తున్నాయి. పెరుగుతున్నద్రవ్యోల్బణం, గృహరుణాలు, విద్యఖర్చులు, వైద్య వ్యయాలన్నీ కలిపి వేతన జీవుల జీవన ప్రమాణాన్ని దెబ్బతీస్తున్నాయి. పరిష్కారంకోసం అవసరమైన చర్యలు చెల్లించని బకాయిలను వెంటనే విడుదల చేయాలి. భవిష్యత్తులో ఈ చెల్లింపులను కేంద్ర ప్రభుత్వ విధానానికి అనుగుణంగా సమయానికి ఇవ్వాలి. వేతన సవరణలను వాస్తవ ద్రవ్యోల్బణానికి అనుగుణంగా, ఉద్యోగుల కొనుగోలు శక్తినికాపాడేలా రూపకల్పన చేయాలి. ఉద్యోగుల హక్కులను సంక్షేమ పథకాల నిధుల మళ్లింపుకు బలిచేయరాదు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే, ఆర్థిక పరిపాలన సుస్థిరంగా ఉండాలి. ప్రభుత్వ ఉద్యోగులు రాష్ట్ర పరిపాలనకు వెన్నెముక. వారిని ఆర్థికంగా బలహీనులను చేస్తూ, సంక్షేమం పేరుతో రాజకీయ ప్రాధాన్యత కలిగిన పథకాలకు మాత్రమే ప్రాధాన్యం ఇవ్వడం సమాజానికి దీర్ఘకాలంలో నష్టం కలిగిస్తుంది. ఉద్యోగుల హక్కులను గౌరవించి, చెల్లించాల్సిన వేతనాలు,కరువుభత్యం సమయానికి చెల్లించడం ప్రభుత్వం ప్రాథమిక బాధ్యత కావాలి. ●

# మానవాభివృద్ధిలో ముందుకు వెళ్తున్నామా?

పూసాల సత్యనారాయణ

ఇండియాకు పోతున్నారా ! జాగ్రత్త సుమీ ! అక్కడ హత్యలు ,మానభంగాలు, దోపిడీలు ,రేప్‌లు రెచ్చిపోతున్నాయి అని అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ హెచ్చరిక. నాలుగు వేదాలు పుట్టిన భూమిలో రాముడు జన్మించిన పవిత్ర స్థలంలో బుద్ధుడి మూలాలు ఉన్న భారత్ లో ఘోరాలు నేరాలా ! దేశ ప్రతిష్ట అంతర్జాతీయ స్థాయిలో ఇంతకు దిగజారిందా? సుంకాల వజ్రాయుధం ఉన్నదని అందరిమీద ఎగబడతారా! అది ఎప్పుడో ఒకప్పుడు గోడకు కొట్టిన బంతిలా వచ్చి కంపు చేసి మట్టి కరిపిస్తుంది. మా అంతరంగిక వ్యవహారంలో తలదూర్చేరు తస్మాత్ జాగ్రత్త! అని మన దేశ రథసారథి ప్రధాని మోడీ అమెరికాకు తన వాయిస్ ను దిక్కులు పిక్కటిల్లేలా వినిపించాల్సిందే.ఇంతకు మన దేశం ఎటు వైపుపోతుంది ? ఏమి జరుగుతుంది? ఒక్కసారి దేశ పరిపాలన మైక్రోస్కోప్‌తో చూస్తే ఉన్నది ఉన్నట్లుగా దృశ్య మాలిక వీక్షించవచ్చు. స్వాతంత్ర్యం వచ్చి డెబ్బై ఐదు వసంతాలు గడిచినా దేశం అభివృద్ధి చెందుతూనే ఉందా ! ప్రధానమంత్రి మోడీ ప్రధానమంత్రి పదవి చేబట్టి పది సంవత్సరాలు దాటనున్నాయి. హిందూ భావ జాలం నుండి వచ్చిన ప్రధాని మోడీ పరిపాలన మతంతో ముడిపడి ఉన్నందున అనేక విమర్శలను ఎదుర్కొంటున్నారు. లోకం చుట్టిన వీరుడుగా సమర్థమంతమైన నాయకుడిగా మహోన్నతమైన బిరుదులతో సన్మానాలు సత్కారాలు అందుకుంటున్నారు.అసలు ప్రధాన మంత్రి అంటే ఇలా ఉండాలి అనేలా ఉన్నారు. అసలు విషయానికి వస్తే స్వంత దేశంలో అనేకమైన బర్నింగ్ సమస్యలు పరిష్కారం చేయకుండా దేశాలు తిరిగి ఉపన్యాసలిస్తే దేశం అన్ని కోణాలలో అభివృద్ధి చెందినట్టేనా! ‘ఇంట గెలిచి రచ్చ గెలవాలి’ ముందు తనదేశాన్ని చక్కబెట్టుకోవాలి. మానవాభివృద్ధి సూచికలో 193 దేశాలలో భారతదేశం 130 స్థానంలో ఉంది. జిడిపి 2024-2025 ఆర్థిక సంవత్సరానికి 6.5 గత సంవత్సరాల కంటే అధికంగా ఉన్న అభివృద్ధి చెందిన దేశాలకంటే వెనుకబడి ఉందని చెప్పవచ్చు. మన దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నంగా ఉంది. తలసరి ఆదాయం, పారిశ్రామికీకరణ. అభివృద్ధి అంకెలు అందుకోలేదు. పేదరికం చుట్టుముట్టి ఆకలి కేకలతో అసువులు బాస్తున్నారు.గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతులు లేక నానా అవస్థలు పడుతున్నారు. కాలుష్యం కోరలు విప్పి బుసలు కొడుతూ కాటేస్తూ ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో శ్వాస తీసుకునే పరిస్థితి లేదు. పరిశోధన కేంద్రాలకు ప్రాముఖ్యత లేదు. కొత్త కొత్త ఆవిష్కరణలు అంతకన్నా లేవు. సాంకేతికంగా మెరుగ్గా ఉన్నా ఇంకా అభివృద్ధిచెందాల్సిన అవసరం ఉంది. ముక్కోటి దేవతలున్న దేశాల కంటే లక్ష్మీ,సరస్వతి, ఊసే లేని నాస్తిక దేశాలు అభివృద్ధి చెంది ఉన్నాయి.‘అందుకే అన్నారు అన్నీ తెలిసినవాడు అమావాస్య రోజు చస్తే ఏమి తెలియనివాడు ఏకాదశిరోజు చచ్చినట్లు’గా ఉంది మన పవిత్ర దేవుళ్ల దేశం. కెనడా, నార్వే ఆస్ట్రేలియా, బెల్జియం,జపాన్, డెన్మార్క్ దేశాలలో ప్రార్థనా మందిరాలు లేవు. పూజలు,యజ్ఞ యాగాదులు కుంభమేళాలు ఉంటే ఒట్టు మానవతావాదం, హేతువాద భావజాలంతోపాటు పరిశోధనలు కొంగ్రొత్త ఆవిష్కరణలు విరాజిల్లుతున్నాయి. స్థూలదేశీయ ఉత్పత్తి,తలసరి ఆదాయం, పారిశ్రామికీకరణ, భవిష్యత్ అభివృద్ధి, ప్రజల జీవనకాలం, విద్యాస్థాయి మానవ వనరుల అభివృద్ధి



విద్యుత్ రవాణా సౌకర్యాలు ‘మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నాయి’ మోదీ నాయకత్వం వహించే మనదేశం అభివృద్ధి అంకెల అందాలను అందుకోవాలి. మన ప్రజాప్రతినిధులు ఎలా ఉన్నారంటే, ‘గొర్రెల మందకు తోడేలును కాపల పెట్టిన’ రీతిలో ఉన్నారు. ఆర్థిక క్రమశిక్షణ లేని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత సంక్షేమ పథకాలతో ఆదాయానికి మించిన ఖర్చులు పెట్టి అప్పుల పాలవుతున్నాయి. నిత్యావసరాల ధరలు పెరగడానికి కారణం అవుతున్నారు ప్రభుత్వ ఆర్థిక నిపుణులు, ప్రభుత్వ సలహాదారులు, యంత్రాంగం అంతా ఏమిచేస్తున్నట్లు? రాజకీయ నాయకులు అధికారం కొరకు అర్రులు చాచి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక ప్రజలకు సమాధానం చెప్పలేక పాలకులు మొఖం చాటేస్తున్నారు.ఉచిత పథకాలు ‘సోమరిని సోకు’ చేస్తున్నాయి. దేవాలయాలలో తిష్టవేసిన దేవుళ్ళ వద్ద గుట్టలుగా పడి ఉన్న సంపద గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాలకు కేటాయించి వారి మన్ననలను పొందవచ్చు కదా! కాషాయ వస్త్రదారుల ధనమంతా విద్య కొరకు పరిశోధనా సంస్థలకు ఖర్చు పెట్టి స్మార్ట్ విధానాలు కనిపెట్టి చైనాతో పోటీపడి మీసం మేలయవచ్చు కదా ! నిరుద్యోగులకు నైపుణ్యలో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించి చైనా మేడ్ వస్తువులను నిషేధించి ఇండియా మేడ్‌నే గర్వంగా ఎందుకు వాడరాదు. ఎగుమతులు పెంచి దిగుమతులు తగ్గించి ఆదాయం పెంచే నిపుణత మనకేమి తక్కువ .కార్పొరేట్ దిగ్గజాలకు రుణమాఫీలు ఎందుకు? పన్ను ఎగవేతదారులకు కఠిన శిక్షలు ఎక్కడా ? దేశానికి కీలకమైన వ్యవసాయానికి పెద్దపీటవేస్తే రైతులకు అండగా నిలిస్తే ఆత్మహత్యలుండేనా? ఆదాయానికి మించి ఖర్చు పెట్టకుండా ఆర్థికమంత్రి బాధ్యత ఎందుకు వహించడం లేదు? ప్రభుత్వ ముఖ్యసలహాదారులు లోటు బడ్జెట్‌కు సలహాలు ఇవ్వడానికేనా? ఇలా ఉంటే దేశం ఎలా? కూడలిలో అంబేద్కర్ విగ్రహాలవద్ద లెక్చర్ దంచితే దేశం అభివృద్ధి దిశగా పయనించేనా! హేతుబద్ధత, శాస్త్రీయ దృక్పథం లేకుండా అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడడం అందని ద్రాక్ష పండ్లే! దేవతలుగా ఆరాధించబడే స్త్రీలు దేవుని దూతలైన పూజారుల, బాబాల,మఠాధిపతుల పాస్టర్ల బిగి కౌగిలిలో కర్పూరంలా కరిగిపోతున్నారే! ఇది ఎవరి తప్పు అంటే మహిళలదే అని చెప్పక తప్పదు. వారి గుడ్డి నమ్మకాలకు పరాకాష్ట. ఇంకెప్పుడు మారేది మహిళాలోకం! శాస్త్రీయ దృక్పథం లేని చదువులెందుకు? ప్రశ్నించే తత్వం లేని పనులెందుకు? ప్రభుత్వం మాత్రం ఏమి చేస్తుంది ? సమాజంలో మార్పు రావాలి మన జీవితాలకు మనమే బాధ్యులం. జైలులో జీవచ్ఛములా కాలం గడుపుతున్న బాబాలు పూజారుల అతీత శక్తులు ఏమైనావి? ఏ దేవుడు కూడా కాపాడలేదు. ఈ మాత్రం తెలియని చదువుకున్న మేధావులు ఎందుకు? ప్రతి పౌరుడు తనకు తానే ప్రశ్నించుకునే తత్వం అలవరచుకోవాలి. సమర్థమైన నీతినిజాయితీ గల నాయకుడికి ఓటు వేసి గెలిపించాలి. నోటుకు ఓటు అమ్ముడుపోయే మనుషులు ఆలోచించాలి. గారడి చేసే రాజకీయనాయకుల మాటలకు లొంగిపోయేరు సుమీ! నేటి రాజకీయ నాయకులు అధికార ఆధిపత్యం కొరకు మాట్లాడే భాష కొట్లాడే తీరుచూస్తే వీధిలో కుక్కల అరుపులు గుర్తుకు వస్తాయి. సొంత టీవీ చానల్స్, వార్త సంస్థలు పెట్టుకొని నిబంధనలు పాటించకుండా తన పార్టీ గొప్పదని మిగతా పార్టీల పై అభియోగాలు మోపడం ఆమోదయోగ్యం కాదు. ఉన్నతాధికారులు సమాచార చట్టం ఉల్లంఘించి అడిగిన వారికి సరైన సమాచారం ఇవ్వకుండా నిజాలను దాచడం చట్ట విరుద్ధం కాదా?యువత ఆలోచన విధానం మారాలి. మహిళలకు రక్షణ లేకుండా పోయింది. మహిళా సాధికారత ఎక్కడుంది? లింగ వివక్ష చెలరేగుతోంది కులమతాల చిచ్చు రగులుతుంది. నీతి ,నిజాయితీ, ధర్మం, సత్యం అహింస, చెట్టాపట్టాలేసుకొని దిక్కులు తోచక చుక్కల దారి పట్టాయి. పాలకులు ప్రజాసంబంధాల పత్రికల వార్తలు ప్రజల నాడిగా భావించి కుల మతాల కతీతంగా సుపరిపాలన చెయ్యాలి. అప్పుడే ప్రజాస్వామ్య పాలన చిగురులు తొడుగుతుంది. దేశం అన్ని కోణాలలో అభివృద్ధి చెంది సకల జనులు సంపూర్ణ ఆరోగ్య జీవితం గడుపుతారు .ఆ దిశగా అందరం కలసి అడుగులు వేద్దాం. ●

# ప్రజావాక్కు



## మాతృభాషలో విద్యకు ప్రాధాన్యం

**భారత** విద్యావ్యవస్థలో రోటు లెర్నింగ్ పద్ధతి ఇంకా ప్రబలంగా ఉంది. విద్యార్థులు పాఠ్యాంశాలను కంఠస్థం చేయడంలోనే పరిమితం అవ్వడంతో,వారి ఆలోచనాశక్తి, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలు పరిమితమవుతున్నాయి. ఈ పరిస్థితిని మార్చేందుకు సృజనాత్మకత, లేటరల్ థింకింగ్, సాఫ్ట్ స్కిల్స్ అభివృద్ధి అత్యవసరం. విద్య పరీక్షల మార్కులకు మాత్రమే పరిమితం కాకుండా, విద్యార్థులమేధోవికాసానికి దోహదపడేలాఉండాలి. ప్రపంచంలోని ఉత్తమ విద్యావిధానాలు వ్యక్తిత్వ వికాసం, స్వతంత్ర ఆలోచన, సృజనాత్మకతకు ప్రాధాన్యం ఇస్తున్నాయి. భారతవిద్యలో కూడా ఇలాంటి మార్పులు అవసరం. పాఠ్యాంశాల్లో సృజనాత్మక ప్రాజెక్టులు, ఆవిష్కరణాత్మక పనులు, సమస్యల పరిష్కారంపై ఆధారపడి ఉన్న కార్యకలాపాలు ఉండాలి. పుస్తకాలతో పాటు ప్రాక్టికల్ అనుభవం ఇవ్వడం ద్వారా నేర్చుకున్న విషయాలను జీవితంలో అన్వయించగలిగే సామర్థ్యం పెరుగుతుంది.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## ప్రమాదం అంచుల్లో దేశ సంస్కృతి

**అమెరికా** అధ్యక్షుడు ట్రంప్‌కంపు అన్నిదేశాలకు వెదజల్లుతూ ఉన్నది.అదానీని కాపాడ్డానికి మోడీజీమనల్ని మాయ చేస్తున్నారని ఒక దుష్ప్రచారం జరుగుతూ ఉన్నది. ప్రపంచంలో తెలివైన ప్రజలు అమెరికాలో స్వేచ్ఛ విహంగంలో కొత్త ప్రపంచంలో జీవిస్తూ ఉన్నారు. అన్ని దేశాల ప్రజలను శాసిస్తూఉన్నారు.అందులో అనుమానం ఏమీలేదు. సమానత్వం స్వేచ్ఛ ఒక ఒరలో ఇమిడేవి కావు. సమానత్వం సాధించడానికి స్వేచ్ఛను అడ్డుకోవాలి.అది కొంత వరకు అవసరమే కానీ మితిమీరిన స్వేచ్ఛ ప్రమాదం. ఆప్రమాదం అంచుల్లోసంస్కృతి సంప్రదాయాలున్నాయి.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

## కుంటలను తవ్వించాలి

**వర్షాలు** పడుతున్నాయి. ఈసంవత్సరం 25శాతం తక్కువ వర్షపాతం ఇప్పటి దాకా నమోదు అయిన నేపథ్యంలో ఇప్పుడు మగ పుగాలో అల్పపీడనం వల్ల వర్షపాతం పెరుగుతుంది అని వార్తలు వస్తున్న నేపథ్యంలో నీటిని ఒడిసిపట్టే చర్యలు చేపట్టాలి. 11వ శతాబ్దంలోనే 75వేల చెరువులు తవ్విన కాకతీయుల వారసత్వాన్ని ఇప్పటికైనా కొనసాగించాలి.

- భారత అవినాష్, జనగామ

## దుర్మార్గపు ఆలోచనలు మానాలి

**పాకిస్థాన్** ఆర్మీ చీఫ్ అసీమ్ మనీర్ అమెరికా నుంచి భారత్ పై అణుబాంబులేసి నాశనంచేస్తామని ప్రగల్భాలు పలకడం ట్రంప్‌ను సంతోష పరచడానికా లేక భారత్‌ను భయ పెట్టడానికా? భారత్‌ను మెరిసే మెర్సిడెస్ గా పొగుడుతూ ఫెరారిలా అమిత వేగంగా పరిగెత్తేకారులా భావిస్తూ పాక్‌ను రాళ్ల రప్పలతో నిండిన చెత్తను మోసే భారీ ట్రక్కుగా పేర్కొంటూ దీనితో ఆ కారుని గుద్దితే తుక్కు తుక్కు అవుతుందని ఓ ఛండాలపు ఉదాహరణతో పోల్చడం ఆయన తన మనోగతాన్ని వెళ్లగక్కాడు. పాక్ ట్రక్కు ఎప్పటికి ఫెరారీ కారు వేగాన్ని అందుకోలేదు. పెహల్గామ్ క్రూర దాడిలా రాంగ్ రూట్‌లో వచ్చి ఫెరారీని ఢీకొట్టాలి. అదే జరిగితే ఆపరేషన్ సిందూర్‌కు పదింతలపైన అనుభవించక తప్పదు. ఈ ప్రేలాపలన్నీ ట్రంప్ అండదండలతో వాగినవని అందరికి తెలుసు. మేం మునిగితే సగం ప్రపంచాన్ని మాతో తీసుకెళ్తాం అన్న దుర్మార్గపు ఆలోచనను అన్ని దేశాలు తీవ్రంగా ఖండించాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## ఆంగ్ల భాషతో ఉపయోగం

**ప్రభుత్వ** కార్యాలయాల్లో బ్యాంకుల్లో ఏ చిన్న అప్లికేషన్ పూర్తి చేయాలన్నాకాస్తోకూస్తో ఆంగ్లభాషతో పరిచయం ఉండి తీరాలి. లేకుంటే అప్లికేషన్‌లో ఉన్న వివరాలు అర్థంకాక తికమక పడటం పక్కన ఉన్నవారి సహాయం అర్థించడం జరుగుతుంది. అయితే ఒక్కబ్యాంకులు,ఆఫీసుల్లోనేకాదు ప్రతిచోటా ఆంగ్లభాష ఉపయోగంలో ఉంది. ఈ భాష ప్రపంచమంతా వ్యాపించి ఉంది.అన్ని దేశాల ప్రజలు ఆంగ్లభాషను మాట్లాడతారు. ఆంగ్ల భాషను కొందరు చులకన చేస్తున్నారు. పరాయి భాష, విదేశీ భాష అని తీసి పారేస్తున్నారు. ఇది చాలా తప్పు. ఆంగ్ల భాషా పరిజ్ఞానం ఎంత ఎక్కువగా ఉంటే అంత మంచిది. ప్రాంతీయ భాషలు ఆయా రాష్ట్రాలకే పరిమితమై ఉంటాయి.

- మిథునం, హైదరాబాద్

## గురుకులాలకు ప్రభుత్వ సెలవులు ఇవ్వాలి

**తెలంగాణ** రాష్ట్రంలోనిఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ గురుకులాలకు ప్రభుత్వ సెలవులను తప్పనిసరిగా వర్తింపజేయాలి. టీచర్స్, లెక్చరర్స్ నైట్ స్టడీ ,హాలిడే డ్యూటీలు చేయడం వలన నిత్యం గురుకులాలలో సొంత పనులు చేయలేకపోతున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన క్యాజువల్ సెలవులు, ఆప్షనల్ సెలవులు, ఆన్యూటీ సెలవులు తప్పకుండా వినియోగించుకునే విధంగా ప్రభుత్వం కృషి చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

### 30 ఏళ్ల తర్వాత పులివెందులలో

# గెలిచిన ప్రజాస్వామ్యం

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, ఆగస్టు 12:** పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి ఉపఎన్నికలు రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఒక చారిత్రాత్మక మలుపు అని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, దాదాపు మూడు దశాబ్దాల తర్వాత ఈ రెండు ప్రాంతాల్లో నిజమైన ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగాయని పేర్కొన్నారు.గతంలో నామినేషన్ వేయడం అంటే ప్రాణాలను పణంగా పెట్టినట్టే. అభ్యర్థుల పత్రాలు లాక్కోవడం, రోడ్లపై దాడులు, ఇళ్ల వద్ద బెదిరింపులు, పోలీసులు చూడనట్టు



**రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు**

చూడటం ఇవన్నీ సాధారణమైపోయిన కాలమని గుర్తుచేశారు. ఏకగ్రీవాలే పాలనాచ్ఛందంగా మారిన ఈ భూభాగంలో, ఈసారి పరిస్థితి తలకిందులైందన్నారు. పులివెందులలోనే 11 మంది, ఒంటిమిట్టలో పలువురు అభ్యర్థులు స్వేచ్ఛగా నామినేషన్లు దాఖలు చేయడం ప్రజాస్వామ్యం మళ్లీ శ్వాస తీసుకున్న సంకేతమని ఆయన అన్నారు."వైసీపీ"లక్కీ నంబర్ అని చెప్పుకునే 11 నామినేషన్లు పులివెందులలో రావడం, ప్రజలు ఇక భయంకి లోబడరనే స్పష్టత ఇస్తోంది" అన్నారు.ఓటమి భయం ముందే పసిగట్టి వైసీపీ అడ్డగోలు ఆరోపణలకు దిగిందని, ఎన్నికల కమిషనర్ టీడీపీకి అనుకూలంగా వ్యవహరించారనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు."నీలం సాహ్ని గారు వైసీపీ ప్రభుత్వంలోనే నియమితులైనవారు ఈ వాస్తవం మర్చిపోకూడదు" అని గుర్తుచేశారు.ప్రజల ఓటు హక్కును కాపాడడంలో ఈసారి పోలీసులు తటస్థంగా, ధైర్యంగా వ్యవహరించారని ప్రశంసించారు. ఎక్కడా భయభ్రాంతులు లేకుండా దాదాపు 85 శాతం పోలింగ్ జరగడం ప్రజల్లోని ఉత్సాహానికి నిదర్శనమని పేర్కొన్నారు."ఇది ప్రజాస్వామ్యం గెలిచిన రోజు.. వైసీపీ ఏకగ్రీవ పాలనకు ముగింపు పలికిన రోజు. పులివెందుల, ఒంటిమిట్టలో టిడిపి అభ్యర్థుల ఘన విజయం ఖాయం" అని ధీమా వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణకు ఇది ఆరంభమని, పార్టీ శ్రేణులు మరియు ప్రజాస్వామ్యవాదులందరికీ అభినందనలు తెలిపారు.

అమరావతి వార్త





### గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు

## ఎమ్మెల్యే నసీర్ ఘన స్వాగతం

గుంటూరు తూర్పు, ఆగస్టు 12 (ప్రభాతవార్త) : గుంటూరు నగర పర్యటనకు మంగళవారం విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీ కమిటీ ఛైర్మన్ మొహమ్మద్ నసీర్ ఘన స్వాగతం పలికారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో జూనియర్ రెడ్‌క్రాస్ ప్రాజెక్ట్ లాంచ్ కార్యక్రమంలో పాల్గొనేందుకు అబ్దుల్ నజీర్ విచ్చేశారు.

## పాడైపోయిన,ప్రమాదకరమైన ఫెన్సింగ్‌లను మరమ్మతులు చేయండి : కమీషనర్ ధ్యానచంద్ర

విజయవాడ కార్పొరేషన్,ఆగస్టు 12,ప్రభాతవార్త: ప్రమాదకరమైన,పాడైనపోయిన ఫెన్సింగ్‌లను త్వరగా మరమ్మత్తులు చేయాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. మంగళవారం తన పర్యటనలో భాగంగా ఆయన కెనాల్ రోడ్,విధ్యాధరపురం,కుమ్మరిపాలెం సెంటర్,అంబేద్కర్ రోడ్డు,ఆర్టీసీ వర్క్‌షాపు రోడ్ ప్రాంతాలను పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.



విధ్యాధరంపురంలో ఉన్న ఔట్‌ఫాల్ డ్రైన్‌ను పరిశీలించి నిరంతరం డీ సిల్టింగ్ పనులను చేస్తుండాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆర్టీసి వర్క్‌షాపు రోడ్ లోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించి అన్న క్యాంటీన్‌లో ఎటువంటి మరమ్మత్తులు ఉండరాదని త్రాగునీటి వాడుకనీటి సరఫరాలో ఎటువంటి అంతరాయం ఉండరాదని నాణ్యత ఉండాలని,సమయపాలన ఖచ్చితంగా చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అర్జునరావు,చీఫ్ సిటీ ప్లానర్ కె.సంజయ్ రత్నకుమార్,పర్యవేక్షణ ఇంజనీర్ (వర్క్స్)పి.సత్యన్నారాయణ,డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 'హర్ ఘర్ తిరంగా'ను విజయవంతం చేయాలి

గుంటూరు తూర్పు, ఆగస్టు 12 (ప్రభాతవార్త) : జాతీయ స్థాయిలో గుంటూరు ఖ్యాతిని చాటేలా హర్‌ఘర్ తిరంగా 10కిలో మీటర్ల జాతీయ జెండా ప్రదర్శన నిలిచేలా సమిష్టి కృషితో విజయవంతం చేయాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. మంగళవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో నగర కమీషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి ఈనెల 14న చేపట్టనున్న హర్‌ఘర్ తిరంగా జాతీయ జెండా ప్రదర్శనపై



జిఎంసి, విద్యాశాఖ అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. కమీషనర్ ఛాంబర్‌లో మేయర్, జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్, కమీషనర్ జిఎంసిఎస్ఈ, సిటీ ప్లానర్, ట్రాఫిక్ సిఐ అశోక్‌కుమార్‌లు 14వ తేది చేపట్టే జాతీయ జెండా ప్రదర్శనకు గుర్తించిన రోడ్లు ట్రాఫిక్ అంశాలపై చర్చించి, నగరంలో మధర్ థెరిస్సా విగ్రహం నుండి ఎల్వీఆర్ క్లబ్, కోరెటేపాడు జంక్షన్, ఐటిసి హోటల్, జేకేసి కాలేజీ రోడ్, ఆర్టీవో ఆఫీసర్‌రోడ్, ఇన్నర్‌రింగ్‌రోడ్, ఫేజ్ 2, చిల్లీస్ ధాబా జంక్షన్, లాడ్జి సెంటర్ ద్వారా తిరిగి మధర్ థెరిస్సా విగ్రహం వరకు రూట్ మ్యాప్‌ని సిద్ధం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ దేశంలో ప్రతిష్టాత్మకంగా గుంటూరు నగరంలో తొలిసారిగా 10కిలో మీటర్ల జాతీయ జెండా ప్రదర్శ జరగనున్నదని, ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజలు విద్యార్థులు పాల్గొని సమిష్టిగా విజయ వంతం చేయాలని కోరారు. అతిపెద్ద జాతీయ జెండా ప్రదర్శన ద్వారా గుంటూరు నగరం జాతీయ స్థాయిలో ఖ్యాతిని చాటుతుందన్నారు. కమీషనర్ మాట్లాడుతూ ఆజాదీ అమృతోత్సవాలో భాగంగా ఈనెల 14న మధ్యాహ్నం 3గంటలకు 10కిలో మీటర్ల జాతీయ జెండా ప్రదర్శన చేపడుతున్నామన్నారు. జాతీయ జెండా ప్రదర్శనలో నిర్ధేశిత ప్రోటోకాల్ పాటించాలన్నారు. కార్యక్రమ విజయ వంతంకు విద్యాశాఖ, జిఎంసి అధికారులు కేటాయించిన విధులను అంకిత భావంతో నిర్వహించాలని, నిర్లక్ష్యంగా ఉండే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే హర్‌ఘర్ తిరంగాలో భాగంగా ఈనెల 13నుండి 15వరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలన్నారు. సమావేశంలో డిప్యూటీ కమీషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, సిటీ ప్లానర్ రాంబాబు, ఇన్‌చార్జి ఎస్ఈ సుందర్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బుడమేరు పరివాహిక ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### : మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర

విజయవాడ కార్పొరేషన్,ఆగస్టు 12,ప్రభాతవార్త: వచ్చే రెండు మూడు నెలల పాటు ఓ మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరికలతో పాటు ఎగువ నుంచి ప్రకాశం బ్యారేజీకి వరద పోటెత్తి క్రమేణా 4-5 లక్షల క్యూసెక్కులకు కూడ చేరుకునే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్తగా నదీ పరిసర ప్రాంతాల గ్రామ ప్రజలను అప్రమత్తం చేయాలని,బుడమేరు పరివాహిక ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. మంగళవారం సాయంత్రం ఆయన శాఖాధిపతులు,సిబ్బందితో వరద అప్రమత్తతపై టెలికాన్ఫరెన్స్‌ను



నిర్వహించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ నది వైపు వెళ్ళకుండా హెచ్చరికల బోర్డులు కూడ ఏర్పాటు చేయాలని,కృష్ణానది బుడమేరు నదీ పరివాహన ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ఫ్లడ్ అలర్ట్ జారీ చేయాలని అధికారులు నూతన ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను పునరావాస కేంద్రాల్లోకి తరలించాలని, ఫ్లడ్ అలర్ట్ టీమ్లు అప్రమత్తంగా ఉంటూ లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు మైక్ అనౌన్స్‌మెంట్ ద్వారా ఫ్లడ్ అలర్ట్ ప్రకటించి వారిని పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో గల సమస్యలను తెలిపేందుకు కంట్రోల్‌రూం 24 గంటలు అందుబాటులో ఉంచాలని ఆయన అధికారులను ఆదేశించారు.

## ఈ నెల 15న సిఎం చేతుల మీదుగా మహిళలకు ఉచిత బస్సు పథకం

### : సిపి రాజశేఖరబాబు

విజయవాడ క్రైం,ఆగస్టు 12,ప్రభాతవార్త: ఈ నెల 15వ తేదీని పండిట్ నెహ్రూ బస్ స్టేషన్‌లో సిఎం చంద్రబాబు చేతుల మీదుగా మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రారంభించబడతుందని , ఈ కార్యక్రమంలో మంత్రులు,విఐపిలు,ఇతర అధికారులు పాల్గొంటారని సిపి రాజశేఖరబాబు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆయన ఇతర శాఖ ల అధికారులతో కలిసి కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధి లోని పండిట్ నెహ్రు బస్టాండ్,పరిసర ప్రాంతాలను పరిశీలించి ఏర్పాటు చేయనున్న బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి, అధికారులు,సిబ్బందికి తగు సూచనలను,సలహాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రతాపరంగా ఎటువంటి చిన్న లోపాలు లేకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని,ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అన్ని శాఖల అధికారుల సమన్వయంతో అప్రమత్తంగా, పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు,ఇతర ప్రయాణీకులకు వారి ప్రయాణంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఇతర మార్గాలను నిర్దేశించే విధంగా వాహనాల రద్దీ ఏర్పడకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్ల గురించి అధికారులకు సూచించారు.పిఎన్‌బిఎస్ పరిసర ప్రాంతాల్లో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సంబంధిత శాఖలతో



సమన్వయం చేసుకొని,కట్టుదిట్టమైన భద్రత,పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరుగుతోందని,పార్కింగ్ ప్రదేశాలు,పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం కల్గకుండా ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి ఎస్‌విడి ప్రసాద్,సౌత్ ఏసిపి పవన్‌కుమార్,ఇతర ఎసిపిలు,ఆర్టీసి అధికారులు,ఇతర శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎంను కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

నరసరావుపేట, ఆగస్టు 12 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు మర్యాదపూర్వకంగా సియం క్యాంపు కార్యాలయంలో కలిసారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పట్టణానికి చెందిన కాసానాగేంద్రమ్మ సియం చంద్రబాబుకు రాజధాని ఆమరావతి నిర్మాణానికి రూ.2,00,116లను చెక్కు రూపంలో అందించారు.



ముఖ్యమంత్రి మాట్లాడుతూ నాగేంద్రమ్మను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నంకు చేయూత ఇవ్వాలని సూచించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబును ప్రత్యేకంగా సియం చంద్రబాబు అభినందించారు. నియోజకవర్గనికి సంబంధించి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సియం సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలువురు నాయకులను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ముఖ్యమంత్రికి పరిచయం చేసారు.

## ట్రాక్టర్స్ ర్యాలీని జయప్రదం చేయండి

### - ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

మాచర్ల, ఆగస్టు 12 ప్రభాతవార్త: అన్నదాత సుఖీభవ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసి, రైతులకు వెన్నుదన్నుగా నిలిచిన కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి కృతజ్ఞతలు తెలుపుతూ మాచర్ల నియోజకవర్గ రైతులు నిర్వహించే భారీ ట్రాక్టర్స్ ర్యాలీని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మంగళవారం తెలిపారు. ఈ నెల 14న ఉదయం 10 గంటలకు మాచర్ల పట్టణంలోని శ్రీశైలం రోడ్డులోని పెద్దాంజనేయ స్వామి ఆలయం నుంచి గుంటూరు రోడ్డులోని వ్యవసాయ మార్కెట్ యార్డు వరకు సాగే ఈ ర్యాలీలో



రైతులు, మహిళా రైతులు పెద్దసంఖ్యలో ట్రాక్టర్లతో తరలివచ్చి జయప్రదం చేయాలన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం, ఈ ర్యాలీ పురవీధుల్లో సాగుతోందని ఆయన పేర్కొన్నారు.

## గంజాయి నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలి: ఎస్పీ సతీష్‌కుమార్

గుంటూరు తూర్పు, ఆగస్టు 12 (ప్రభాతవార్త) : శక్తివంతమైన ఆరోగ్యకరమైన, శాంతియుతమైన సమాజ నిర్మాణం కొరకు గంజాయి నిర్మూలనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ అన్నారు. మంగళవారం పోలీస్ కళ్యాణ మండపంలో నిర్వహించిన మీడియా సమావేశంలో గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ఈగల్‌సెల్ ఎస్పీ నగేష్‌కుమార్ గంజాయి దహన ప్రక్రియకు సంబంధించి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గుంటూరు జిల్లా



వ్యాప్తంగా 2016వ సంవత్సరం నుండి 2024సంవత్సరం వరకు 17పోలీస్ స్టేషన్లలో నమోదైన 113కేసుల్లో సీజ్ చేసిన 1868కేజీల గంజాయి (ఆకు), 2,233లీటర్ల గంజాయి (ద్రవము), 0.023గ్రాముల ఎండిఎంఎ, ఇతర సింథటిక్ మాదక ద్రవ్యాలను చట్ట ప్రకారం ప్రణాళికా బద్దంగా నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓబులనాయుడు గ్రామ సమీపాన గల జిందాల్ వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ నందు దహనం చేయడం జరుగుతుందన్నారు. ఈగల్ వారి సమన్వయంతో కొన్ని దాడులు నిర్వహిస్తున్నాయి. పాత నేరస్తులపై నిఘా పెట్టడం జరిగింది. లేదా అంతకంటే ఎక్కువ కేసుల్లో పాల్గొన్న 82మందిని గుర్తించి, వీరిలో 10మందికి జియో టాగింగ్‌పెట్టీ వారు ఎవరెవరితో కలుస్తున్నారు, ఎక్కడెక్కడి వెళుతున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లోకి ఏవైనా వెళ్తున్నారు అనే కోణంలో కూడా పరిశీలిస్తున్నామన్నారు. పొరుగు రాష్ట్రమైన ఒడిశాలోని కోరాపూర్, మల్కాన్‌గిరి మొదలగు ప్రాంతాల నుండి గంజాయి సరఫరా అవుతుందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 36మాదక ద్రవ్య దుర్వినియోగ హాటల్‌స్పాట్‌లు గుర్తించబడ్డాయన్నారు. ఈ ప్రదేశాలలో కఠినమైన నిఘా నిర్వహించబడుతోందని, నగర శివారులోని నిరుపయోగంగా, పాడు పడిన స్థితిలో ఉన్న భవనాలను, నిర్మాణాలను కూల్చివేయాలని మున్సిపల్ అధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు. లైటింగ్ లేని ప్రదేశాల్లో లైటింగ్ ఏర్పాటు చేయాలని, కొన్ని సున్నిత ప్రాంతాల్లో సిసిటివి కెమెరాలు కూడా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోఅదనపు ఎస్పీ రవికుమార్, సిసిఎస్ డిఎస్పీ శివాజీరాజు, ఎస్బి సీఐ అలహరి, శ్రీనివాసరావు, డిటిసి సిఐ రాజశేఖర్‌రెడ్డి, ఈగల్ సీఐ విక్టర్, మంగళగిరి రూరల్ సిఐ శ్రీనివాసరావు, నల్లపాడు సీఐ వంశీధర్, వట్టి చెరుకూరు సిఐ రామానాయక్, పెదకాకాని సీఐ నారాయణస్వామి, ఇతర పోలీస్, రెవెన్యూ, హెల్త్, ఫైర్ సర్వీసెస్ అధికారులు పాల్గొన్నారు.

## బీసీలకు అండగా 'కూటమి' ప్రభుత్వం

గుంటూరు తూర్పు, ఆగస్టు 11 (ప్రభాతవార్త) : బలహీన వర్గాలకు కూటమి ప్రభుత్వం బ్యాక్‌బోన్‌గా నిలుస్తోందని తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీ కమిటీ ఛైర్మన్ మొహమ్మద్ నసీర్ అన్నారు. రాష్ట్ర నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివంతో కలిసి స్థానిక పాత గుంటూరులోని ఆంజనేయస్వామి గుడి వద్ద ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో నాయీబ్రాహ్మణ కుటుంబాల వారు సీఎం చంద్రబాబునాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణుల సెలూన్లకు 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని ఇచ్చిన హామీని చెప్పినట్టు అమలు చేసిన ఘనత సీఎం చంద్రబాబునాయుడుకే దక్కుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో నాయీబ్రాహ్మణుల జీవితాలు ఎలాంటి ఎదుగూబొదుగూ లేకుండా ఉన్నాయని తెలిపారు. అప్పటి ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరిట అనేక నిబంధనలు పెట్టి మోసం చేసిందని విమర్శించారు. సెలూన్ దుకాణాలకు



ఉచిత విద్యుత్ ద్వారా నాయీబ్రాహ్మణులకు ఆర్థిక భారం తగ్గనుందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రదాన దేవాలయాల్లో క్షుర కర్మలు చేసే నాయీబ్రాహ్మణులకు వేతనం రూ.25వేలకు పెంచడం గొప్ప విషయమన్నారు. నాయీబ్రాహ్మణుల క్షురశాలలను ఆధునీకరించేందుకు ఆర్థిక సహాయం అందించడానికి సీఎం చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారన్నారు. గత ప్రభుత్వ హయాంలో నాయీబ్రాహ్మణులకు రావాల్సిన బకాయిలను చెల్లించడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. బీసీ కార్పోరేషన్ల ద్వారా నాయీబ్రాహ్మణులకు రుణాలు, ఉపాధి శిక్షణ ఇతర సంక్షేమ కార్యక్రమాలను అందించేందుకు సంసిద్ధంగా ఉందని చెప్పారు. కార్యక్రమంలో కార్పోరేటర్స్ యల్లావుల అశోక్, మీరావలి, గుంటూరు పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి కందుకూరి వెంకట్, మున్నంగి శివశేషయ్య, మద్దిరాల గంగాధర్, మాజీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ జాగర్లమూడి శ్రీనివాసరావు, డివిజన్ అధ్యక్షులు జ్యోతుల జస్వంత్, మల్లాది నాగరాజు, తుళ్ళూరు కిరణ్, అద్దంకి రవి, ఈదర్ల త్రినాధ , రోజ్‌కుమార్, సాంబశివరావు, కృష్ణ, సురేష్, ఇర్రి సాయి, కురాకుల ప్రభాకర్, కొలగాని సుబ్బారావు, ఐలా శ్రీనివాసరావు, అల్లం బాజీ, బట్ల రాజా, పెనుగొండ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## రాష్ట్రస్థాయి చెస్ పోటీల్లో సత్తా చాటిన పల్నాడు క్రీడాకారులు

మాచర్ల, ఆగస్టు 12 ప్రభాతవార్త: రాష్ట్రస్థాయి చెస్ పోటీల్లో పల్నాడు జిల్లా క్రీడాకారులు సత్తా చాటారు. గుంటూరులోని ఢిల్లీ పబ్లిక్ స్కూలులో ఆదివారం 6వ రాష్ట్ర ర్యాంకింగ్ చెస్ టోర్నమెంటు 2025 పోటీలు జరిగాయి. ఇందులో రాష్ట్ర వ్యాప్తంగా 200 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ టోర్నమెంటులో పల్నాడు జిల్లా మాచర్లకు చెందిన పల్నాడు చెస్ అకాడమీ క్రీడాకారులు అన్ని వయసుల విభాగాల్లో సత్తా చాటి బహుమతులు సాధించారు. అండర్-6లో జోషువా మ్యాగ్నస్, యు-10లో మేఘశ్రీ కోమలి, నీల్ ప్రజ్ఞాన్, ధన్విన్, కేదార్ ఆద్య, యు-12లో సాత్విక్, లాలిత్యా, అక్షయ, యు-14లో శాన్లీ మోజెస్, హేమత్రవి, అండర్-16లో భార్గవ్ శ్రీనివాసనాయక్ పతకాలు సాధించారు. ఈ విభాగాల్లో మొత్తం 11 మంది బహుమతులు సాధించారని, రాష్ట్రస్థాయి టోర్నమెంటులో పల్నాడు జిల్లాకు ఇన్ని బహుమతులు రావడం పల్నాడు జిల్లాకే గర్వకారణమని పల్నాడు చెస్ అకాడమీ కోచ్ కిరణ్ తెలిపారు.



## లయన్స్‌క్లబ్ ఆఫ్ మాచర్ల చెన్నకేశవ అధ్యక్షులుగా డా॥ రాజశేఖరరెడ్డి

మాచర్ల, ఆగస్టు 12 ప్రభాతవార్త: లయన్స్‌క్లబ్ ఆఫ్ మాచర్ల చెన్నకేశవ అధ్యక్షులుగా లయన్ డా॥ గుర్రం రాజశేఖరరెడ్డి 2025-26 సంవత్సరానికి అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. కార్యదర్శిగా లయన్ మేడం వెంకట పుల్లారావు, కోశాధికారిగా లయన్ షేక్ మహమ్మద్ హనీఫ్‌లు ఎంపికయ్యారు. నూతన కమిటీ కార్యవర్గ సభ్యులను డా॥ రామచంద్రారెడ్డి, డా॥ హరికృష్ణ, డా॥ కమలాసనరావు, కొమెర నాగేశ్వరరావు, సుబ్బారావు, తిరుమలయ్య, శ్రీనివాసరెడ్డి, తెలంగాణ జానీ, నరేంద్ర, సాంబశివరావు, పలువురు క్లబ్ సభ్యులు అభినందించారు.



## హిందూ మతంలో భగవద్గీతకు ఎంతో ప్రాధాన్యం

మాచర్ల, ఆగస్టు 12 ప్రభాతవార్త: హిందూ మతంలో భగవద్గీతకు ప్రతిఒక్కరూ ఎంతో ప్రదాన్యతనిస్తారనీ, భగవద్గీతను ఆచరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వాసవీ క్లబ్ మాచర్ల చెన్నకేశవ అధ్యక్షులు, రిటైర్డు ప్రొఫెసర్ భవనారి సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఆయన స్థానిక సాయి వాసవీ కంప్యూటర్స్‌లో శతక త్రయము అనే పుస్తకాన్ని ప్రారంభించి అనంతరం మాట్లాడుతూ భగవంతుని నమ్మినవారికి ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. ప్రతిరోజూ భగవన్నామస్మరణ చేయడం ముఖ్యమన్నారు. రోజువారీ కార్యక్రమాల్లో భాగంగా కాకుండా విధిగా భగవంతుని సేవ నిష్టతో చేయాలన్నారు. ఈ పుస్తకంలో శతక కవిత్వము, సుమతీ శతకముల ద్వారా గొప్ప జ్ఞానాన్ని పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు తిరివీధి వెంకట నాగేశ్వరరావు, ప్రెసిడెంట్ భవనాశి రవితేజ, వీసీఐ ఎగ్జిక్యూటివ్ మేడం నాగేశ్వరరావు, జోన్ ఛైర్మన్ ఒరుగంటి చెన్నకేశవరావు, చుండూరు సత్యనారాయణ, బత్తుల బ్రహ్మం, బచ్చు రాజ్‌కుమార్, పందిరి నరసింహారావు తదితరులు ఉన్నారు.



## విజయపురిసౌత్‌లో ఘనంగా 'హర్ ఘర్ తిరంగా'

విజయపురిసౌత్, ఆగస్టు 12 ప్రభాతవార్త: విజయపురిసౌత్‌లో సీఆర్పీఎఫ్ బెటాలియన్ కేంద్ర బలగాలు, ఏపీఆర్‌డీసీ, ఏపీఆర్‌జేసీ కళాశాలల ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా నాగార్జునసాగర్ డ్యాం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు అక్కడి నుంచి గ్రామంలోని ప్రధాన వీధుల్లో జాతీయ జెండాను పట్టుకొని భారత్ మాతాకి జై అంటూ నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీ చేపట్టారు. అనంతరం సీఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ చంద్‌భట్ మాట్లాడుతూ ప్రతి భారతీయుడు తమ ఇళ్లల్లోకి తిరంగాను తీసుకువచ్చి, మన దేశ స్వాతంత్ర్య వేడుకల్లో గర్వంగా ఎగురవేయాలని, భారత జాతీయ జెండా కేవలం ఒక చిహ్నం మాత్రమే కాదని, మన సమష్టి గర్వం, ఐక్యతకు లోతైన ప్రతినిధ్యం అని అన్నారు. అనంతరం ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్ కన్జర్వేటర్ అసిస్టెంట్ వెంకటయ్య మాట్లాడుతూ చారిత్రాత్మకంగా, జెండాతో మన సంబంధం తరచుగా అధికారికంగా మరియు దూరంగా ఉండేది, కానీ ఈ ప్రచారం దానిని లోతైన వ్యక్తిగత మరియు హృదయపూర్వక సంబంధంగా మార్చడానికి ప్రయత్నిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ గురుకుల డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎస్‌కే మహమ్మద్ బాషా మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా చొరవ ప్రతి పౌరుడిలో లోతైన దేశభక్తిని రగిలించడానికి, మన జాతీయ జెండా ప్రాముఖ్యత గురించి ఎక్కువ అవగాహనను పెంపొందించడానికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీఎఫ్ అధికారులు, సిబ్బంది, ఏపీఆర్‌డీసీ, ఏపీఆర్‌జేసీ కళాశాల అధ్యాపకులు, ఎన్‌సీసీ కెప్టెన్ డి.విజయ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## ఉధృతంగా ప్రవహించే నీటిలోకి దిగొద్దు: ఎస్సై అశోక్

విజయపురిసౌత్, ఆగస్టు 12 ప్రభాతవార్త: ధృతంగా ప్రవహించే నీటిలోకి దిగొద్దని ఎస్సై అశోక్ అన్నారు. విజయపురిసౌత్ కుడి కాలువ వీరాంజనేయపురం, 7వ మైలు, తాళ్లపల్లి గ్రామాల మధ్య కుడి కాలువ వద్ద కొంతమంది పర్యటకులు, చుట్టుపక్కల గ్రామస్థులు వచ్చి కాలువలోకి దిగి స్నానాలు చేస్తూ ప్రమాదవశాత్తు మృత్యువాత పడుతున్నారు. ఈ సందర్భంగా విజయపురిసౌత్ ఎస్సై అశోక్ ఆ ప్రాంతంలో జరిగే ప్రమాదాలపై దృష్టిసారించి భద్రతా చర్యలు చేపట్టారు. అందులో భాగంగా కుడి కాలువ వద్ద ఈతకు దిగి ప్రమాదాలు జరగకుండా ముందస్తు భద్రత చర్యల్లో భాగమై సబ్ ఇన్‌స్పెక్టర్ అశోక్ ఆదేశాలతో ఏఎస్సై సోమయ్య సిబ్బందితో కలిసి ప్రమాద హెచ్చరిక ఫ్లెక్సీలతోపాటు అండర్ సీసీటీవీ పర్యవేక్షణ సర్వేలైన్స్ కెమెరాలు బిగించి, ఇది ప్రమాదం జరుగు స్థలం అని కాలువలోకి ఎవరూ ఈతకు దిగరాదని ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. అనంతరం సీసీ కెమెరాలు పనితీరును పర్యవేక్షించారు. అంతేకాకుండా ఆ ప్రాంతంలో హెచ్చరిక జారీ చేసే సైన్‌బోర్డులు ఏర్పాటు చేశారు.



## అంజిరెడ్డి నర్సింగ్ కళాశాలలో ర్యాగింగ్ నిరోధనపై అవగాహన సదస్సు

రాజుపాలెం, ఆగస్టు 12 ప్రభాతవార్త : మండలంలోని కొండమోడు వద్ద గల డాక్టర్ అంజిరెడ్డి నర్సింగ్ కళాశాలలో మంగళవారం ర్యాగింగ్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు. సదస్సుకు ముఖ్యఅతిథిగా ఎస్.ఐ. వేణుగోపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ర్యాగింగ్ వలన కలిగే అనర్థాలను తెలియజేశారు. ర్యాగింగ్‌కు పాల్పడితే అట్టివారిపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థుల పట్ల సత్ ప్రవర్తనతో మెలగాలన్నారు. బాగా చదువుకొని కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలన్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకున్నప్పుడే వారి తల్లిదండ్రులకు ఎంతో ఆనందం కలుగుతుందని ఎస్.ఐ. వేణుగోపాల్ తెలియజేశారు.



## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం - ఎస్ఐ అల్లు రెడ్డి

పెదకూరపాడు, ఆగస్టు 12 ప్రభాతవార్త : మండలంలోని పాటిబండ్ల గ్రామంలో ఆర్‌సిఎం పాఠశాల నందు మంగళవారం విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్.ఐ. అల్లు రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, యువత చైతన్యం కావాలని ఆయన కోరారు. చెడు అలవాటులకు లోనై యువత తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని ఏఎస్ఐ వెంకటేశ్వర్లు అన్నారు. పాఠశాలల్లో ర్యాగింగ్ భూతాన్ని తరిమికొట్టాలన్నారు. మైనర్లు మోటార్ వాహనాలు నడపరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## 75 తాళ్ళూరు పరిసర ప్రాంతాల్లో కరెంట్ కోత

పెదకూరపాడు, ఆగస్టు 12 ప్రభాతవార్త : మండల పరిధిలోని 75 తాళ్ళూరు గ్రామ పరిసర ప్రాంతాల్లో బుధవారం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కరెంటు కోత ఉన్నట్లు విద్యుత్ ఏఈ రామకృష్ణ మంగళవారం తెలియజేశారు. 75 తాళ్ళూరు పరిసర ప్రాంత ప్రజలు ఈ అసౌకర్యాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## డ్రగ్స్ సేవించడం వల్ల జీవితాలు నాశనం ...

అమరావతి, ఆగస్టు 12 ప్రభాతవార్త : డ్రగ్స్ సేవించడం వల్ల జీవితాలు నాశనం అవుతాయని సి.ఐ. అచ్చయ్య అన్నారు. మంగళవారం పల్లోటి కాలేజీలో యువతకు ఆయన పలు సూచనలు చేశారు. ర్యాగింగ్ పెనుభూతాన్ని తరిమి కొడదాం...చేయి చేయి కలుపుదాం...ఐక్యతను చాటుదామని విద్యార్థుల్లో చైతన్యాన్ని నింపారు. అనంతరం మైనర్ విద్యార్థులు మోటార్ వెహికల్ నడపరాదని హెచ్చరించారు. శ్రీరామ ఐటిఐ కాలేజీలో యువతకు ఎస్.ఐ. పలు సూచనలు చేశారు. డ్రగ్స్ తీసుకోవడం వలన యువత జీవితాలు నాశనం అవుతున్నాయన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు.



## స్మార్ట్ మీటర్లలో ఆధునాతన సాంకేతికత

### ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పుల్లారెడ్డి

మాచర్ల, ఆగస్టు 12 ప్రభాతవార్త: స్మార్టు మీటర్లలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉందని అందుకే వాటిని ఉపయోగించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చిందని ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి అన్నారు. సాధారణ పర్యటనలో భాగంగా మాచర్ల వచ్చిన ఆయన మంగళవారం స్థానిక విద్యుత్తు శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం కేసీపీ అతిథిగృహంలో విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్తు సంస్థ నష్టాల్లో నడుస్తుందని, ప్రభుత్వ శాఖలు, పంచాయతీలు విద్యుత్తు వినియోగ ఛార్జీలు సకాలంలో చెల్లించరని, ప్రభుత్వ పథకాలలో లబ్ధిపొందే ఎస్సీ, ఎస్టీ తదితర వినియోగదారుల నుంచి విద్యుత్తు ఛార్జీలు రావన్నారు. సాధారణ వినియోగదారుల్లో బకాయిలు పెరిగిపోతున్నాయి. అందువల్ల విద్యుత్తు సంస్థ నష్టాల్లో నడుస్తుంద న్నారు. స్మార్టు మీటర్లు వినియోగం వల్ల ప్రిపెయిడ్‌కు వెళ్లే అవకాశం ఉందని, బిల్లు చెల్లించకపోతే విద్యుత్తు సరఫరా నిలిపివేయడం తేలికవుతుందన్నారు. అందువల్ల నూతనంగా వచ్చిన స్మార్టు మీటర్లు ఉపయోగించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. స్మార్టు మీటర్ల వల్ల బిల్లులు ఎక్కువగా వస్తున్నాయని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ కేవీహెచ్ ప్రకారం ఛార్జీలు నమోదు చేస్తుండటంతో లోడ్ ఎక్కువ పడినప్పుడు యూనిట్లు ఎక్కువ వినియోగం అయినట్లు చూపిస్తుందని, మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకొని లోడ్ పడకుండా చూసుకుంటే సరిపోతుందన్నారు. దానిపై కూడా ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో వాడిని విద్యుత్తు వాడకానికి కూడా సర్‌ఛార్జీలు ఇప్పుడు పడుతున్నాయని, అద్దెకు ఉంటున్న వారు అంతకుముందు ఎవరో వాడిన విద్యుత్తుకు పెనాల్టీ చెల్లించాల్సి వస్తుందని అడగ్గా.. ఇంధన ధరలు పెరగడం వలనో, బొగ్గురేట్లు పరగడం వలనో పడిన భారం సర్దుబాటులో భాగంగా సర్‌ఛార్జీల రూపంలో ఏడాదికోమారు పడతాయన్నారు. గత ఐదేళ్లలో ప్రభుత్వం ఛార్జీలు వేయకపోవడం వల్ల ఆ భారం ఇప్పుడు వినియోగదారులపై పడుతుందన్నారు. ఈ ప్రభుత్వం కొత్తగా ఎలాంటి అదనపు ఛార్జీలు వేయడం లేదన్నారు. అధికారులతో సమీక్ష నిర్వహించానని, ఇక్కడ ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నానన్నారు. పాత బకాయిలు విడతల వారీగా వసూలు చేయాలని అధికారులకు సూచించినట్లు చెప్పారు. మాచర్లకు ఒక నూతన సబ్‌స్టేషన్ మంజూరైనట్లు తెలిపారు. అధికారులు, సిబ్బంది కొరత ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని, త్వరలోనే సమస్య పరిష్కరిస్తామన్నారు. వినియోగదారులు విద్యుత్తు సంస్థకు సహకరించాలని సీఎండీ పి.పుల్లారెడ్డి కోరారు. ఆయన వెంట టెక్నికల్ డైరెక్టర్ ఎ.మురళీకృష్ణయాదవ్, ఎస్పీ ఆపరేషన్స్ డా॥ విజయకుమార్, ఈఈ ఆపరేషన్స్ ఎన్.సింగయ్య, ఎస్ఏఓ వెంకటేశ్వరరావు, స్థానిక అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## బ్రాహ్మణపల్లి జడ్పీహెచ్ఎస్‌ను సందర్శించిన కలెక్టర్ అరుణ్‌బాబు

పిడుగురాళ్ల, ఆగస్టు 12 ప్రభాతవార్త: మండలంలోని బ్రాహ్మణపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌ను మంగళవారం జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు సందర్శించారు. హైస్కూల్‌లో నిర్వహిస్తున్న నులిపురుగుల నివారణ దినోత్సవంలో పాల్గొని విద్యార్థులచే ఆల్‌బెండాజోల్ మాత్రలను మింగించారు. అలాగే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం నాణ్యతను అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థుల తరగతి గదులను విద్యార్థులతో కలిసి తిరిగి హ్యాండ్ రైటింగ్, క్రమశిక్షణ, విద్యాబోధనలో ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అలాగే ఉపాధ్యాయునిగా మారి విద్యార్థులను అప్యాయంగా పలకరించి ప్రశ్నలు సంధించి జవాబులు రాబట్టి వారిలో ఉత్సాహం నింపారు.



## మానవత్వంతో స్పందించిన గురజాల ఎమ్మెల్యే యరపతినేని

గురజాల, ఆగస్టు 12 ప్రభాతవార్త: దాచేపల్లి ప్రభుత్వ వెనుకబడిన తరగతుల కళాశాల వసతి గృహంలో గత రెండు రోజుల క్రితం ఇరువురు విద్యార్థులను తీవ్రంగా కొట్టిన సంఘటనలో భాగంగా మంగళవారం గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు వసతిగృహాన్ని తనిఖీ చేశారు. విద్యార్థుల ఘర్షణలో గాయపడిన విద్యార్థులను పరామర్శించిన గాయపడిన ఇరువురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 25 వేలు చొప్పున ఆర్థికసాయం అందించారు.



## పాఠశాలకు కంప్యూటర్ ప్రింటర్ కొరకు ఆర్థికసాయం అందజేత.

వినుకొండ, ఆగస్టు12, ప్రభాతవార్త: పట్టణంలోని ఎన్ఎస్‌పి కాలనీలోని జెడ్పి హై స్కూల్ పాఠశాలకు కంప్యూటర్ ప్రింటర్ కొనుగోలు నిమిత్తం విశ్రాంత ఉపాధ్యాయులు గాంధ్ల మూల నాగేంద్రుడు రూ.15 వేలు బహుకరించినట్లు స్కూల్ హెచ్ఎం సిహెచ్ వీరప్పయ్య మంగళవారం తెలిపారు. దాత నాగేంద్రుడు మాట్లాడుతూ ప్రతి నెల తనకు వస్తున్న పింఛను సొమ్ము ద్వారా తన తల్లిదండ్రులు గాంధ్ల మూల సుబ్బయ్య, చెంచమ్మ జ్ఞాపకార్థం అవసరమైన వారికి తన వంతు సహాయ,సహకారాలు అందిస్తూ సేవా కార్యక్రమాలు చేస్తున్నామని చెప్పారు. పాఠశాల నూతనంగా ఏరా ్పటైనందున మౌలిక వసతుల ఏర్పాటుకు తనవంతు సహాయం అందించడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది దాత నాగేం ద్రుడు మాస్టారును పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెచ్ఎం ఎన్. పద్మజ, పీడీ ఆర్. రాధాకృష్ణమూర్తి, గోవిందునాయక్, బి. రామాంజనేయులు, ఎలీషా తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు వశిష్ట టీం

నరసరావుపేట టౌన్, ఆగస్టు 12 ప్రభాతవార్త : స్థానిక వశిష్ట జూనియర్ కళాశాలకు చెందిన 12మంది క్రీడాకారులు విజయవాడలోజరగబోయే రాష్ట్రస్థాయి యువ ఆంధ్ర ఛాంపియన్‌షిప్ కబడ్డీ లీగ్ పోటీలలో పాల్గొనబోతున్నారని డైరెక్టర్ మద్దుల నరేష్‌కుమార్ తెలిపారు. కళాశాలలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో వారు వివరాలు తెలిపారు. ఆ నెల 15నుండి 25వరకు ఆంధ్ర ఛాంపియన్ షిప్ లీగ్ పోటీలను నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఏపిలోని వివిధ జిల్లాల నుండి 8టీంలు పాల్గొంటున్నట్లు వారు తెలిపారు. పల్నాడు జిల్లా నుండి తమ వశిష్ట జూనియర్ కళాశాల స్పాన్సర్‌గా అమరావతి క్రషర్స్ టీం కు వ్యవహరిస్తుందన్నారు. పిడి చిరంజీవిఆధ్వర్యంలో పల్నాడు టీం 19మంది ప్లేయర్స్‌లో 12మంది ఇక్కడ నుండి పాల్గొంటారన్నారు. క్యాంపెయిన్ ముగింపు సందర్భంగాక్రీడాకారులు డైరెక్టర్ మద్దుల నరేష్ కుమార్ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ మద్దుల కోటేశ్వరరావు, నర్రాశేషగిరి, మద్దుల నరేష్‌కుమార్, బావిరిశెట్టి మదన రాజారావు, నల్లపాటి శ్రీకాంత్, ఎన్ సురేష్ ప్రిన్సిపల్ శివ నాగేశ్వరరావు పాల్గొన్నారు.



## జాతీయ గ్రంథాలయ దినోత్సవం

రొంపిచర్ల, ఆగస్టు 12 ప్రభాతవార్త : జాతీయ గ్రంథాలయ దినోత ్సవం పురస్కరించుకుని మంగళవారం ఆంధ్ర చైతన్య గ్రూప్ అండ్‌శ్రీనాథ సాహితీ పరిషత్ ఆధ్వర్యంలో పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. గ్రంథాలయధికారి ఎడ్లపాటి రాధ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. నిర్వాహకులు స్వర్ణ చినరామిరెడ్డి మాట్లాడుతూ గ్రంథలయాలు జ్ఞాన దేవలయాలని వాటిని మనం పరిరక్షించుకోవాలని కోరారు. గ్రంథలయ ఉద్యమ పితామహుడు ఎస్ఆర్ రంగనాథన్ జయంతిని పురస్కరించుకునిజాతీయ గ్రంథాలయ దినోత్సవం జరుపుకోవటం జరుగుతుందన్నారు. ప్రతి ఊరిలో ఆధునిక డిజిటల్ లైబ్రరీ ఉండటం గొప్ప విశేషంగా తెలిపారు. గ్రంథాలయధికారి ఎడ్లపాటి రాధా మాట్లాడుతూ భారత దేశంలో వేల కొద్ది గ్రంథాలయాలు స్థాపించిన మహనీయులు గురించి వివరించారు. జాయింట్ సెక్రటరీ షేక్ బాజీ మాట్లాడుతూ పిల్లల్ని ఒక రోజు వారంలో లైబ్రరీకి పంపించాలన్నారు. కార్యక్రమంలో కామినేని రామారావు, ఈపూరి వెంకటరెడ్డి, సునీల గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ ...పేదలకు వరం: ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ

వినుకొండ, ఆగస్టు12, ప్రభాతవార్త: సీఎం రిలీఫ్ ఫండ్ ఆపదలో ఉన్న పేదలకు వరం లాంటిదని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. మంగళవారం పట్టణంలోని కొత్తపేట నందు గల చీఫ్‌విప్ కార్యాలయం నందు నియోజకవర్గ పరిధిలోని లబ్ధిదారులైన 89 మందికి 63.19లక్షల రూపాయల చెక్కులు జీ.వీ అందజేశారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ పేదలకు సహాయం చేయాలనే సంకల్పంతో సీఎం చంద్రబాబునాయుడు నిరంతరం శ్రమిస్తున్నారని చెప్పారు. గత వైకాపా పాలనలో సీఎంఆర్ఎఫ్ పూర్తిగా నిర్వీర్యమైందన్నారు. పేదలకు మంచి చేసే ప్రభుత్వంపై మాజీ సీఎం జగన్‌రెడ్డి తప్పుడు ప్రచారాలు చేయడం తగదన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు నాగశ్రీనురాయల్, కౌన్సిలర్లు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రైతుల ఆదాయం పెంచడమే ప్రభుత్వ లక్ష్యం

### 19న మెగా కిసాన్ మేళా కార్యక్రమం

వినుకొండ, ఆగస్టు12, ప్రభాతవార్త: రైతుల ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం ఉద్యాన పంటల సాగును ప్రోత్సహిస్తుందని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు తెలిపారు. ఈ నెల 19న వినుకొండ పట్టణంలోని ఏనుగుపాలెం రోడ్డులోని వ్యవసాయ మార్కెట్‌యార్డు నందు జరగనున్న మెగా కిసాన్ మేళా కార్యక్రమానికి రైతులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం సభాస్థలిని జీ.వీ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ రైతులు ఉద్యాన పంటలు సాగు చేసే విధంగా అవగాహన కల్పించేందుకు కిసాన్ మేళా కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, జిల్లా ఇంచార్జి మంత్రి గొట్టిపాటి రవి, నర్సరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులు, జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులు పాల్గొననున ్నటు ్ల తెలిపారు. ఉద్యాన పంటల సాగును పెంచేందుకు ప్రభుత్వం అనేక రాయితీలు అందిస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నియోజకవర్గ పరిధిలోని సాగు భూమిలో 14 వేల ఎకరాల్లో పండ్ల తోటల సాగును చేయించేందుకు కార్యాచరణ రూపొందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి: జీ.వీ

వినుకొండ, ఆగస్టు12, ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి అని వ్యవసాయ రంగం అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తుందని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. స్థానిక ఏనుగుపాలెం రోడ్డులోని వ్యవసాయ మార్కెట్‌యార్డు నందు సీడ్స్,ఫర్టిలైజర్స్ డీలర్ల సమావేశం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చీఫ్‌విప్ జీ.వీ, జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన ఎరువులు,విత్తనాలను డీలర్లు సరఫరా చేసి సహకరించాలన్నారు. నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించి రైతాంగానికి అండగా నిలవాలన్నారు. అనంతరం డీలర్లు తమ సమస్యలను పరిష్కరించాలని జీ.వీ దృష్టికి తీసుకురాగా డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని పేర్కొన్నారు



## జిల్లా ప్రభుత్వాసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే

నరసరావుపేట, ఆగస్టు 12 ప్రభాతవార్త : పట్టణంలోని జిల్లా ప్రభుత్వాసుపత్రిని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటి ఛైర్మన్ డాక్టర్ లక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి వారి వెంట ఉన్నారు. చికిత్స పొందుతున్న రోగులను ఎమ్మెల్యే పరామర్శించారు. వారికి వైద్యశాలలో అందుతున్న సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. అక్కడి సదుపాయాలు ఎలా ఉన్నాయి అని ప్రశ్నించి వివరాలు తీసుకున్నారు. వైద్యులు, సిబ్బంది అందించే సేవలు పై వారి నుండి వివరాలుతెలుసుకున్నారు. వైద్యులతో, సిబ్బందితో మాటా ్లడుతూ వైద్యశాలలో మెరుగైన వైద్యసేవలు పేద ప్రజలకు అందించే చర్యలు తీసుకోవాలని, ఎక్కడ విధులలో నిర్లక్ష్యం చూపవద్దని ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు వెంట హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ సురేష్, వైద్యులు, కూటమి నాయకులు ఉన్నారు.



## పోలీస్ కుటుంబాలకు ఆర్థిక సహాయం

నరసరావుపేట క్రైం, ఆగస్టు 12 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం జిల్లా అదనపు ఎస్పీ జెవి సంతోష్ కానిస్టేబుల్ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. మాచవరం పిఎస్‌లో విధులు నిర్వహిస్తూ మరణించిన కె రమేష్ బాబుకుటుంబానికి రూ.1,00.000ల చెక్కును అందించారు. పోలీస్ అసోసియేషన్ తరుపున ఈ కార్యక్రమం నిర్వహించటం సంతోషంగాఉందని వారు అన్నారు. అపదలో ఉన్న కుటుంబాలకు, అండను కోల్పోయిన కుటుంబ సభ్యులకు పోలీస్ అసోసియేషన్ అందించే సహాయం గొప్పదని అదనపు ఎస్పీ జెవి సంతోష్ తెలిపారు. జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు టి మాణిక్యాలరావు పాల్గొన్నారు.



## పులివెందుల జెడ్పీటీసి ఎన్నికల్లో ప్రజాస్వామ్యం ఖూనీ

### -జిల్లా వైకాపా వర్కింగ్ ప్రెసిడెంట్ డా.గోపిరెడ్డి

నరసరావుపేట, ఆగస్టు 12 ప్రభాతవార్త : పులివెందుల నియోజకవర్గంలో మంగళవారం నిర్వహించిన జెడ్పీటీసి ఎన్నికల్లో ప్రజాస్వామ్యం ఖూనీ అయ్యిందని, రాష్ట్ర ఎన్నికల కమీషన్ కూటమి ప్రభుత్వంతో చేతులు కలిపి కుట్రలు చేసిందని వైఎస్సార్‌సిపి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల జరిగిన తీరు బాధాకరమన్నారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిన పోలీస్‌లు, ఎన్నికల కమీషన్ స్వయంగా బూత్‌లలో ఎజెంట్‌లను బయటికి తరిమి కొట్టి రిగ్గింగ్ చేయించటం అన్యాయంగా ఉందన్నారు. 3500 ఓటర్లు ఉన్న గ్రామంలో బూత్‌ను 3కిలోమీటర్లు దూరంలో పెట్టటం దారుణమన్నారు. దేశంలో ఎక్కడ పోలింగ్ బూత్ ను తీసుకెళ్లి 3కిలో మీటర్ల దూరంలో పెట్టే కార్యక్రమం జరగలేదన్నారు. ఎంపీ అవినాష్‌రెడ్డిని , నాయకులు సతీష్‌రెడ్డిని హౌస్ అరెస్ట్ చేయటం తర్వాత వందల కిలోమీటర్లు పోలీస్‌లు వారిని తీసుకుని వెళ్లటం విడ్డురంగా ఉందన్నారు. అదే విధంగా స్థానికేతురులైన మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆదినారాయణరడ్డి, బిటెక్ రవిపోలింగ్ బూత్‌లలోకి వెళ్లి పక్క నియోజకవర్గం నుండి తీసుకుని వచ్చిన దొంగ ఓటర్లతో రిగ్గింగ్‌కు చేయటం అత్యంత నీచమన్నారు. ఏఒక్క బూత్‌కు ఓటర్ లిస్ట్‌ను ఎన్నికల కమీషన్ సక్రమంగా ఇవ్వలేదన్నారు.



## హెచ్ఐవి, ఎయిడ్స్, మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన

నరసరావుపేట టౌన్, ఆగస్టు 12 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటి ఆదేశాలు మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, డిస్ట్రిక్ ఇంటిగ్రేటేడ్ స్ట్రాటజీ ఫర్ హెచ్ఐవి, ఎయిడ్స్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. అవగాహనకల్పించే గోడ పత్రికలు విడుదల చేసారు. జిల్లా వైద్యశాఖధికారి డాక్టర్ బి రవి మాట్లాడుతూ ఇటువంటి అవగాహన కార్యక్రమం ప్రారంభించటం సంతోషంగా ఉందన్నారు. హెచ్ఐవి, ఎయిడ్స్ మరియు డ్రగ్స్ యాక్ట్-2017 పై ఇంటెన్సిఫైడ్ ఐఇసి క్యాంపెయిన్ జిల్లాలోఆగస్టులో 12 నుండి అక్టోబర్ 11వరకు ప్రచారం జరుగుతుందన్నారు. వారానికి ఒక థీమ్ చొప్పున 8వారాలు జిల్లాలోని 8థీమ్స్‌తోఒక కమ్యూనిటీ లో హెచ్ఐవి నియంత్రణ కొరకు , హైరిస్క్ గ్రూప్ కోసం ఈ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. పట్టణాలు, గ్రామాలలో ర్యాలీలు, మీటింగ్స్, కళాజాత ప్రదర్శనలు, డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహిస్తారని డాక్టర్ రవి వివరించారు. కార్యక్రమంలోడా.ప్రసూన, డా.మురళీ కృష్ణ, జిల్ల క్లస్టర్ మేనేజర్ జానీబాష, హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ ఎన్జీఓ ప్రాజెక్టు డైరెక్టర్ ఆనంద్ బెంజిమెన్ వారి సిబ్బంది పాల్గొన్నారు.



# హర్‌ఘర్ తిరంగా భారతదేశ కీర్తిప్రతిష్ట, శక్తిసామర్థ్యాలకు ప్రతీక : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట, ఆగస్టు12, ప్రభాతవార్త: బలమైన, సమర్ధవంతమైన నాయకత్వంతోనే దేశమైనా, రాష్ట్రమైనా సుస్థిరప్రగతిని సాధించగలవని, అందుకు ప్రబల నిదర్శనం ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబుల సమర్ద వంతపాలన, నాయకత్వపటిమేనని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మంగళవారం పట్టణ వీధుల్లో 350 అడుగుల భారీ జాతీయ జెండాతో యువత జయజయ ధ్వానాలతో కోలాహలంగా జరిగిన తిరంగా ర్యాలీలో ప్రత్తిపాటి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ





**భారత్ సహకారం లేకుండా ఏ దేశం మనుగడ సాగించలేదు**

దేశవ్యాప్తంగా ప్రదాని మోదీ పిలుపుమేరకు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఘనంగా హర్‌ఘర్‌తిరంగా ర్యాలీ ప్రతి బారతీయుడు గర్వించే కార్యక్రమమని, దేశ కీర్తిప్రతిష్టలు, శక్తిసామర్ధ్యాలకు ఇది గొప్ప ప్రతీకని ప్రత్తిపాటితెలిపారు. భిన్నత్వంలో ఏకత్వమైన భారతజాతి మొత్తం మోదీ నాయకత్వంలో ఒకేమాటపై నిలిచి ఉందని, దేశం మనకేం చేసిందని కాకుండా ప్రతి ఒక్కరూ తాము దేశానికి ఏంచేశామో గుండెలపై చేయి వేసుకొని ఆలోచించాలని ప్రత్తిపాటి సూచించారు. ప్రధాని నాయకత్వంలో భారత్ ఇతర దేశాల ఆర్ధికాభివృద్ధిని అధిగమిస్తూ దూసుకుపోవడం భారతీయులు గర్వించాల్సిన విషయమని అన్నారు. 2028 నాటికి దేశ ఆర్ధిక వ్యవస్థలో ఖచ్చితంగా భారత్ 3వస్థానానికి చేరుతుందని ప్రత్తిపాటి తెలిపారు. భారత్ సహకారం లేకుండా ఏ దేశమూ మనుగడ సాగించలేదని ఆయన స్పష్టం చేశారు. పొరుగుదేశాల ఎంతగా కవ్విస్తున్నా మోదీ నాయకత్వంలోని బారతావని సంయమనం, సహనంతో వ్యవహరిస్తుందన్నారు.

**నాయకత్వం బలంగా ఉంటేనే దేశం, రాష్ట్రం త్వరతగతిన అభివృద్ది చెందుతాయి**

నాయకత్వం ఎంత బలంగా ఉంటే దేశమైనా, రాష్ట్రమైనా అంత త్వరితగతిన అభివృద్ధి చెందుతాయని ప్రత్తిపాటి అన్నారు. అందుకు నిదర్శనం ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వాలే అని తెలిపారు. గత పాలకులు విధ్వంసంతో సర్వం కోల్పోయిన రాష్ట్రాన్ని తిరిగి ప్రగతిబాట పట్టించేందుకు ముఖ్యమంత్రి చంద్రాబాబు అటు కేంద్రంలో ఇటు ఇతర దేశాలతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నారని అన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి సింగపూర్ పర్యటన విజయవంతమవ్వడం రాష్ట్రానిక ఎంతో ప్రయోజకనకరమని, పరిశ్రమలు, పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ఎపి ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తుందని అన్నారు. ఏడాది పాలనలోనేప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు, సంస్థలు రాష్ట్రం వైపు చూసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు విన్నూత్న విధానలతో ముందుకు సాగుతున్నారని అన్నారు. చంద్రబాబు ముందుచూపు, పనితీరు, ఆలోచనా విధానమే రాష్ట్రానికి ఒక మంచి దశదిశను చూపుతుందని ప్రత్తిపాటి అన్నారు. తమ బిడ్డల భవిష్యత్ బాగుండాలనే ప్రజలందరూ ముక్తకంఠంతో చంద్రబాబు నాయకత్వానికి జై కొట్టాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. జగన్ దుర్మార్గపు పాలనలో ఎంత నష్టపోయారో ప్రజలు ప్రతిక్షణం ఆలోచించాలని అన్నారు. తిరంగా ర్యాలీలో యువతతో కలసి ప్రత్తిపాటి ఉత్సాహంగా పాల్గొని భారత్ మాతాకి జై, మేరా భారత్ మహాన్ అంటూ నినాదాలతో యువతలో దేశభక్తి రగిల్చేలా ర్యాలీలో ఆధ్యంతం పాల్గొని యువతకు స్ఫూర్తిగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మున్సిపల్ కమీషనర్ పి శ్రీహరిబాబు, పట్టణ సిఐ పి రమేష్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పఠాన్ సమద్‌ఖాన్, మద్దుమాల రవి, మండల అధ్యక్షులు జవ్వాజి మదన్‌మోహన్, బిజెపి నాయకులు టి జయరామిరెడ్డి, గౌడ కార్పొరేషన్ డైరక్టర్ కందుల రమణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, క్లస్టర్ ఇన్‌చార్జులు మద్దిబోయిన శివ, ముల్లా కరిముల్లా, కొత్త కోటేశ్వరరావు, వివిధ హోదాలలో నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు యువకులు పాల్గొన్నారు.

## ఎన్‌ఈసి ఇంజనీరింగ్ కళాశాలలో ర్యాగింగ్ నిరోధంపై అవగాహన

రొంపిచర్ల, ఆగస్టు 12 ప్రభాతవార్త : స్ధానిక నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ర్యాగింగ్ పై అవగాహన కార్యక్రమంవిద్యార్ధులకు నిర్వహించారు. ఛైర్మన్ మిట్టపల్లి కోటేశ్వరరావు, కార్యదర్శి మిట్టపల్లి రమేష్, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఇన్‌ఛార్జి డిఎస్‌పి ఎమ్ వెంకట రమణ, సిఐలు పి రామకృష్ణ, కెపి సుభాషిణి పాల్గొని మాట్లాడారు. విద్యార్ధులు ర్యాగింగ్‌వలన మానసికంగా , శారీరకంగా ఇబ్బంది పడతారని తెలిపారు. ఎవరైన ర్యాగింగ్‌కు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామనిహెచ్చరించారు. ర్యాగింగ్ నివారణకు ప్రత్యేక కమిటి ఉంటుందన్నారు. ర్యాగింగ్ తరిమి కొట్టేందుకు అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఆధ్యాపకులు, విద్యార్ధులు పాల్గొన్నారు.




## కాలానుగుణంగా యువత తమ ప్రతిభాపాటవాలను మెరుగుపరుచుకోవాలి : జాబ్ మేళాలో మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట, ఆగస్టు12, ప్రభాతవార్త: గ్రామీణ యువత తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని, విద్యతోపాటు ఇతర ప్రతిభాపాటవాలను పెంచుకుంటేనే యువ తాము అనుకున్న రంగాలలో రాణించగలరని మాజీమంత్రి, స్ధానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మంగళవారం మండలంలోని మద్దిరాల గ్రామంలో ఉన్న సాదినేని చౌదరయ్య కళాశాలలో ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాను ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలో ఎంతో ముందు చూపుతో ఐటి రంగాన్ని ప్రోత్సహించి తెలుగు యువత అపారమేథస్సును ప్రపంచానికి పరిచయం చేశారన్నారు. ఇప్పుడు ఆయనే ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్) క్వాంటమ్ కంప్యూటింగ్, ఇతర సాంకేతికను ప్రోత్సహిస్తున్నారని ఎమ్మెల్యే ప్రత్తిపాటి తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా, వేగంగా మార్పులను గమనించి తమలోని ప్రతిభను మెరుగుపరుచుకోవడంలో తెలుగువారిదే అగ్రస్ధానమని ప్రత్తిపాటి తెలిపారు. ప్రపంచంలో భారతీయులకు ఒక ప్రత్యేక గౌరవమర్యాదలు ఉన్నాయని, వారిలో తెలుగువారికి మరింత గుర్తింపు లభిస్తుందంటే కారణం మన మేధస్సు, మనలను సమర్ధవంతంగా తయారుచేసే నాయకత్వమేనని ప్రత్తిపాటి స్పష్టంచేశారు.



**గ్రామీణ యువత నైపుణ్యాలు పెంచుకొని లక్ష్యసాధన దిశగా సాగాలి**

గ్రామీణ ప్రాంత యువత ఆత్మన్యూనతకు లోనుకాకుండ, తమకు నచ్చిన రంగంలో రాణించేదిశగా తగిన శిక్షణ తీసుకోవాలని, ఆంగ్లంపై పట్టుపెంచుకోవడం ఎవరికి కష్టం కాదని, కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగుపడితే అందరూ మెరికల్లా తయారవుతారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ఉద్యోగం రావడంలేదన్న నిరాశ, నిస్పృహలు మాని యువత లక్ష్యసాధన దిశగా వడివడిగా అడుగులు వేయాలన్నారు. కసి, పట్టుదల, లక్ష్యసాధన ఉంటే గ్రామీణ యువత ఏదైనా సాధించగలదని ప్రత్తిపాటి తెలిపారు. జాబ్‌మేళాలో పాల్గొన్న కంపెనీలు కూడా అభ్యర్ధుల ఎంపికలో గ్రామీణ యువతకే అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, అవసరమైతే కొన్ని నెలలు వారికి సరైన శిక్షణ ఇచ్చి, వారితో పనిచేయించుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ సాదినేని హనుమంతరావు, డైరక్టర్ యం లింగయ్య చౌదరి, యంఈఓ సత్యనారాయణ సింగ్, టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల టిడిపి అధ్యక్షుడు జవ్వాజి మదన్‌మోహన్, టిడిపి నాయకుడు పఠాన్ సమద్‌ఖాన్, మద్దుమాల రవి, కందుల రమణ, పిల్లి కోటి, మద్దిబోయిన శివ, మాలెంపాటి సుబ్బారావు, గట్టినేని రమేష్, స్కిల్ డెవలప్‌మెంట్ జిల్లా నైపుణ్యాధికారి ఇ తమ్మాజీరావు, అడిషన్ అధికారి రామాంజనేయులు, కో ఆర్డినేటర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్త తుపాకుల రాములమ్మ భౌతిక కాయానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట, ఆగస్టు12, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సాధికారసమితి కన్వీనర్ తుపాకుల అప్పారావు మాతృమూర్తి తుపాకుల రాములమ్మ మంగళవారం స్వర్గస్తులైనారు. విషయం తెలుసుకున్న శాసనసభ్యులు ప్రత్తిపాటి పట్టణంలోని దాసరి కాలనీలో ఉన్న వారి నివాసానికి వెళ్లి రాములమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ప్రత్తిపాటితో పాటు యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, పార్టీ నాయకులు మురకొండ మల్లిబాబు, పార్టీ నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.



## కెఎల్‌యులో అంతర్జాతీయ యువజనోత్సవం

తాడేపల్లి, ఆగష్టు 12, ప్రభాతవార్త : కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలోని వాల్యూ ఎడ్యుకేషన్ సెల్, ఎఫ్ఇడి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువజనోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి వక్తగా హాజరైన ప్రముఖ సైకాలజిస్ట్ జి.శ్రీనాథ్ మాట్లాడుతూ యువశక్తి దేశాభివృద్ధికి ఎంతో అవసరం అని, అలాంటి యువతలు చక్కని ప్రణాళికను వేసుకొని లక్ష్యం కోసం ప్రయత్నించాలని తెలిపారు. ప్రారంభంలో ఆశించిన ఫలితాలు రాకపోయినా పట్టుదలతో ప్రయత్నిస్తే అనుకున్న లక్ష్యాన్ని సాధించడం కష్టం కాదని తెలియజేశారు. మరొక సైకాలజిస్ట్ కిషోర్ మాట్లాడుతూ ప్రయత్నమే నిజమైన విజయమని, సమయాన్ని దుర్వినియోగ పరచకుండా, ప్రతిదినం ప్రణాళిక బద్ధంగా ప్రయత్నిస్తే ఎటువంటి లక్ష్యమైనా మన సొంతం అవుతుందని తెలియజేశారు. కార్యక్రమానికి ప్రొ వైస్ చాన్సలర్లు డాక్టర్ ఏవిఎస్ ప్రసాద్, డాక్టర్ వెంకట్రామ్, డాక్టర్ రాజశేఖర్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగం డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్, సైకాలజిస్టులు విజయరత్నం, రాజేశ్వరి, భాను హాజరయ్యారు.




## విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

తాడేపల్లి, ఆగష్టు 12, ప్రభాతవార్త : మంగళగిరి వీవర్స్ కాలనీ నగరపాలక సంస్థ హైస్కూల్ లో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఇందిరానగర్ యూపిహెచ్‌సి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ముఖ్యఅతిథిగా టిటిడి ట్రస్ట్‌బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి హాజరై విద్యార్థులకు మాత్రలువేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జానకీదేవి మాట్లాడారు. ప్రభుత్వం పిల్లల ఆరోగ్యం బాగుండాలని ఉద్దేశ్యంతో ప్రతి ఆరు నెలలకు నులిపురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ మాత్రలు పిల్లలకు ఇస్తుందన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, వారి ఆరోగ్యం బాగుంటేనే భవిష్యత్తులో పిల్లలు అన్ని రంగాల్లో రాణిస్తారన్నారు. ఆల్బెండాజోల్ మాత్రలు తీసుకోవడం వల్ల నులిపురుగులు నివారణ జరిగి, పిల్లల్లో రక్తహీనత తొలగి మేదస్సు బాగుంటుందని ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.అనూష మాట్లాడుతూ పొట్టలో నులిపురుగులు చేరకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. మండల విద్యాశాఖ అధికారి ఎన్ బాబు, మలేరియా సబ్‌యూనిట్ అధికారి ఏ శ్రీమన్నారాయణ, హైస్కూల్ హెచ్‌ఎం ఎ.వేంకటరావు, తదితరులు పాల్గొన్నారు.



## క్రిమిలేయర్ ఆదాయ పరిమితిని వెంటనే సవరించాలి: కేశన శంకరరావు

తాడేపల్లి, ఆగష్టు 12, ప్రభాతవార్త : గతంలో రూ.6.5లక్షలున్న ఓబీసీల క్రిమిలేయర్ ఆదాయ పరిమితిని 2017లో రూ.8లక్షలకు పెంచి తిరిగి 2026వస్తున్నా ఈ నాటికి సవరించకపోవడం అన్యాయమని, పాలకులు వెంటనే సవరించి చిత్తశుద్ధిని చాటుకోవాలని, ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు డిమాండ్ చేశారు. స్థానిక మంగళగిరి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాంఘీకంగా విద్యాపరంగా వెనుకబడి ఉన్న ఓబిసిల సమగ్రాభివృద్ధికి మండల్ కమీషన్ విద్యా ఉద్యోగాల్లో 27శాతం రిజర్వేషన్లు సిఫారసు చేసిందన్నారు. కాన కేంద్రప్రభుత్వం ఆ రిజర్వేషన్ల అమలుకు క్రిమిలేయర్ పేరిట ఆదాయ పరిమితిని విధించడం అన్యాయమని దానిని తొలగించాలని దశాబ్దాలుగా ఓబిసి సంఘాలు ఉద్యమిస్తూనే ఉన్నాయన్నారు. అందుకే క్రిమిలేయర్ ఆదాయ పరిమితిని కనీసంగా రూ.16లక్షలకు సవరించాలని కోరుతున్నామన్నారు. ఏవో కుంటి సాకులు చూపి, దేశవ్యాప్తంగా ఓబిసి విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు విషయంలో చాలా అన్యాయం జరుగుతుందన్నారు. అలాగే దేశ జనబాభాలో సగానికి పైగా ఉన్న ఓడిసిలకు కేంద్ర ప్రభుత్వ గ్రాంట్ల కేటాయింపుల్లో అన్యాం జరుగుతూనే ఉందన్నారు. ఓబిసి ప్రజల సంఖ్యను బట్టి వారి అవసరాలను ప్రతిబింబించేలా దామాషా నిధుల కేటాయింపులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేయడం లేదన్నారు. పై అన్ని విషయాలపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ స్పష్టమైన ఆదేశాలతో, పార్లమెంట్‌కు నివేదిక సమర్పించడం ముదావహమన్నారు. ఇకపై నైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మీనమేషాలు లెక్కించకుండా, ఓబిసి ల జనాభా దామాషా మేరకు బడ్జెట్లో నిధులు కేటాయించాలన్నారు. విద్యాలయాల సీట్లు ఉద్యోగ స్థానాల బ్యాక్‌లాగ్ పోస్టులు ప్రతియేటా భర్తీ చేయాలని శంకరరావు ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.



## అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీ



తిరువూరు, ఆగష్టు 12, ప్రభాతవార్త :తిరువూరు నియోజకవర్గం టిడిపి జనసేన బిజెపి పార్టీల నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు కొలికపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు చెరుకూరి రాజేశ్వరరావు పిలుపుతో సాయంత్రం 4 గంటలకు నిర్వహించే అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీ బుధవారం బైపాస్ రోడ్డు అయ్యప్ప స్వామి గుడి దగ్గర రాజుపేట అష్టలక్ష్మి ఆలయ వరకు వందలాది ట్రాక్టర్లతో అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీలో కార్యకర్తలు రైతులు అబిమానులు సానుభూతిపరులు యువత మహిళలు ముఖ్యంగా ట్రాక్టర్లు ఉన్న రైతులు తమ ట్రాక్టర్లతో పాల్గొని విజయవంతం చేయాలని చెరుకూరి రాజేశ్వరరావు కోరారు.

## ఆఫర్లతో శాంసంగ్ గెలాక్సీ జెడ్‌ప్లస్7

విజయవాడ, ఆగష్టు 12, ప్రభాతవార్త : భారతదేశపు అతిపెద్ద కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్ నూతనంగా ప్రారంభించిన గెలాక్సీ జడ్ ఫ్లస్7, జడ్ ఫ్లిప్7 ఎఫ్ఈపై ఉత్తేజకరమైన పరిమితకాల ఆఫర్లను ప్రకటించింది. వినియోగదారులు ఈ డీల్‌ను మరింత ఆకర్షణీయంగా మార్చడానికి నోకాస్ట్ ఈఎమ్ఐ ఆప్షన్ అందిస్తోంది.

## ఆర్ఆర్ కేబుల్ ఫ్యూచర్ రెడీ వైర్ల శ్రేణి

విజయవాడ, ఆగష్టు 12, ప్రభాతవార్త : భారతదేశంలో వైర్లు మరియు కేబుల్ తయారీలో అగ్రామి ఆర్ఆర్ కేబుల్ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, పెరుగుతున్న విద్యుత్ లోడ్‌లతో గుర్తించబడిన యుగంలో భారతీయ గృహాల డిమాండ్‌ను పరిష్కరించడానికి తదుపరి తరం వైర్ సొల్యూషన్ల శ్రేణి ఫేమెక్స్ హెచ్ఆర్ ప్లస్ ఎఫ్ఆర్, ఎస్ ఉపెరెక్స్ గ్రీన్ హెచ్ఆర్ ప్లస్ ఎఫ్ఆర్, ఎస్ ఫైరెక్స్ ఎల్ఎస్ఓహెచ్-ఈబిఎక్స్ఎల్ ఇంజనీరింగ్ చేయబడ్డాయని సంస్థ ఈడి రాజేష్ కాబ్రా అన్నారు.

## జిందాల్ ప్లాంటులో 1868 కేజీల గంజాయి దహనం

యడ్లపాడు, ఆగస్టు 12, ప్రభాతవార్త : శక్తి వంతమైన ఆరోగ్యకరమైన శాంతియుతమైన సమాజ నిర్మాణం కొరకు గంజాయి నిర్మూలనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషిని చేయాలని గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్, ఈగల్ సెల్ ఎస్పీ నగేష్‌కుమార్ పేర్కొన్నారు. మండల పరిధిలోని కొండవీడు రెవిన్యూ పరిధిలోని జిందాల్ ప్లాంటులో మంగళవారం నిర్వహించిన గంజాయి దహన ప్రక్రియకు సంబంధించి వివరాలు వెల్లడించారు. జిందాల్ ప్రెసిడెంట్ ఎమ్‌వి చారి సహకారంతో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ఫైర్ సర్వీసెస్, హెల్త్ డిపార్ట్‌మెంట్ వారి పర్యవేక్షణలో ఎసిటి నార్కోటిక్ కంట్రోల్ బోర్డు వారి నిబంధనలకు అనుగుణంగా అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుని గంజాయి దహనం చేయటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ సతీష్‌కుమార్ వివరిస్తూ గుంటూరు జిల్లా వ్యాప్తంగా 2016వ సంవత్సరం నుండి 2024వ సంవత్సరం వరకు మొత్తం 17పోలీస్ స్టేషన్లలో నమోదైన 113కేసుల్లో సీజ్ చేసిన 1868కేజీల గంజాయి ఆకు, 2.233లీటర్ల గంజాయి ద్రవము, 0.023గ్రాముల ఎమ్‌డీఎమ్‌ఎ ఇతర సింథటిక్ మాదక ద్రవ్యాలను చట్టప్రకారం ప్రణాళిక బద్ధంగా నల్లపాడు పోలీసుల పరిధిలో జిందాల్ వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ నందు దహనం చేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం గుంటూరు జిల్లాలో ఇప్పటివరకు 44 కేసులు నమోదు చేయబడ్డాయి. ఈ మొత్తం కేసుల్లో కలిపి 143.96 కిలోల పొడి గంజాయి, 1.172లీటర్ల ద్రవ గంజాయి, 550గ్రాముల హైడ్రో గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాలను తక్కువ పరిమాణంలో స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కేసుల్లో మొత్తం 219మంది వ్యక్తులు నిందితులుగా ఉండగా వారిలో 173మందిని అరెస్టు చేయటం జరిగిందని, మొత్తం 219మంది వ్యక్తుల వయస్సు 14నుండి40సంవత్సరాల మధ్య ఉండగా వారిలో 107మంది 25సంవత్సరాల కంటే తక్కువ వయస్సు గలవారు ఉండటం గమనార్హం. భవిష్యత్తులో వీరి కార్యకలాపాలను అరికట్టడానికి శిక్షల విధింపుకు సంబంధిత నేరాలకు పాల్పడే వారికి తక్షణమే శిక్షలు విధింపుటకు పిఐటి ఎన్‌డిపిఎస్ యాక్ట్ అనే చట్టం ఉన్నదన్నారు. ఈ చట్టం కింద తరచూ గంజాయి సంబంధిత నేరాలకు పాల్పడే వారిపై ఒక సంవత్సరం వరకు వారికి జైలులో పెట్టగలుగుతామన్నారు. ఇప్పటివరకు పిఐటి ఎన్‌డిపిఎస్ చట్టం కింద చర్యలు తీసుకోవడానికి 15మంది గుర్తించటం జరిగిందని, వీరిలో 11మందిపై చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించగా ఇతర 6ప్రతిపాదనలు ప్రక్రియలో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు అడిషన్‌నల్ ఎస్పీ ఎటివి రవికుమార్, సిసిఎస్ డిప్యూటి సూపర్‌న్టెంట్ అవుల శివాజీ రాజు, ఎపిపిసిబి ఎమ్‌డి నజీనా బేగమ్, స్టేషన్ ఫైర్ అధికారి జిల్లా ఎన్ కిరణ్‌కుమార్, యడ్లపాడు ప్రాధమిక వైద్యులు భరద్వాజ, చిలకలూరిపేట అబ్‌కారీ శాఖ అధికారి విజయకుమార్, గుంటూరు డిటిసి ఎస్‌వి రాజ్‌శేఖర్, గుంటూరు డిసిఆర్‌బి అధికారి ఎమ్ అనందరావు, ఈగల్ సెల్ అధికారి మంగళగిరి కె విక్టర్ బాబు అయా స్టేషన్ పరిధిలోని సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.



## విద్యార్ధులకు నులిపురుగుల నిర్మూలన మందులు పంపిణీ

యడ్లపాడు, అగస్టు 12, ప్రభాతవార్త : మండల పరిధిలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, హాస్టల్స్‌లలో విద్యార్ధులకు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మందులను 8313మంది పిల్లలకుగాను 7718మంది పిల్లలకు అల్‌బెండోజోల్ మాత్రలు మింగించటం జరిగిందని ప్రాధమిక వైద్యశాల వైద్యులు భరద్వాజ తెలిపారు. ఇందులో భాగంగా యడ్లపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఇన్‌చార్జీ ఎంపీడీవో మరియు డిప్యూటి ఎంపీడీవో షేక్ జాకీర్ హుసేన్ పాల్గొని విద్యార్ధినులకు నులిపురుగుల నిర్మూలన మందులను మింగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు వివరిస్తూ మొత్తం 93శాతం మంది పిల్లలకు అందజేయటం జరిగిందని, మిగిలిన పిల్లలకు ఈనెల 20వ తేదిన అందజేయటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎమ్ విజయభారతి, పిఎస్ శశికళ, ప్రాధమిక వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నులిపురుగుల నిర్మూలనే లక్ష్యంగా ...

యడ్లపాడు, అగస్టు 12, ప్రభాతవార్త : జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం మొట్టమొదటిగా 2015 ఫిబ్రవరి 10న ప్రారంభించారని, అప్పటి నుండి ఇది ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా నిర్వహించుతు న్నారని, ప్రతి సంవత్సరం రెండు పర్యాయాలు మాత్రలు అందజేయటం జరుగుతుందని, పేగులో పురుగులను నిర్మూలన లక్ష్యంగా జాతీయ అరోగ్య మిషన్ అధ్వర్యంలో చేపట్టిందని నరేంద్ర ఫౌండేషన్ నిర్వాహకురాలు నరేంద్ర సువర్ణకుమారి తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎంపిపిఎస్, దింతెనపాడు ఎంపిపిఎస్ పాఠశాలలో విద్యార్ధులకు నులిపురుగుల అవగాహన కార్యక్రమం నిర్వహించి వాటి వల్ల కలుగు నష్టాలను వివరించారు. కార్యక్రమంలో అయా పాఠశాలల హెచ్‌ఎమ్‌లు, ఉపాధ్యాయులు, ట్రస్ట్ ఉపాధ్యక్షుడు వై ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.




## మహిళ అనుమానాస్పద మృతి



యడ్లపాడు, అగస్టు 12, ప్రభాతవార్త : యడ్లపాడు గ్రామంలోని పంచాయితీ స్వీపర్‌గా విధులు నిర్వహించుతున్న మహిళ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. సంఘటనకు సంబంధించి స్ధానిక ఎస్సై టి శివరామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం యడ్లపాడు గ్రామ పంచాయితీ కార్యాలయంలో హృదయరాణి(35)స్వీపర్‌గా పనిచేస్తోందని, అయితే భార్యాభర్తల మధ్య ఏర్పడిన మనస్పర్ధల కారణంగా అమె గత కొంతకాలంగా భర్తతో విడిపోయి వేరుగా జీవనం సాగిస్తుందని, అయితే సోమవారం సాయత్రం సమయంలో తన నివాసంలో ఉరివేసుకుని అత్మహత్యకు పాల్పడిందన్నారు. అనుమానస్పద మృతి కేసుగా నమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహించుతున్నామని తెలిపారు.

## ఏషియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌లో పేరు నమోదయిన డాక్టర్ ముద్దన రమేష్‌బాబుకు సత్కారం

చిలకలూరిపేట, ఆగస్టు12, ప్రభాతవార్త: పట్టణంలోని ప్రముఖ సీనియర్ గైనకాలజిస్ట్, ప్రజా వైద్యసేవారత్న బిరుదాంకితుడు డాక్టర్ ముద్దన రమేష్‌బాబు ఏషియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో పేరు నమోదయిన సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీ దత్తసాయి అన్నదాన సమాజం, జయజయజసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని జయా నర్సింగ్‌హోంలో ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జయజయసాయి ట్రస్ట్ చైర్మన్ పూసపాటి బాలాజీ, సభ్యులు మేదూరి ఆంజనేయులు, మద్దుల ప్రసాద్, ఐనవోలు హనుమంతరావు, మానేపల్లి సుధాకర్, పావులూరి హనుమంతరావు, జగదీష్‌రెడ్డి, చంద్ర భాస్కరరావులు పాల్గొని అభినందనలు తెలియచేశారు.



## టెండర్‌లకు ఆహ్వానం

బాపట్ల, ఆగస్టు12, ప్రభాతవార్త: బాపట్ల జిల్లాలోని బాపట్ల, నియోజకవర్గ ప్రధాన కార్యాలయాలకు కంప్యూటర్లు, పెరిఫెరల్స్, ఫర్నిచర్ అందించడానికి అసక్తిగల సంస్థలు, డీలర్లు నుంచి సీల్డ్ టెండర్లు ఆహ్వానించటం జరుగుతుందని జిల్లా గణాంకాల అధికారి షాలెమ్‌రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వస్తువులకు సంబందించిన టెండర్ షెడ్యూల్ ధరఖాస్తును రూ.2000 డిమాండ్ డ్రాఫ్ట్‌ను కన్వీనర్ స్వర్ణాంధ్ర ఫౌండేషన్ ఎగ్జిక్యూటీవ్ వైస్ చైర్‌పర్సన్ పేరుతో ఏదైనా జాతీయం చేసిన బ్యాంకులో తీసి జత చేయాలన్నారు. టెండర్ దరఖాస్తు ఈ నెల 13వ తేది నుంచి 22వ తేది వరకు అన్ని పనిదినాలలో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందించవచ్చునన్నారు. వచ్చిన టెండర్‌లను ఈ నెల 23వ తేది ఉదయం 11 గంటలకు పరిశీలించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## గ్రంధాలయ పితామహుడు రంగనాధన్

పిట్లవానిపాలెం, ఆగస్టు12, ప్రభాతవార్త: పిట్టలవానిపాలెం శాఖ గ్రంధాలయం నందు గ్రంథాలయ అధికారి డాక్టర్ మోర్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రంథాలయ శాస్త్ర పితామహుడు డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ గారి జయంతిని మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా హాజరైన ఇంజనీరు దండు లక్ష్మీ నరసరాజు డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథుని పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ గారు గ్రంథాలయ శాస్త్ర పితామహుడు అని, గ్రంథాలయ పుస్తకాలు క్లాసిఫికేషన్, గ్రంథాలయ పంచ సూత్రాలు ఆయన కనుగొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్కల సుబ్బారెడ్డి, తాడికొండ నాగ మురళి, మన్నెం ఉదయ భాస్కర్, ఎనుముల సుబ్బారావు, మొదలగు వారు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ నిబంధనలు తప్పని సరిగా పాటించాలి

పిట్టలవానిపాలెం, ఆగస్టు12, ప్రభాతవార్త: ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిభందనలు పాటించాలని చందోలు ఎస్ఐ శివకుమార్ తెలిపారు. చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని రెడ్డిపాలెం టోల్ ప్లాజా వద్ద ఎస్సై శివకుమార్ మంగళవారం వాహన తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వాహన పత్రాలను తనిఖీ చేసి, వాహన పత్రాలు సరిగా లేని వాహనాలకు అపరాధ రుసుము విధించారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. చట్టాలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. తనిఖీ లలో ట్రైని ఎస్సై రాజ్యలక్ష్మి,, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## వైభవంగా సంకష్టహర చతుర్ధి

జగ్గయ్యపేట, ఆగస్టు 12, ప్రభాతవార్త : శ్రావణమాస సంకష్టహర చతుర్ధి సందర్భంగా మంగళవారం పట్టణంలోని బంగరం కొట్ల కూడలిలోగల శ్రీవినాయకుని ఆలయంలో వైభవంగా అభిషేకాది అర్చనలు, అలంకరణలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వయంభూగా అవతరించిన విఘ్నేశ్వరస్వామి వారికి పంచామృతాలు, పండ్లరసాలతో ప్రత్యేక అభిషేకం విశేషాలంకరణలను ఆలయ అర్చకులు తెలిదేవరపల్లి భరద్వాజశర్మ నిర్వహించారు. పెద్దసంఖ్యలో పాల్గొన్న భక్తులు స్వామివారిని సేవించారు. అర్చకులు భరద్వాజశర్మ ప్రసాద వితరణ చేశారు.

# అందరు చూడాల్సి న సినిమా 'యూనివర్సిటీ పేపర్ లీక్': త్రివిక్రమ్



ఆగస్టు 22న ప్రేక్షకుల ముందుకు వస్తున్న పీపుల్స్ స్టార్ ఆర్ నారాయణ మూర్తి యూనివర్సిటీ పేపర్ లీక్.. స్నేహ చిత్ర పిక్చర్స్ బ్యానర్ లో ఆర్ నారాయణ మూర్తి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం యూనివర్సిటీ (పేపర్ లీక్). ఈ చిత్రం ఆగస్టు 22 న ప్రేక్షకుల ముందుకు వస్తున్న సందర్భంగా ప్రసాద్ ల్యాబ్ లో ప్రత్యేకంగా వీక్షించిన స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ మీడియా తో మాట్లాడారు. స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ మాట్లాడుతూ: ఆర్ నారాయణ మూర్తి అది ఆయన తాలూకు శైలి. అది ప్రత్యేకం. ఈ సినిమాకి వచ్చినప్పుడు కూడా నేను ఈ యూనివర్సిటీ పేపర్ లీక్ సినిమా ఎలా వుంది అని చెప్పాలి అంటే కార్డు పడిన వెంటనే రెండున్నర గంటలపాటు సినిమా చూడాలా అనిభయపడ్డాను. ఎందుకంటే కరోనా తరువాత అందరూ కూడా ఏ సినిమా అయిన ఇరవై నిమిషాలు ముప్పై నిమిషాలు చూడలేకపోవడం అనే ఒక అసహనంలో వుంది ప్రపంచం. అలాంటి సినిమా రెండు గంటలు చూస్తే అలా పరిగెత్తుకెళిపోయింది. పేపర్ లీక్ లు యూనివర్సిటీలు లేదంటే కాలేజీ రోజులు నుంచి విద్యాబోధన ఇంగ్లీషులో జరగాలా? తెలుగులో జరగాలా? విద్యార్థులు ఉద్యోగాల కోసం జాబ్ క్యాలెండర్స్ కోసం వెయిట్ చేయడం, అక్కడ కూడా లంచాలు ఇచ్చిన వాళ్ళకే ఉద్యోగాలు వస్తుంటే మిగతా వాళ్ల తాలూకు స్టూడెంట్స్ నిస్పృహఇందులో ఏది కూడా మనల్ని ఇమిడేట్ గా ఉత్తేజ పరిచే అంశాలు కాదు. ఆలోచింప అంశాలు లేకపోతే నిరాశపరిచే అంశాలు అయినప్పటికీ కూడా సినిమాని బలంగా పట్టుగా నడిపించారు. నేను అనుకోవడం నారాయణ మూర్తి సిన్సియారిటీ అనుకుంటున్నా. కేవలం మీ సిన్సియారిటీ మూలంగానే దాన్ని మేము దాన్ని మాట అనలేకపోతున్నాము. నారాయణమూర్తిని అందరం ఎందుకు గౌరవిస్తారు అంటే వారి అభిప్రాయం నచ్చే నచ్చకో ఈ రెండు కాదు. ఆయన చెప్పే తీరు. మీ అభిప్రాయాన్ని మీరు ముందుకు తీసుకెళ్లడంలో మీకున్న నిబద్ధత మీకున్న సిన్సియారిటీ దాన్ని మాత్రం ఎవ్వరు ప్రశ్నించలేరు. అది మాత్రం నారాయణ మూర్తి సొంతం. అలాంటి వాటి కోసమే నేను ఇపుడు వచ్చి మీ పక్కన నుంచున్నాను. కేవలం మీ నిబద్ధత నచ్చే దానికి గౌరవం ఇచ్చే. ఇంతలా రాజీ పడకుండా బతకడం అందరి వల్ల కాదు నేను చాలా సార్లు రాజీ పడ్డాను. . ఏర్ సినిమా గురించి మాట్లాడమని అవకాశం కల్పించినందుకు నేను మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియపరుస్తున్నాను. ఈ సినిమా ఆగస్టు 22 న రిలీజ్ అవుతోంది. దీన్ని థియేటర్స్ లో చూడండి. ఇలాంటి సినిమాలు ఎందుకు బతకాలి అంటే ఆర్ నారాయణ మూర్తి మరిన్ని సినిమాలు తీయాలి. . నేను కూడా రెండు గంటలపాటు ఎందుకు గౌరవించి చూసి ఇక్కడకొచ్చి మాట్లాడుతున్నాను అంటే దానికోసమే. ఈ సినిమా ఆడాలి. నెక్స్ట్ సినిమా ఎక్కువ డబ్బులు ఖర్చు పెట్టి ఇంకా మంచి ప్రేడక్షన్ వాల్యూస్ తో తీయడానికి అవకాశం కలిగేలా ఈ సినిమా మీకివ్వాలి అని అలాంటి సక్సెస్ వస్తుందని కోరుకుంటున్నాను. ఈ సినిమాలో గద్దర్ పాట నాకు బాగా నచ్చింది. నేను కూడా ఇంజనీరింగ్ లో ప్రవేట్ కాలేజ్ లో ర్యాంక్ వచ్చింది. మేము నలుగురు పిల్లలం. మా నాన్న చదివించలేను అన్నారు. ఆయన తేలికగా చెప్పారో లేక నేను తేలికగా తీసుకున్నానో పట్టించుకోకుండా నేను బియాస్సీ చదివేశాను. కానీ ఇప్పుడు చూస్తుంటే అప్పుడున్నంత తేలికగా సమాజం లేదు మనుషులు కూడా అంత తేలికగా సుఖంగా లేరు ఎందుకంత బరువుగా వున్నారు. అంటే మనం పిల్లలమీద అంతా ఒత్తిడిపెట్టేస్తున్నాం. ఈ సినిమాలో పెట్టారు అన్నం తినే టైమ్ లో పుస్తకం చదివితే బెటర్ కదా అని మదర్ చెప్పడం ముద్ద నేను కలిపి పెడతాను నువ్వు చదువుకో అంటుంది. అంతా ఒత్తిడి పిల్లల మీద ఎందుకు పెట్టేస్తున్నారు? పిల్లల భవిష్యత్ గురించి పెద్ద వాళ్ళ వర్తమానాన్ని ఎందుకు తాకట్టు పెట్టేస్తున్నారు? ఆ పాయింట్ నాకు బాగా నచ్చింది ఈ సినిమాలో. అందరూ ఈ సినిమా తప్పకుండా చూడండి అని అన్నారు.పీపుల్స్ స్టార్ ఆర్ నారాయణ మూర్తి మాట్లాడుతూ: నేను అడిగిన వెంటనే ఒప్పుకొని ఇక్కడకు వచ్చి నేను తీసిన యూనివర్సిటీ పేపర్ లీక్ సినిమా చూసిన ప్రముఖ దర్శకులు త్రివిక్రమ్ శ్రీనివాస్ గారి కి ధన్యవాదములు. సినిమా నచ్చింది అని చెప్పారు సంతోషం. విద్యను ప్రవేటు మాఫియా కబంధ హస్తాల నుంచి విముక్తి చేసి విద్యను జాతీయం చేయాలి. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి.అని చాటి చెప్పేదే ఈ యూనివర్సిటీ పేపర్ లీక్ చిత్రం. ఆగస్టు 22 న ఈ సినిమాను రిలీజ్ చేస్తున్నాము అని అన్నారు.నటీనటులు ఆర్. నారాయణ మూర్తి, వైఎస్ కృష్ణేశ్వర్ రావు, తిరుపతి నాయుడు, విజయ్ కుమార్ , నూతన తారాగణం.పాటలు : గద్దర్ జలదంకి సుధాకర్, వేల్పుల నారాయణ.మోటపలుకులు రమేష్, ఎడిటింగ్ : మాలిక్ కెమెరా: బాబూరావు దాస్,కథ,స్క్రీన్ ప్లే , మాటలు , సంగీతం : దర్శకత్వం: నిర్మాత: ఆర్. నారాయణ మూర్తి.

## టిల్లుస్క్వేర్‌లో 100శాతం కాన్ఫిడెంట్‌గా చేయలేదు



ఒకే హీరోయిన్ రెండు వెర్షన్‌లా చూడాల్సి వస్తే అది అనుపమ పరమేశ్వరం అనేలా చేసుకుంది అమ్మడు.అఆ, ప్రేమమ్ సినిమాలతో తెలుగు తెరకు పరిచయమైన అనుపమ తెలుగులో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. యువ హీరోల నుంచి టైర్ 2 హీరోల దాకా అనుపమ జత కడుతూ వచ్చింది. అమ్మడు ఇచ్చిన పాత్రలకు న్యాయం చేస్తూ మెప్పిస్తూ వచ్చింది. ఐతే ఎందుకో అమ్మడు ఆశించిన స్థాయి పాపులారిటీ తెచ్చుకోలేదు. అంతకుముందు అనుపమ గ్లామర్ షోకి దూరంగా మంచి రోల్స్ చేస్తూ వచ్చింది. టిల్లు స్క్వేర్‌లో లిప్ లాక్, స్కిన్ షో.. ఐతేసి ్లఅయ్యాక అనుపమపూర్తిగామారి పోయింది. ఆమెగ్లామర్ షోతో ఫోటో షూట్స్ చేయడమే కాదు టిల్లు స్క్వేర్ లో తన లిప్ లాక్, స్కిన్ షోతో షాక్ ఇచ్చింది. టిల్లు స్క్వేర్ లో అనుపమని అలా చూసిన వాళ్లు షాక్ అయ్యారు.. నా ఫ్యాన్స్ కి ఆ రోల్ నచ్చలేదని తెలుసు. నేనుకూడా ఆ సినిమా చేయడానికి చాలా టైం తీసుకున్నా.. చెయ్యాలా వద్దాఅని ఆలోచించా.. కానీ చేసినా తప్పేముంది అనిపించింది. 'వార్ 2లో' వాడకం.. లిప్ సింక్ తో న్యూస్ట్రాటజీ! ఐతే డెసిషన్ తీసుకున్నాకూడా అలా చేయడం కాస్త కష్టమైంది. అందుకే ఆ సినిమాలో 100 శాతం కాన్ఫిడెంట్‌గా చేయలేదని అంటుంది అనుపమ. సినిమాలోనే కాదు ప్రమోషన్స్‌లో కూడా అలాంటిడ్రస్సు లువేసు కోవడం కంఫర్ట్ అనిపించలేదు.ఐతేదాని ఒక ఛాలెంజ్‌లా తీసుకునిచేశాఅన్నది అనుపమ .ఆరోల్‌చేస్తే ఏమనుకుంటారా అన్న డౌట్ ఉంది. సినిమాలో ఆ రోల్ చాలా స్ట్రాంగ్ అని భావించే చేశానని అన్నది అనుపమ. అనుపమ పరమేశ్వరన్ విమర్శలకు రెడీ టిల్లు స్క్వేర్ రిలీజ్ అయ్యాక హీరోకి ఈక్వల్‌గా ఉందని అన్నారు. అందుకే అలాంటి పాత్రలు వదుకోదల్చుకో లేదని అన్నది అనుపమ. ఐతే సినిమా చేయడానికి ఫిక్స్ అయినప్పుడే విమర్శలకు తాను రెడీ అయ్యానని చెప్పుకొచ్చింది అమ్మడు. మొత్తానికి అనుపమ పరమేశ్వరన్ టిల్లు స్క్వేర్ పై తనకున్న ఒపీనియన్‌ని బయట పెట్టింది.

## మెలోడీ ట్యూన్‌తో ఆకట్టుకుంటున్న ..చిత్తూరు పిల్ల సాంగ్..!



లావణ్య త్రిపాఠి కొణిదెల, దేవ్ మోహన్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతోన్న చిత్రం సతీ లీలావతి

ప్రముఖ నిర్మాణ సంస్థ ఆనంది ఆర్ట్స్ సమర్పణలో దుర్గాదేవి పిక్చర్స్ బ్యానర్‌పై నాగమోహన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భీమిలీ కబడ్డీ జట్టు, ఎస్.ఎం.ఎస్(శివ మనసులో శృతి) ఫేమ్ తాతినేని సత్య దర్శకత్వం వహిస్తున్నారు. భార్య, భర్త మధ్య ఉండే అనుబంధాన్ని ఎమోషనల్‌గానే కాకుండా ఎంటర్‌టైనింగ్‌గానూ తెరకెక్కించినట్టుగా ఆ మధ్య విడుదలైన టీజర్‌ను చూస్తే అందరికీ అర్థమై ఉంటుంది.

ఇక తాజాగా ఈ చిత్రం నుంచి ఫస్ట్ సింగిల్‌ను రిలీజ్ చేశారు...చిత్తూరు పిల్ల..అంటూ సాగే ఈ పాటను చిత్ర యూనిట్ తాజాగా రిలీజ్ చేసింది.

ఈ పాటను వనమాలి రచించగా.. నూతన మోహన్, కృష్ణ తేజస్వీ, రితేజ్ జి రావు సంయుక్తంగా ఆలపించారు. మిక్కీ జే మేయర్ అందించిన బాణీ సుతిమెత్తగా అందరినీ గుండెల్ని తాకేలా ఉంది. ఇక బృందా మాస్టర్ కొరియోగ్రఫీతో ఈ లిరికల్ వీడియో ఎంతో చూడముచ్చటగా మారింది. పెళ్లి సంబరాల్లో ఈ పాటను ప్లే చేసేలా మేకర్లు తెరకెక్కించారు.షూటింగ్ పూర్తి చేసుకున్న ..సతీ లీలావతి.. సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. అనుకున్న ప్లానింగ్ ప్రకారం మేకర్స్ సినిమాను శరవేగంగా పూర్తి చేసి విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. ఫీల్ గుడ్ మూవీగా అందరినీ ఆకట్టుకునేలా, అన్ని వర్గాల ప్రేక్షకుల్ని మెప్పించేలా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు.

## 'రావు బహదూర్ ' మెజస్టిక్ ఫస్ట్‌లుక్



జీఎంబి ఎంటర్‌టైన్‌మెంట్ ప్రజెంట్స్, సత్య దేవ్, వెంకటేష్ మహా ఎ+ఎస్ మూవీస్ శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ 'రావు బహదూర్' మెజెస్టిక్ ఫస్ట్‌లుక్ రిలీజ్, ఇండిపెండెన్స్ డే కి "నాట్ ఈవెన్ ఎ టీజర్" రిలీజ్‌సూపర్ స్టార్ మహేష్ బాబు, నమ్రతా శిరోద్కర్ జీఎంబి ఎంటర్‌టైన్‌మెంట్, దిన్న కంచరపాలెం, ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్యచిత్రాలతో పేరు తెచ్చుకున్న డైరెక్టర్ వెంకటేష్ మహా తాజా చిత్రం 'రావు బహదూర్'ను గర్వంగా ప్రజెంట్ చేస్తున్నారు. వర్సటైల్ యాక్టర్ సత్య దేవ్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రాన్ని ఎ+ఎస్ మూవీస్, శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్నాయి. ఇవి తెలుగు సినిమాలోని అత్యంత విజయవంతమైన నిర్మాణ సంస్థలు. ఎ+ఎస్ మూవీస్ ఇంతకుమందు పాన్‌ఇండియా బ్లాక్‌బస్టర్ మేజర్‌లో జీఎంబి ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి పనిచేశాయి, శ్రీచక్రాస్ ఎంటర్ టైన్‌మెంట్స్ విమర్శకుల ప్రశంసలు పొందిన క కి మద్దతు ఇచ్చాయి.

రావు బహదూర్ కథ నచ్చి మహేష్ బాబు, నమ్రత ప్రొడక్షన్‌లోకి వచ్చారు.మంచి కంట ెంట్ ఉన్న కథలకు వీరి మద్దతు ఎప్పుడూ వుంటుంది. సక్సెస్ ఫుల్ బ్యానర్స్ కలిసి రావడంతో ఈ సినిమా ను భారీబడ్జెట్‌తో, అద్భుత ్మైన ప్రొడక్షన్ విలువలతో, వరల్డ్ క్లాస్ టెక్నికల్ స్టాండర్డ్స్‌తో రూపొందిస్తున్నారు.రావు బహదూర్ ఓ సైకలాజికల్ డ్రామా. ఓ రాజవంశం నేపథ్యంలో ఈ కథ నడుస్తుంది. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం, ఎడిటింగ్ వెంకటేష్ మహా. గొప్ప విజువల్స్, భావోద్వేగాలు, చరిత్రాసంస్క ృతి కలిపిన ప్రపంచాన్ని చూపించబోతున్నారు. తెలుగు కథ గ్లోబల్ ఆడియెన్స్ కోసం రెడీ అవుతోంది.ఈరోజు రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో సత్యదేవ్‌ను అరిస్టోక్రాటిక్ డ్రెస్‌లో, చుట్టూ నెమలి పింఛాలు, తీగలు, చిన్నచిన్న బొమ్మల మధ్య కనిపించడం చాలా క్యురియాసిటీని పెంచింది.

ఆగస్టు 15న థియేటర్స్‌లో "నాట్ ఈవెన్ ఎ టీజర్.. అనే స్పెషల్ వీడియో రిలీజ్ అవుతుంది. ఆ తర్వాత ఆగస్టు 18న డిజిటల్‌లో వస్తుంది.దర్శకుడు వెంకటేష్ మహా మాట్లాడుతూ.. ఇది ప్రపంచానికి వినిపించాల్సిన తెలుగు కథ.సత్యదేవ్ మాట్లాడుతూ, ఒక యాక్టర్‌గా, రావు బహదూర్ లాంటి సినిమా దొరకడం అరుదు. ప్రతి ఉదయం ఐదు గంటల మేకప్.నేను కేవలం నటించలేదు, నిజంగానే రావు బహదూర్‌గా బతికాను. ట్యాలెంటెడ్ టెక్నికల్ టీం ఈ సినిమా పని చేస్తున్నారు. కార్తీక్ పర్మార్ సినిమాటోగ్రఫీ, స్మరణ్ సాయి సంగీతం, రోహన్ సింగ్ ప్రొడక్షన్ డిజైనర్ గా వర్క్ చేస్తున్నారు.

పవర్‌ఫుల్ ప్రొడ్యూసర్స్, విజనరీ డైరెక్టర్, అద్భుతమైన పెర్ఫార్మెన్స్ ఇస్తున్న హీరో ఇవన్నీ కలిపి రావు బహదూర్ మోస్ట్ అవైటెడ్ ఇండియన్ సినిమాలలో ఒకటిగా నిలిస్తోంది.ఈ చిత్రాన్ని 2026 వేసవిలో తెలుగు, మల్టీపుల్ లాంగ్వేజెస్ సబ్‌టైటిల్స్‌తో గ్లోబల్ రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు.

తారాగణం: సత్య దేవ్

సాంకేతిక సిబ్బంది:

రచన, దర్శకత్వం, ఎడిటర్: వెంకటేష్ మహా

ప్రజెంట్స్: మహేష్ బాబు, నమ్రత శిరోద్కర్ జీఎంబి ఎంటర్‌టైన్‌మెంట్

నిర్మాతలు: చింతా గోపాలకృష్ణ రెడ్డి, అనురాగ్ రెడ్డి శరత్ చంద్ర

ప్రొడక్షన్ బ్యానర్స్: ఎ+ఎస్ మూవీస్, శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ఎగ్జిక్యూటివ్ నిర్మాత: దినేష్ యాదవ్ బి

డీవోపీ: కార్తీక్ పర్మార్

సంగీతం: స్మరణ్ సాయి

ప్రొడక్షన్ డిజైనర్: రోహన్ సింగ్

పిఆర్ఓ: వంశీశేఖర్,

పబ్లిసిటీ డిజైన్స్: ఎల్లో టూత్స్.




## కుటుంబం కోసమే దీపిక స్పీడ్ తగ్గిస్తుందా..

దీపికా పదుకొణె సినిమాల స్పీడ్ తగ్గించిందా కొత్త కమిట్ మెంట్ల విషయంలో ఆచితూచి అడుగులు వేస్తోందా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది దీపికా పదుకొణె సినిమాల స్పీడ్ తగ్గించిందా? కొత్త కమిట్ మెంట్ల విషయంలో ఆచితూచి అడుగులు వేస్తోందా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది. ఏడాది కానీ ఎనిమిది నెలల కాలగా దీపిక స్తబ్ధుగా ఉంది. ఇటీవలే సొంత నిర్మాణ సంస్థలో అమెరికన్ కామెడీ డ్రామా ది ఇన్ టెన్ ని రీమేక్ చేస్తున్న ట్లు ప్రకటించింది. ఇదే సినిమాలో దీపిక కూడా నటిస్తుందని ప్రచారం జరిగింది. లెజెండరీ నటుడు అమి తాబచ్చన్ భాగమవ్వడంతో ఆయనతో దీపిక కూడా తెరను పంచుకుంటుందని అభి మానులు ఆశించారు. దీపిక కూడా సానుకూలంగానే స్పందించింది. కానీ అమ్మడిప్పుడు ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పు కున్నట్లు వార్తలొస్తున్నాయి.కానీ సొంత నిర్మాణ సంస్థలో సినిమాకు కూడా మ్యాకప్ వేసుకోవడానికి సిద్ధంగా లేకపోవడం సర్వత్రా చర్చకు దారి తీస్తోంది. దీంతో దీపిక కుటుంబం కోసమే ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటుందా? అన్న అంశం తెరపైకి వస్తోంది.

## 'సుందరకాండ' ఆగస్టు 27న విడుదల

సందీప్ పిక్చర్ ప్యాలెస్ సుందరకాండ హిలేరియస్ ఫన్ లవ్ రైడ్ ర్యాప్ ట్రైలర్ హీరో నారా రోహిత్ మైల్ స్టోన్ 20వ మూవీ 'సుందరకాండ' ఆగస్టు 27న విడుదలకు సిద్ధమవుతోంది. నూతన దర్శకుడు వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ పిక్చర్ ప్యాలెస్ (ఎస్‌పిపి బ్యానర్‌పై సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మిస్తున్నారు. టీజర్, పాటలు స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. తాజాగా రెబల్ స్టార్ ప్రభాస్ సుందరకాండ ర్యాప్ ట్రైలర్ లాంచ్ చేశారు. ట్రైలర్ హిలేరియస్ ఫన్ లవ్ రైడ్ ని ప్రామిస్ చేసింది.ఓ మిడిల్ ఏజ్ బ్యాచిలర్



తన లైఫ్ పార్ట్‌నర్‌లో ఉండాల్సి న అయిదు క్వాలిట ీస్ కోసం సెర్చ్ చేయడం చుట్టూ ఈ కథ తిరుగ ుతుంది. ఈ జర్నీ లో అతని కాలేజీ డేస్ లవ్ స్టోరీ, ప్రజెంట్ లవ్ స్టోరీ.. ఇలా రెండు ప్రేమకథలతో హిలేరియస్ గా సాగు తుంది . ట్రైలర్‌లో ఈ రెండు టైమ్‌లైన్‌ల మధ్య లవ్ టగ్‌ఆఫ్‌వార్‌ని ఫన్, మనసుని హత్తుకునే ఎమోషన్‌తో అద్భుతంగా చూపించారు. ర్యాప్ స్టైల్లో కట్ చేసిన ఈ ట్రైలర్ ఫ్రెష్‌గా, సినిమా లైట్‌హార్టెడ్ వైబ్‌ని ప్రజెంట్ చేసింది. నారా రోహిత్ కామెడీ టైమింగ్ అదిరిపోయింది. ఆయనకి తోడు నరేశ్, సత్య, వీటీవీ గణేష్,అభినవ్‌గోమటంస్క్రీన్ మీద ఎంటర్‌టైన్‌మెంట్ పుష్కలంగాపం డించారు. డైరెక్టర్ వెంకటేశ్ రాసిన సీన్‌లు క్రిస్ప్‌గా, సిట్యుయేషనల్ కామెడీ, ఎమోషనల్ బీట్స్‌కి స్మార్ట్ బ్యాలెన్స్ చేశాయి. పదీప్ ఎం. వర్మ సినిమాటోగ్రఫీ కలర్ ఫుల్‌గా వుంది, లియాన్ జేమ్స్ మ్యూజిక్‌లో రాప్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాకి స్పెషల్ ఫీల్ ఇచ్చింది. ప్రొడక్షన్ వాల్యూస్ టాప్ క్వాలిటీలో వున్నాయి. రాజేష్ పెంటకోట ఆర్ట్ డైరెక్టర్‌గా, సుందీప్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా పనిచేశారు.ఇంకో రెండు వారాల్లో రానున్న సినిమాపై మంచి అంచనాలు పెంచింది. తారాగణం: నారా రోహిత్, వృతి వాఘాని, శ్రీ దేవి విజయ్ కుమార్, నరేష్ విజయ కృష్ణ, వాసుకి ఆనంద్, సత్య, అజయ్,వీటీవీ గణేష్, అభినవ్ గోమటం, విశ్వంత్, రూప లక్ష్మీ, సునైనా, రఘు బాబు, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: వెంకటేష్ :నిమ్మలపూడి,నిర్మాతలు: సంతోష్ చిన్నపోళ్ల, గౌతమ్‌రెడ్డి, రాకేష్ మహంకాళి,బ్యానర్:సందీప్‌పిక్చర్ ప్యాలెస్ (ఎస్‌పిపి) డిఓపి:ప్రదీష్‌ఎంవర్మ, సంగీతం: లియోన్ జేమ్స్,ఎడిటర్: రోహన్ చిల్లాలేఆర్ట్ డైరెక్టర్: రాజేష్ పెంటకోటసాహిత్యం: శ్రీహర్ష,

## ఇలాంటి ఆదర్శమైన చిత్రాలు మరెన్నో రావాలి



సముద్ర, శివిక, కుసుమ, సుప్రి య, నవీన్ మట్టా, రోహిల్, ఆదిల్, రూపేష్, కీలక పాత్ర ధారు లుగా తెరకెక్కుతున్న చిత్రం అన్నపూర్ణ తల్లి బువమ్మ. గోరి బ్రదర్స్ మీడియా, బ్లాక్ అండ్ వైట్ మూవీ మార్క్ వతాకాలపై సిరాజ్ ఖాదరన్ గోరి నిర్మిస్తున్నరు. సురేష్ లంకలపల్లి దర్శకత్వం వహిస్తున్నారు.

ఈ చిత్రం షూటింగ్ పూర్తయింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాలినేని శ్రీనివాసరెడ్డి, రాధికాపతి దాస్ ప్రభు, సాయి విజయేందర్ సింగ్ తదితరులు హాజరయ్యారు. బాలినేని శ్రీనివాసరెడ్డి టీమ్ అందరికీ షీల్డ్‌లు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ,అన్నపూర్ణమ్మ అయిన డొక్కా సీతమ్మ గురించి ఇంతకు ముందు ఎవరికీ పెద్దగా తెలీదు. పవన్ కల్యాన్ వల్ల ఆమె పేరు ఇప్పుడు అందరికీ తెలిసింది. ఏ సమయంలో అయిన ఆమె వండి వార్చి వడ్డించేదని చెబుతుంటారు. అలాంటి వ్యకి కథతో సినిమా చేయడం ఆనందంగా ఉంది. ఆంధ్రాలో మధ్యాహ్నం పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టడం హర్షించదగ్గ విషయం.

పవన్‌కల్యాణ్‌గారి స్ఫూర్తితో నేను కూడా ఒంగోలులో డొక్కా సీతమ్మ పేరున అన్నదానం మొదలుపెడతారు. ఈ సినిమా విషయానికొస్తే.. ఇలాంటి మంచి వ్యక్తి కథలు జనాలకు తెలియాలి. పవన్‌కల్యాణ్ స్ఫూర్తితో చక్కని సందేశంతో తీసిన ఈ సినిమా విజయవంతం కావాలి. ఇలాంటి ఆదర్శవంతమైన చిత్రాలు నేటి సమాజానికి అవసరం అని అన్నారు.డొక్కా సీతమ్మ పాత్రధారి శివిక మాట్లాడుతూ,నా తొలి చిత్రమది. నటిగా లాంచ్ అవ్వడానికి ఇంతకన్నా మంచి టీమ్ దొరకదు. అద్భుతమైన పాత్ర ఇచ్చారు. న్యాయం చేశాననే అనుకుంట ున్నా అన్నారు. వి. సముద్ర మాట్లాడు తూ,డొక్కా సీతమ్మగారి జీవిత కథ ఈ సినిమా.ఇలాంటి సినిమాలు తీయడంకొందరు నిర్మాతలకే దక్కుతుంది. ఈ నిర్మాతలకు జీవిత కాలం చెప్పుకునే సినిమా అవుతుంది.ఇందులో సీతమ్మ గారి భర్తగా నటించడం అదృష్టం. నేను ఎంతోమంది స్టార్‌లను డైరెక్ట్ చేశాను. కానీ సినిమా లో నటించ ్డం ఆనందంగా ఉంది. దర్శకుడు సురేశ్ బాగా తీశాడుఅని అన్నారు.

దర్శకుడు సురేశ్ లంకలపల్లి మాట్లా డుతూ, మంచి టీమ్ కుదిరింది. నా టీమ్ బాగా చేసిందని చేను చెప్పను. తెరపై వాళ్ల పెర్‌ఫార్మెన్స్ చూసి ప్రేక్షకులే చెబుతారు. మంచి సినిమా తీశానని ,ప్రేక్షకులు ఆ ద రి స్తా ర ని న మ్మ క ం గా చెప్పగలను అని అన్నారు. నిర్మాతలు మాట్లా డుతూ, సినిమా పూర్తయింది. గుమ్మడి క ాయ కొట్టేశాం. త్వరలో పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసి సినిమాను విడుదల చేస్తాంఅని అన్నారు.నటీనటులు సాంకేతిక నిపుణులు: సముద్ర, శివిక, కుసుమ, సుప్రియ, నవీన్ మట్టా, రోహిల్,దిల్,రూపేష్, వైష్ణవి,సిరాజ్, ఖాదర్ గోరి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎం. నాగేశ్వరి,సంగీతం: సాకేత్ వేగి, కెమెరా: ఆర్యసాయి కృష్ణ,డైలాగ్స్: రాంప్రసాద,పి.ఆర్.ఓ: విఆర్ మధు, స్క్రీన్ ప్లే దర్శకత్వం: సురేష్, లంకలపల్లి.




## పరదాపై పూర్తి కాన్ఫిడెన్స్.. వెనకడుగు వేయనంటున్న అనుపమ

టాలీవుడ్‌లో తెరకెక్కిన లేటెస్ట్ చిత్రం 'పరదా' ఇప్పటికే షూటింగ్ పనులు ముగించ ుకుని రిలీజ్‌కు రెడీఅయింది. ఈ సినిమ ాను దర్శకుడు ప్రవీణ్ కండ్రేగుల డైరెక్ట్ చేస్తుండగా అందాల భామ అనుపమ పరమేశ్వరన్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజ్ అయిన ప్రమోషనల్ కంటెంట్ ప్రేక్షకులను ఆకట్టుకోవడంలో సక్సెస్ అయింది. ఇక ఈ సినిమాను ఓ సామాజిక అంశంతో దర్శకుడు తెరకెక్కించినట్లు ఇప్పటికే రిలీజ్ అయిన టీజర్, ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. ఈ సినిమా కథపై చిత్ర యూనిట్ పూర్తి ధీమాగా ఉన్నారు. అందుకే ఈ చిత్ర ప్రమోషన్స్‌ను తామే నిర్వహిస్తూ బిజీగా ఉన్నారు. అయితే, ఇదే విషయంపై తాజాగా అనుపమ కూడా ఓ క్లారిటీ ఇచ్చింది. తమ సినిమా కంటెంట్‌పై తాము పూర్తి నమ్మకంగా ఉన్నామని.. అందుకే పీఆర్ ప్రమోషన్స్ కాకుండా తామే చేసుకుంటున్నామని ఆమె ఓ ఇంటర్వ్యూలో తెలిపింది. దీంతో ఈ సినిమాపై ఆమె ఎంత కాన్ఫిడెంట్‌గా ఉందో అర్థమవుతుంది. ఇక ఈ సినిమాలో దర్శన రాజేంద్రన్, సంగీత ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఆగస్టు 22న గ్రాండ్ రిలీజ్ చేస్తుండగా యూఎస్‌లో ఆగస్టు 21న ప్రీమియర్స్ వేస్తున్నారు.

13-8Pg5 9pg_13-8Pg5.qxd 8/12/2025 10:42 PM Page 1



# జస్టిస్ వర్మ అభిశంసన ప్రక్రియ మొదలు



## ● తీర్మానంపై లోక్‌సభలో చర్చకు ఆమోదించిన స్పీకర్ ఓం బిర్లా ● ఆరోపణలపై విచారణకు త్రిసభ్య కమిటీ ● విచారణ ప్రక్రియ పారదర్శకంగా ఉందన్న 'సుప్రీం'

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** భారత న్యాయవ్యవస్థ చరిత్రలో అత్యంత అరుదైన, రాజ్యాంగపరంగా కీలకమైన పరిణామం చోటుచేసుకుంది. అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మపై అభిశంసన ప్రక్రియకు లోక్‌సభ మంగళవారం శ్రీకారం చుట్టింది. ఆయన అధికారిక నివాసంలో కాలిపోయిన స్థితిలో భారీగా నగదు కట్టలు లభ్యం కావడం ఈ పరిణామాలకు దారితీసింది. ఈ అభిశంసన తీర్మానాన్ని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సభలో అధికారికంగా చదివి వినిపించారు. ఈ ఏడాది మార్చిలో ఢిల్లీలోని జస్టిస్ వర్మ ప్రభుత్వ నివాసంలో అగ్నిప్రమాదం జరిగినప్పుడు కాలిపోయిన కరెన్సీ నోట్ల కట్టలు బయటపడ్డాయి. ఈ ఘటనపై జరిగిన అంతర్గత న్యాయ విచారణలో, ఆ నగదుపై జస్టిస్ వర్మకు రహస్య లేదా క్రియాశీలక నియంత్రణ ఉందని తేలింది. ఈ నివేదిక ఆధారంగా, భారత ప్రధాన న్యాయమూర్తి ఆయనను పదవి నుంచి తొలగించాలని సిఫార్సు చేశారు.

దీనిని అనుసరించి, రవిశంకర్ ప్రసాద్‌తో పాటు లోక్‌సభ నుంచి 146 మంది, రాజ్యసభ నుంచి 63 మంది సభ్యులు సంతకాలు చేసిన అభిశంసన తీర్మాన నోటీసును జులై 31న స్పీకర్‌కు అందజేశారు. ఈ తీర్మానంలో ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని భావించి, దానిని చర్చకు స్వీకరిస్తున్నట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. నిబంధనల ప్రకారం ఈ తీర్మానంలో తగిన బలం ఉందని నేను భావిస్తున్నాను. అందుకే దీనిని స్వీకరించి, ఆరోపణలపై విచారణకు ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నానని ఆయన తెలిపారు. జడ్జిల విచారణ చట్టం 1968 ప్రకారం ఏర్పాటైన ఈ త్రిసభ్య కమిటీలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరవింద్ కుమార్, మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మణీంద్ర మోహన్ శ్రీవాస్తవ, కర్ణాటక హైకోర్టు సీనియర్ న్యాయవాది వి.వి. ఆచార్య సభ్యులుగా ఉంటారని స్పీకర్ వెల్లడించారు.

ఈ కమిటీ నివేదిక ఇచ్చేంత వరకు తీర్మానం పెండింగ్‌లో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అంతకు ముందు, అంతర్గత విచారణ నివేదికను సవాలు చేస్తూ జస్టిస్ వర్మ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే, ఆయన పిటిషన్‌ను గత వారం సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది.

విచారణ ప్రక్రియ పారదర్శకంగా, రాజ్యాంగబద్ధంగా ఉందని పేర్కొంది. స్వతంత్ర భారత చరిత్రలో ఒక సిట్టింగ్ జడ్జిపై అభిశంసన ప్రక్రియ ప్రారంభం కావడం ఇది కేవలం మూడో సారి. ఒకవేళ విచారణ కమిటీ ఆరోపణలు నిజమేనని తేలిస్తే, ఈ తీర్మానం పార్లమెంటు ఉభయ సభల్లో ప్రత్యేక మెజారిటీతో సభలో హాజరై ఓటు వేసిన వారిలో మూడింట రెండొంతుల మంది, సభ మొత్తం సభ్యుల్లో మెజారిటీతో ఆమోదం పొందాల్సి ఉంటుంది. ఆ తర్వాత తుది ఆమోదం కోసం రాష్ట్రపతికి పంపుతారు.



# గాజాలో మారణహోమానికి పాల్పడుతున్న ఇజ్రాయెల్

## ప్రియాంక గాంధీ తీవ్ర ఆరోపణ

### హమాస్ ఉగ్రవాదులనే చంపామన్న ఇజ్రాయెల్ రాయబారి

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** గాజాలో ఇజ్రాయెల్ మారణహోమానికి పాల్పడుతోందని, ఇప్పటికే వేలాది మంది మరణానికి కారణమైందని కాంగ్రెస్ నేత ప్రియాంకగాంధీ ఆరోపించారు. వీటిని భారత్‌లోని ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ ఖండించారు. గాజాలోని వేలాది మంది హమాస్ ఉగ్రవాదులనే తాము చంపామని బదులిచ్చారు. గాజాలో నెలకొన్న పరిస్థితులపై స్పందించిన ప్రియాంక 'ఇజ్రాయెల్ మారణ హోమానికి పాల్పడుతోంది. 60 వేల మందిని హత్య చేసింది. వారిలో 18,430 మంది చిన్నారులే. పిల్లలు సహా అనేక మంది ఆకలితో చనిపోయారు' అని పేర్కొన్నారు. ఇంత జరుగుతున్నా ప్రపంచం మౌనంగా ఉండటాన్ని ఖండించిన ఆమె ఇలా ఉండటం కూడా నేరమేనంటూ భారత ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ విమర్శలు గుప్పించారు. ప్రియాంక గాంధీ వ్యాఖ్యలపై ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ స్పందించారు. మీ వ్యాఖ్యలు అవమానకరంగా ఉన్నాయి. 25వేల మంది హమాస్ ఉగ్రవాదులను ఇజ్రాయెల్ చంపింది. సామాన్యుల వెనుక దాక్కొని హమాస్‌హేయమైన వ్యూహాలకు పాల్పడుతుండటం వల్ల ప్రాణనష్టం మరింత పెరుగుతోంది అని పేర్కొన్నారు. ఇజ్రాయెల్ 20 లక్షల టన్నుల ఆహార పదార్థాలను గాజాలోకి పంపించిందని, హమాస్ మాత్రం వారిని నిర్బంధిస్తోందని ఆరోపించారు. ఇదే అక్కడ ఆకలికి కారణమవుతోందన్నారు. గాజాలో మారణహోమం లేదని, గడిచిన 50 ఏళ్లలో అక్కడి జనాభా 450 శాతం పెరిగిందన్నారు.



## అల్జీమర్స్ సీక్రెట్స్ ఛేదించేందుకు పిల్లులపై అధ్యయనం!

**ఎడిన్‌బర్గ్, ఆగస్టు 12:** మనుషుల్లో తీవ్రమైన మతిమరుపునకు కారణమయ్యే అల్జీమర్స్ వ్యాధి చికిత్స దిశగా శాస్త్రవేత్తలు ఒక కీలక ముందడుగు వేశారు. ఈవ్యాధి రహస్యాలను ఛేదించేందుకు పెంపుడు పిల్లులు ఒక అద్భుతమైన మార్గాన్ని చూపగలవని తాజా అధ్యయనంలో తేలింది. యూకేలోని యూనివర్సిటీ ఆఫ్ ఎడిన్‌బర్గ్‌కు చెందిన శాస్త్రవేత్తలు మంగళవారం ఈ ఆసక్తికర వివరాలను వెల్లడించారు. వయసు పైబడిన పిల్లుల్లో కనిపించే మతిమరుపు (డిమెన్షియా) లక్షణాలకు, మనుషుల్లో అల్జీమర్స్‌కు మధ్య బలమైన సంబంధం ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు. వృద్ధాప్యంలోకి అడుగుపెట్టిన పిల్లులు తరచుగా అరవడం, గందరగోళానికి గురవడం, నిద్రలేమి వంటి సమస్యలతో బాధపడతాయి. ఇవే లక్షణాలు అల్జీమర్స్ బాధితుల్లో కూడా కనిపిస్తాయి. ఈ నేపథ్యంలో, మరణించిన 25 పిల్లుల మెదళ్లను పరిశీలించగా, మనుషుల్లో అల్జీమర్స్‌కు కారణమయ్యే అమైలాయిడ్ బీటా అనే హానికర ప్రోటీన్ వాటి మెదళ్లలోనూ పేరుకుపోయినట్లు కనుగొన్నారు. శక్తివంతమైన మైక్రోస్కోపీ ద్వారా చేసిన ఈ పరిశీలనలో, నాడీ కణాల మధ్య సమాచారాన్ని చేరవేసే కీలక ప్రాంతాలైన సినాప్సెస్ వద్ద ఈ ప్రోటీన్ నిల్వలు అధికంగా ఉన్నట్లు తేలింది. అల్జీమర్స్ వ్యాధిలో జ్ఞాపకశక్తి తగ్గడానికి ఈ సినాప్సెస్ దెబ్బతినడమే ప్రధాన కారణం. అంతేకాకుండా, మెదడులోని సహాయక కణాలైన ఆస్ట్రోసైట్లు, మైక్రోగ్లియా ఈ దెబ్బతిన్న సినాప్సెస్‌ను తొలగిస్తున్నట్లు కూడా శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ ప్రక్రియను సినాప్టిక్ ప్రూనింగ్ అంటారు. ఇది మెదడు అభివృద్ధి దశలో అవసరమైనప్పటికీ, వ్యాధి బారిన పడినప్పుడు మాత్రం నష్టాన్ని కలిగిస్తుంది. ఈ అధ్యయనానికి నేతృత్వం వహించిన రాబర్ట్ ఐ. మెక్‌గెచన్ మాట్లాడుతూ, గతంలో అల్జీమర్స్ పరిశోధనల కోసం జన్యుపరంగా మార్పులు చేసిన ఎలుకలపై ఆధారపడేవారు. కానీ వాటికి సహజంగా మతిమరుపు రాదు. పిల్లులు సహజంగానే ఈ సమస్యను ఎదుర్కొంటాయి. అందువల్ల, పిల్లులపై చేసే అధ్యయనాలు మనుషులకూ, పిల్లులకూ ఉపయోగపడే కొత్త చికిత్సల అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని వివరించారు. ఈ ఆవిష్కరణతో భవిష్యత్తులో అల్జీమర్స్ వ్యాధికి మరింత మెరుగైన చికిత్సలు అందుబాటులోకి వస్తాయని శాస్త్రవేత్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ అధ్యయన వివరాలు యూరోపియన్ జర్నల్ ఆఫ్ న్యూరోసైన్స్‌లో ప్రచురితమయ్యాయి.

# గుజరాత్ 'రిల్' రిఫైనరీ టార్గెట్‌చేస్తాం!

## అమెరికా గడ్డపైనుంచి పాక్ ఆర్మీచీఫ్ వార్నింగ్



**ఫ్లోరిడా, ఆగస్టు 12:** పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసీమ్ మునీర్ అమెరికా వత్తాసుతో భారత్‌పై ప్రేలాపనలకు దిగుతున్నారు. మరోసారి తన వాచాలత్వాన్ని బయటపెట్టుకున్న ఆసిమ్‌మునీర్ గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో ఉన్న రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్‌ఐఎల్) రిఫైనరీని లక్ష్యంగా చేసుకుంటామని బెదిరించారు. ఈ రిఫైనరీ ప్రపంచంలోనే అతిపెద్ద సింగిల్‌సైట్ రిఫైనింగ్ కాంప్లెక్స్‌గా గుర్తింపు పొందింది. అమెరికాలోని ఫ్లోరిడాలో జరిగిన ఒక విందు సమావేశంలో, మునీర్ ఆర్‌ఐఎల్ ఛైర్మన్ ముఖేష్ అంబానీ చిత్రంతో పాటు ఖురాన్ శ్లోకాన్ని ప్రస్తావిస్తూ ఒక సోషల్ మీడియా పోస్ట్‌ను ప్రస్తావించారు. అంతేకాదు, భారత్‌కు అణు హెచ్చరికలు కూడా చేశారు.

అమెరికా నేలపై నుంచి మునీర్ చేసిన ఈ వ్యాఖ్యలను భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ వ్యాఖ్యలు పాకిస్థాన్ యొక్క యుద్ధోన్మాద వైఖరిని స్పష్టంగా చూపిస్తున్నాయని భారత్ అభిప్రాయపడింది. కాగా, మునీర్ న్యూక్లియర్ వార్నింగ్ నేపథ్యంలో... భారత్, పాకిస్థాన్ దేశాల సైనిక, అణు సామర్థ్యంపై చర్చ మొదలైంది. ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ స్ట్రాటజిక్ స్టడీస్ ప్రకారం, భారత్ సైనిక బలం పాకిస్థాన్ కంటే చాలా ఎక్కువ. భారత్‌లో సుమారు 14 లక్షల మంది సక్రియ సైనిక సిబ్బంది ఉన్నారు, వీరిలో 12.3 లక్షలు ఆర్మీ, 75,500 నౌకాదళం, 1,49,900 వైమానిక దళం, మరియు 13,350 కోస్ట్ గార్డ్‌లో ఉన్నారు. దీనికి విరుద్ధంగా, పాకిస్థాన్‌లో 7 లక్షల కంటే తక్కువ సైనిక సిబ్బంది ఉన్నారు. 5,60,000 మంది ఆర్మీ, 70,000 మంది వైమానిక దళం, మరియు 30,000 మంది నౌకాదళంలో ఉన్నారు.

అంతేకాక, భారత్‌లో 25 లక్షల మంది పారా మిలటరీ బలగాలు ఉండగా, పాకిస్థాన్‌లో కేవలం 5 లక్షలమంది మాత్రమేఉన్నారు. రెండు దేశాలు న్యూక్లియర్ ఆయుధాలను కలిగి ఉన్నప్పటికీ, గత 20 ఏళ్ల గణాంకాలను పరిశీలిస్తే భారత్‌లో 180 న్యూక్లియర్ వార్‌హెడ్‌లు ఉండగా, పాకిస్థాన్‌లో 170ఉన్నాయని అంచనా. భారత్ అగ్ని5 క్షిపణులు బహుళ లక్ష్యాలను ఒకేసారి ఛేదించగల మల్టిపుల్ ఇండిపెండెంట్లీ టార్గెటబుల్ రీఎంట్రీ వెహికల్స్ (ఎంఐఆర్‌వీ) సాంకేతికతను కలిగి ఉన్నాయి. అగ్ని5 రేంజ్ 5,000 నుంచి 8,000 కి.మీ. వరకు ఉండగా, పాకిస్థాన్ యొక్క షాహీన్3 క్షిపణి రేంజ్ 2,750 కి.మీ. మాత్రమే.

# పాక్ ఆర్మీచీఫ్ ఆసీం మునీర్ లాడెన్ వంటివాడు

## పెంటగాన్ మాజీ అధికారి మండిపాటు

**వాషింగ్టన్, ఆగస్టు 12:** అమెరికా పర్యటనలో ఉండగానే పాక్ సైన్యాధిపతి ఆసీం మునీర్ అణు బెరింపులకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ బెదరింపులపై పెంటగాన్ మాజీ అధికారి మైఖెల్ రూబిన్ స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆసీం మునీర్‌కు.. అల్‌ఖైదా మాజీ చీఫ్ ఒసామా బిన్ లాడెన్‌కు పెద్ద తేడా లేదని వ్యాఖ్యానించారు. ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేసారు. అమెరికా గడ్డపై ఉండి పాక్ ఆర్మీచీఫ్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆమోదయోగ్యం కాదన్నారు. ఈ సందర్భంగా ఆసీం మునీర్ ప్రవర్తన ఒసామా బిన్‌లాడెన్‌లా ఉందని వ్యాఖ్యానించారు. ఆయన మాటలను ట్రంప్ పరిపాలనాధికారులు వెంటనే ఖండించి.. దేశం నుంచి బహిష్కరించి ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. పాక్‌పై దౌత్యపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సగం ప్రపంచాన్ని అణ్వాయుధాలతో నాశనం చేస్తామని బెదరిస్తున్న పాక్.. చట్టబద్ధమైన దేశంగా ఉండే హక్కును కోల్పోయిందన్నారు.

ఇటీవల భారత దిగుమతులపై అమెరికా విధించిన సుంకాలపై కూడా రూబెన్ మాట్లాడారు. భారత ప్రధాని మోడీ దేశ హక్కులకు ప్రాధాన్యం ఇవ్వడం ఎంతో గొప్ప విషయమన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ న్యూఢిల్లీని లక్ష్యంగా చేసుకోవడాన్ని తప్పుబట్టారు. ప్రస్తుత పరిపాలనా విధానం మారిన తర్వాత భారత్–యుఎస్ సంబంధాలు గణనీయంగా పెరుగుతాయని అభిప్రాయపడ్డారు. ట్రంప్ ఒక వ్యాపారవేత్త అని.. చెడు శాంతి ఒప్పందం యుద్ధాన్ని ముందుకు తీసుకెళ్తుందనే విషయం ఆయనకు అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు.

# బంగ్లాదేశ్ జనపనార ఉత్పత్తులపై భారత్ బ్యాన్

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** బంగ్లాదేశ్‌తో వాణిజ్య సంబంధాలు క్షీణిస్తున్న నేపథ్యంలో భారత ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. బంగ్లాదేశ్ నుంచి దిగుమతి అయ్యే మరిన్ని జనుము సంబంధిత ఉత్పత్తులపై నిషేధం విధిస్తూ ఆంక్షల జాబితాను విస్తరించింది. భూ సరిహద్దుల ద్వారా ఈ ఉత్పత్తుల దిగుమతిని తక్షణమే నిషేధిస్తూ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డిజిఎఫ్టీ) ఉత్తర్వులు జారీ చేసింది. డిజిఎఫ్టీ విడుదల చేసిన తాజా నోటిఫికేషన్ ప్రకారం బంగ్లాదేశ్ నుంచి వచ్చే జనుముతో చేసిన వస్త్రాలు, జనపనార దారాలు, తాళ్లు, గోనె సంచులు వంటి ఉత్పత్తులను ఇకపై భూమార్గం ద్వారా దిగుమతి చేసుకోరాదు. కేవలం నవీ ముంబైలోని నవా షేవా ఓడరేవు ద్వారా మాత్రమే వీటికి అనుమతి ఉంటుందని స్పష్టం చేసింది. పశ్చిమ బెంగాల్, అసోం, మేఘాలయ, త్రిపుర, మిజోరాం రాష్ట్రాల్లోని అన్ని భూ సరిహద్దు కస్టమ్స్ స్టేషన్లు, సమీకృత చెక్ పోస్టుల వద్ద ఈ ఆంక్షలు వెంటనే అమల్లోకి వచ్చాయి. అయితే, బంగ్లాదేశ్ నుంచి నేపాల్, భూటాన్‌లకు వెళ్లే ఎగుమతులకు ఈ నిబంధనలు వర్తించవని, కానీ ఆ దేశాల నుంచి తిరిగి భారత్‌లోకి ఈ వస్తువులను పునఃఎగుమతి చేయడానికి వీల్లేదని కూడా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఇరు దేశాల మధ్య వాణిజ్య ఆంక్షలు విధించుకోవడం ఇదే మొదటిసారి కాదు. గత కొంత కాలంగా ఈ ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్‌లో బంగ్లాదేశ్ ప్రభుత్వం భూమార్గాల ద్వారా భారత్ నుంచి నూలు దిగుమతిని నిషేధించింది. దీనికి ప్రతిగా భారత్ కూడా పలు కఠిన నిర్ణయాలు తీసుకుంది. మే నెలలో బంగ్లాదేశ్ నుంచి రెడీమేడ్ దుస్తులు, ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలు, ఫర్నిచర్‌వంటి సుమారు 770 మిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో రూ. 6,600 కోట్లు విలువైన వస్తువుల దిగుమతిని భూమార్గాల ద్వారా నిషేధించింది. జూన్‌లో మరికొన్ని నార ఉత్పత్తులపైనా ఇలాంటి ఆంక్షలనే విధించింది. చైనా తర్వాత బంగ్లాదేశ్‌కు భారత్ రెండో అతి పెద్ద వాణిజ్య భాగస్వామి. 2022–23 ఆర్థిక సంవత్సరంలో ఇరు దేశాల మధ్య వాణిజ్యం సుమారు 16 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇందులో బంగ్లాదేశ్ భారత్‌కు 2 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులను ఎగుమతి చేయగా, భారత్ నుంచి సుమారు 14 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులను దిగుమతి చేసుకుంది. తాజా పరిణామాలు ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలను మరింత దెబ్బతీసే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## సంక్షిప్తంగా..

### ఆగి ఉన్న విమానాన్ని ఢీకొట్టిన మరో విమానం

**కాలిస్పెల్ (యుఎస్), ఆగస్టు 12 :** అమెరికాలో మరోసారి విమాన ప్రమాదం చోటుచేసుకుంది. మోంటానా విమానాశ్రయంలో ల్యాండ్ అవుతున్న ఓ చిన్న విమానం.. ఆగి ఉన్న మరో విమానాన్ని ఢీకొట్టింది. దీంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఆ ప్రాంతంలో దట్టమైన పొగలు అలముకున్నాయి. అయితే ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి హాని జరగలేదని అధికారులు తెలిపారు. నలుగురు ప్రయాణికులతో వెళ్తున్న సింగిల్ ఇంజిన్ విమానం కాలిస్పెల్ సిటీ విమానాశ్రయంలో ల్యాండ్ అవుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నదని కాలిస్పెల్ పోలీసు చీఫ్ జోర్డాన్ వెనెజియో, ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ వెల్లడించింది. సోకాటా టిబిఎం 700 టర్బోప్రాప్ విమానం అప్పటికే ఆగి ఉన్న ప్రయాణికులు లేని విమానాన్ని ఢీకొట్టిందని అధికారులు తెలిపారు. ప్రమాద సమయంలో విమానంలో ఉన్న పైలట్, ముగ్గురు ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారని చెప్పారు. అయితే ఇద్దరు ప్రయాణికులు స్వల్పంగా గాయపడ్డారని, వారికి ఎయిర్‌పోర్టులోనే చికిత్స అందించామని వెల్లడించారు.

### ఉగ్రవాద సంస్థగా బిష్ణోయ్ గ్యాంగ్‌ను ప్రకటించాలి



**టొరంటో, ఆగస్టు 12:** కెనడాలో లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించాలని కోరుతూ కన్జర్వేటివ్ పార్టీ తాజాగా మార్క్ కార్నీ ప్రభుత్వానికి లేఖ రాసింది. ఈ గ్యాంగ్ సామాన్యులను భయభ్రాంతులకు గురిచేస్తోందని, వీరిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆ లేఖలో పేర్కొన్నారు. కెనడాలో బిష్ణోయ్‌గ్యాంగ్ ఆగడాలు పెరుగుతున్నాయంటూ స్థానికంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల కపిల్ శర్మ కేఫ్‌పై రెండుసార్లు కాల్పులు జరగడం తీవ్ర కలకలం రేపింది. ఈ కాల్పుల్లో బిష్ణోయ్ గ్యాంగ్ పాత్ర ఉందనే వాదనలు వినిపించాయి. ఈ నేపథ్యంలో లారెన్స్ బిష్ణోయ్ సంస్థను ఉగ్రవాద సంస్థగా ప్రకటించాలని కన్జర్వేటివ్ పార్టీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నేర సామ్రాజ్యాన్ని విస్తరిస్తోందని, కెనడా పౌరులను దోచుకుంటోందని, హత్య కేసుల్లో వారి ప్రమేయం ఉందని కెనడా ఎంపీ ఫ్రాంకా కాపుటో ఆ లేఖలో పేర్కొన్నారు. స్థానికంగా, విదేశాల్లో పలు హింసాత్మక ఘటనలకు తామే బాధ్యులమని బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటించుకుందని గుర్తు చేశారు.

### మజీద్‌బ్రిగేడ్‌ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించిన అమెరికా

**క్వెట్టా, ఆగస్టు 12:** పాకిస్థాన్ నుంచి స్వేచ్ఛను కోరుతూ బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ (బిఎల్‌ఎ) పోరాటం చేస్తున్న సంగతి తెలిసిందే. స్వతంత్ర బలూచిస్థాన్ లక్ష్యంగా పాక్ ఆర్మీపై తీవ్ర దాడులకు కూడా తెగబడుతోంది. మరోవైపు బిఎల్‌ఎకు అమెరికా షాక్ ఇచ్చింది. బిఎల్‌ఎను, దానికి చెందిన మజీద్ బ్రిగేడ్‌ను విదేశీ ఉగ్రవాద సంస్థలుగా అమెరికా ప్రకటించింది. బిఎల్‌ఎకు గతంలోనే ఇచ్చిన స్పెషల్లీ డిజిగ్నేటెడ్ గ్లోబల్ టెర్రరిస్ట్ క్లాసిఫికేషన్‌లో మజీద్ బ్రిగేడ్‌ను కూడా చేర్చింది. ఈ సందర్భంగా అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో మాట్లాడుతూ 2019 నుంచి జరిగిన ఎన్నో దాడులకు బిఎల్‌ఎ బాధ్యత వహించిందని చెప్పారు. వీటిలో మజీద్ బ్రిగేడ్ చేసిన దాడులు కూడా ఎన్నో ఉన్నాయని తెలిపారు. బిఎల్‌ఎను 2019లో స్పెషల్లీ డిజిగ్నేటెడ్ గ్లోబల్ టెర్రరిస్ట్ గా అమెరికా గుర్తించింది. మరోవైపు 2024లో కరాచీ ఎయిర్ పోర్టు, గ్వాదర్ పోర్ట్ అథారిటీ కాంప్లెక్స్‌లో జరిగిన ఆత్మాహుతి దాడులు, 2025లో జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను హైజాక్ చేయడం వంటివి తామే చేసినట్టు బిఎల్‌ఎ ప్రకటించుకుంది.

### బీహార్ ఓటరు జాబితాపై ఆగని నిరసనలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** బీహార్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్, ఆర్జేడి వంటి విపక్ష పార్టీలు ఢిల్లీలో నిరసన ర్యాలీ చేపట్టిన విషయం తెలిసిందే.మంగళవారం కూడా విపక్షాలు తమ నిరసనను కొనసాగించాయి. ఆందోళనల్లో భాగంగా కాంగ్రెస్ ఎంపి ప్రియాంకగాంధీతో సహా పలువురు ప్రతిపక్ష నేతలు 'మింతాదేవి' అనే బీహార్ ఓటరు ఫొటోతో ఉన్న టీ షర్టులు ధరించి పార్లమెంట్ వెలుపల నిరసనలో పాల్గొన్నారు. కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీ, ఇతర ప్రతిపక్ష ఎంపీలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఇటీవల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఓట్ల చోరీ అంశంలో ఇచ్చిన ప్రజెంటేషన్‌లో బీహార్‌కు చెందిన మింతాదేవి గురించి ప్రస్తావించారు. మింతాదేవి పేరుతో ఉన్న ఓటర్ల ఐడిలో ఆమె వయసు 124 అని ముద్రించినట్లు రాహుల్ పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యంత వృద్ధ వ్యక్తి వయసు కంటే ఇది ఎక్కువని ఆయన తెలిపారు.

# అమిత్‌షాను పొగిడారని సిపిఎం, చర్చి పెద్దలమధ్య డైలాగ్ వార్!



**తిరువనంతపురం, ఆగస్టు 12:** కేంద్ర హోంమంత్రి అమిత్ షాను ప్రశంసించినందుకు కేరళలో అధికార సిపిఎం, క్యాథలిక్ చర్చి మధ్య తీవ్ర వివాదం చెలరేగింది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా పెద్ద దుమారాన్ని రేపగా, చర్చి వర్గాలు తీవ్రంగా స్పందించి ఎదురుదాడికి దిగాయి. ఈ పరిణామంతో కేరళ రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లో తప్పుడు ఆరోపణలతో ఇద్దరు క్రిస్టియన్ నన్‌లను అరెస్ట్ చేశారు. ఈ విషయంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా జోక్యం చేసుకుని వారి విడుదలకు సహకరించారు. దీనిపై తలస్సరీ ఆర్చ్‌బిషప్ మార్ జోసెఫ్ పంప్లానీ, అమిత్ షాకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రశంసించారు. అయితే, ఆర్చ్‌బిషప్ తీరుపై సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ఎం.వి. గోవిందన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నన్‌ల అరెస్ట్ సమయంలో బిజెపిని విమర్శించి, బెయిల్ వచ్చిన తర్వాత అమిత్ షాను పొగడటం ఆర్చ్‌బిషప్ అవకాశవాదానికి నిదర్శనమని ఆయన ఆరోపించారు. గోవిందన్ వ్యాఖ్యలపై కేరళ క్యాథలిక్ కాంగ్రెస్, తలస్సరీ ఆర్చిడయాసిస్ తీవ్రంగా మండిపడ్డాయి.

గోవిందన్ వ్యాఖ్యలు ఆయన హోదాకు తగనివని, అవివేకంతో కూడుకున్నవని కేరళ క్యాథలిక్ కాంగ్రెస్ ప్రతినిధి ఫాదర్ ఫిలిప్ కవియిల్ విమర్శించారు. గోవిందన్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటారో లేదో ఆయన ఇష్టం. కానీ, పినరయి విజయన్ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావాలా వద్దా అనే విషయం కూడా ఆయన ఆలోచించుకోవాలంటూ తీవ్ర హెచ్చరిక చేశారు. తలస్సరీ ఆర్చిడయాసిస్ కూడా ఘాటుగా స్పందించింది. బిషప్‌లు సిపిఎం పార్టీ ప్రధాన కార్యాలయం ఎకెజి సెంటర్ ఆదేశాల ప్రకారం నడుచుకోవాలా అని ప్రశ్నించింది. కేంద్ర ప్రభుత్వం చేసిన సహాయానికి కృతజ్ఞతలు చెప్పడం తమ బాధ్యత అని స్పష్టం చేసింది. అవకాశవాది అనే పదం గోవిందన్‌కు సరిగ్గా సరిపోతుందని, ఆయన వ్యక్తిగత బలహీనతలను ఇతరులకు ఆపాదించవద్దని హితవు పలికింది. గోవిందన్ వ్యాఖ్యలు ఆయన ప్రతిష్ఠకే కాకుండా, పార్టీకి, ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు కూడా రాజకీయంగా ఇబ్బందులు తెచ్చిపెడుతున్నాయని హెచ్చరించింది.

## చాట్‌జిపిటికి కొమ్ముకాస్తున్న యాపిల్

### యాపిల్ యాప్‌స్టోర్‌పై ఎలాన్ మస్క్ ఫైర్

**సియాటెల్, ఆగస్టు 12:** టెక్నాలజీ రంగంలో కృత్రిమ మేధ (ఎఐ) ఆధిపత్య పోరు మరింత తీవ్రరూపం దాల్చింది. టెస్లా, స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్, టెక్ దిగ్గజం యాపిల్‌పై సంచలన ఆరోపణలు చేస్తూ మంగళవారం న్యాయపరమైన చర్యలకు దిగుతామని హెచ్చరించారు. యాపిల్ తన యాప్ స్టోర్‌లో ఓపెన్ ఎఐకి చెందిన చాట్‌జీపీటీకి అనైతికంగా కొమ్ముకాస్తోందని, ఇది తమ సొంత ఎఐ స్టార్టప్ ఎక్స్ఎఐ ఎదుగుదలను అడ్డుకుంటోందని ఆయన మండిపడ్డారు. యాపిల్ ప్రవర్తిస్తున్న తీరు వల్ల, ఓపెన్‌ఎఐ తప్ప మరే ఇతర ఎఐ కంపెనీ యాప్ స్టోర్‌లో నంబర్ వన్ స్థానానికి చేరుకోవడం అసాధ్యంగా మారింది. దీనిపై ఎక్స్ఎఐ తక్షణమే చట్టపరమైన చర్యలు తీసు కుంటుందని మస్క్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పోస్ట్‌చేశారు. యాపిల్ ఈ విషయంలో చిన్నపాటి పక్షపాతం చూపడం లేదు, ఏకంగా వాళ్ల బరువునంతా మోసిందంటూ తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఎలాన్ మస్క్‌కు చెందిన ఎక్స్ఎఐ రూపొందించిన గ్రాక్, ఓపెన్‌ఎఐకి చెందిన చాట్‌జీపీటీ మధ్య పోటీ తీవ్రమవుతున్న తరుణంలో ఈ ఆరోపణలు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# బంగారంపై సుంకాలు విధించం

## అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పష్టీకరణ



**వాషింగ్టన్, ఆగస్టు 12:** తమ దేశం దిగుమతి చేసుకునే వివిధ దేశాల వస్తువులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీ స్థాయిలో సుంకాలు విధిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో దిగుమతి చేసుకొనే బంగారు కడ్డీలపై సుంకాల పెంపు వర్తిస్తుందా? లేదా? అనే విషయమై సందిగ్ధతనెలకొంది. దీనిపై ట్రంప్ వివరణ ఇస్తూ సుంకాలు విధించబోమని స్పష్టం చేశారు. అమెరికా కస్టమ్స్ విభాగం గత వారం విడుదల చేసిన ప్రకటనలో.. ఒక కేజీతోపాటు 100 ఔన్సుల (2.8 కిలోల) బంగారు కడ్డీలు సుంకాల పరిధిలోకి వస్తాయని పేర్కొంది.

ఇదే సమయంలో బంగారంపై సుంకాల విధింపుపై ట్రంప్ క్లారిటీ ఇచ్చేందుకు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేస్తారంటూ ఓ వైట్‌హౌస్ అధికారి వ్యాఖ్యలు చేయడం మార్కెట్ వర్గాల్లో మరింత గందరగోళానికి కారణమైంది. ఈ నేపథ్యంలో పసిడి ధర కూడా రికార్డు స్థాయి గరిష్ఠానికి చేరుకుంది. బంగారంపై సుంకాలు లేవంటూ ట్రంప్ తన ట్రూత్ సోషల్ పోస్టు పెట్టిన వెంటనే ధర ఔన్సుపై 50 డాలర్ల మేర తగ్గింది. మరోవైపు స్విట్జర్లాండ్ నుంచి దిగుమతి చేసుకునే బంగారంపై 39 శాతం సుంకం విధించాలని అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల నిర్ణయించారు. అయితే, స్విస్ సహా అనేక దేశాల నుంచి దిగుమతి చేసుకునే బంగారం ఉత్పత్తులకు ప్రతీకార సుంకాల నుంచి మినహాయింపు ఉంటుందా? అనే విషయంపై స్పష్టం లేదని తెలుస్తోంది.

13-08pg6exHMNWJQEP 10 Pg_13-08pg6exHMNWJQEP.qxd 8/13/2025 12:05 AM Page 1



# దొంగ ఓట్లు.. దొంగ నోట్లతోనే ఎన్డీయే ప్రభుత్వం అడ్డదారులు తొక్కుతోంది

**- వ్యవస్థలను గుప్పెట్లో పెట్టుకొని పెత్తనం చేస్తున్న మోడీ - అమరావతి పేరుతో అప్పులు తెస్తున్న చంద్రబాబు : అనంతపురం జిల్లా సిపిఐ మహాసభల్లో రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ**




**అనంతపురం, ఆగస్టు 12, (ప్రభాతవార్త బ్యూరో** కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా దొంగ ఓట్లు దొంగ నోట్లతో అధికారాన్ని కైవసం చేసుకుంటుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కే రామకృష్ణ తీవ్ర స్థాయిలో కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. మంగళవారం అనంతపురం జిల్లా కేంద్రంలో సిపిఐ జిల్లా 25వ మహాసభలు జిల్లా కార్యదర్శి సి. జాఫర్ అధ్యక్షయత జరిగాయి.సందర్భంగా బహిరంగ సభలో రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ 140 కోట్ల జనాభా కలిగిన భారత దేశంలో వేలాది కులాలు, మతాలు భాషలు మాట్లాడే వ్యక్తులు ఉంటే హిందుత్వాన్ని పాటించాలని, ఆరెస్సెస్, బజరంగ్దళ్ పాలన కొనసాగిస్తున్నారని దుయ్యబట్టారు. ఎలక్షన్ కమిషన్ ను తమ చెప్పు చేతుల్లో పెట్టుకొని, రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీల ఓట్లను తొలగించి ఎన్డీఏ ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న ఓటర్లను మాత్రం జాబితాలో చేర్చి ఎన్నికల నిర్వహించడం ఈసీ కి పరిపాటిగా మారిందని, దీనికి సమాధానం చెప్పకుండా ప్రతిపక్ష నాయకుల పై అక్రమ కేసులు పెట్టడం చార్జి సీట్లు వేయడం బెదిరింపులకు దిగడం ఎన్డీఏ పెద్దలకు పరిపాటిగా మారిందని అన్నారు. గతంలో ఎలక్షన్ బూతుల్లో రిగ్గింగ్ జరిపే వాళ్ళని ఇప్పుడు ఓటరు జాబితాలోనే పేర్లు లేకుండా చేయడం చేస్తున్నారని గుర్తు చేశారు. బీహార్లో 65 లక్షల ఓట్లు గల్లంతయితే దీనిపై పార్లమెంటు స్తంభింప చేస్తూ ఉంటే మోడీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బెంగళూరులో మహదేవపుర లోక్సభ నియోజకవర్గంలో లక్ష ఓట్లకు పైగా గల్లంతయ్యాయని కాంగ్రెస్ అభ్యర్థి 34 వేల ఓట్ల మెజార్టీతో ఓడిపోవడం ఇందుకు నిదర్శనం అన్నారు. రాహుల్ గాంధీ బయటపెట్టిన ఆధారాలకు ఈసీ సమాధానం చెప్పాలని నిలదీశారు. ఎలక్షన్ కమిషన్ అధికారులు తేలు కుట్టిన దొంగలు లాగా ఉన్నారని గతంలో టిఎన్ శేషన్ చేపట్టిన సంస్కరణలను గుర్తు చేశారు. మోడీ , అమిత్షాలకు లొంగిపోయిన ఈసీ ప్రతిపక్ష ఆందోళనలు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. సిబిఐ, ఈడి , ఐటి , ఎలక్షన్ కమిషన్ లాంటి వ్యవస్థలు అన్నిటినీ తమ గుప్పెట్లో పెట్టుకొని ప్రతిపక్షాలను నోరు మెదుపుకుండా చేస్తున్నారని అక్రమ కేసులు బనాయిస్తున్నారని , సిపిఐ మాత్రమే ధైర్యంగా మాట్లాడుతున్నారని గుర్తు చేశారు. రైతుల సమస్యలు, ధరలు పెరుగుదల, ఉద్యోగాల కల్పన, నల్లధనం ఎక్కడికి పోయాయని నిలదీశారు. కమ్యూనిస్టులు రాబోవు రోజుల్లో ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆగస్టులో జరిగే రాష్ట్ర మహాసభలు డిసెంబర్లో జరిగే జాతీయ మహాసభల్లో పలు తీర్మానాలు చేసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. చంద్రబాబు సర్కార్ తో ప్రజలకు ఒరిగిందేమిటి? రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఇక్కడి ప్రజలకు ఒరిగిందేమీ లేదని రామకృష్ణ అన్నారు. 164 సీట్లు ఇచ్చిన ప్రజలకు కూటమి ప్రభుత్వం ఎలాంటి సంక్షేమ పథకాలు అభివృద్ధి చూపడం లేదన్నారు.



## భారీగా పేలుడు పదార్థాలు స్వాధీనం

### సమగ్ర విచారణకు ఆదేశించిన జిల్లా ఎస్పీ

**అనంతపురం, ఆగస్టు 12 ప్రభాతవార్తబ్యూరో** రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలం వేపచర్ల సమీపంలోని కొండగుట్టల ప్రాంతాల్లో పేలుడు పదార్థాలు ఉన్న డంప్ను మంగళవారం కనుగొని ఎస్ఐ పి.లక్ష్మణరావు సీజ్ చేసినట్లు సమాచారం. 90 డిటోనేటర్లు, 9 ఎంఎం రౌండ్ల 70, ఐరన్బాల్స్ 20 ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. కొండగుట్ట ప్రాంతంలో పేలుడు పదార్థాలను ఎవరు డంప్ చేశారన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మాజీ సిఎం కిరణ్కుమార్రెడ్డిపై సిడబ్ల్యూసి సభ్యుడు రఘువీరా ఫైర్

**- గవర్నర్ పదవి ఆశతో రాహుల్పై ఆరోపణలు చేస్తున్నావా.. కిరణ్**

**- మీరు సిఎం ఎలా అయ్యారో మీకు నాకు తెలుసు**



**అనంతపురం, ఆగస్టు 12 ప్రభాతవార్తబ్యూరో** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, బిజెపి నేత నల్లారి కిరణ్కుమార్రెడ్డిపై రాష్ట్ర మాజీ మంత్రి సీడబ్ల్యూసి సభ్యులు రఘువీరారెడ్డి ఫైర్ అయ్యారు. కిరన్కుమార్రెడ్డిపై శటైర్లు వేశారు. ఒక వీడియోద్వారా రఘువీరారెడ్డి కిరణ్కుమార్రెడ్డిపై ఆరోపణలు సందించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి తెలివితేటలు లేవని మాలాంటివారిని తన పక్కన పెట్టుకోవాలని కిరణ్కుమార్రెడ్డి ఆరోపణలు చేయడాన్ని రఘువీరారెడ్డి తప్పుబట్టారు. కిరణ్కుమార్రెడ్డిని సీఎం స్థానంలో కూర్చోబెట్టింది కాంగ్రెస్ పార్టీ అన్న విషయం గమనించాలన్నారు. మీ తెలివి తేటలతో పార్టీని వదిలేసి మరో పార్టీకి వెళ్లారని మీరు సీఎం ఎలా అయ్యారో మీకు నాకు తెలుసని, ఇప్పుడు ఏదో పదవి కోసం ఇంత కకృత్తి పడాలా కిరణ్ అంటూ మాజీ మంత్రి రఘువీరారెడ్డి ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని విమర్శిస్తే ఏదో చిన్న రాష్ట్రానికి గవర్నర్ పదవి వస్తుందని ఆశతో ఉన్నట్లు ఉన్నావని ఆయన ఆరోపించారు. మీకు అన్నం పెట్టిన చేతిని నరికి వేయడం అనేది ముమ్మాటికి తప్పు కిరణ్ కుమార్రెడ్డి అంటూ ఆయన ధ్వజమెత్తారు. పదవులు వస్తాయి పోతాయి, కాని గౌరవాన్ని కాపాడుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రశ్నిస్తున్నది ఎలక్షన్ కమిషన్ను ప్రశ్నిస్తుంటే మీకేమిటి నొప్పి అని అడుగుతున్నానంటూ మాజీ మంత్రి రఘువీరారెడ్డి నిలదీశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫైటర్ అని అతను పదవుల కోసం ఆరాటపడటం లేదని, ఎన్నో త్యాగాలకు వారి కుటుంబం సిద్ధపడిందని ఆయన గుర్తు చేశారు.

# రాష్ట్రంలో ఫ్లయింగ్ ఐసియు అమలుకు చర్చలు


ఎయిర్ అంబులెన్స్లో మెడికల్ సర్వీసెస్ అందిస్తున్న దృశ్యం

**విజయవాడ, ఆగస్టు 12, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్లో ట్రామా కేర్ను వేగవంతం చేయడానికి ఫ్లయింగ్ ఐసియు ఎయిర్ అంబులెన్స్ను ప్రారంభించాలని ఏపి ప్రభుత వ్ంకు ఐసిఎటిటి ప్రతిపాదన చేసింది. ఈ మేరకు చర్చలు జరుగుతున్నట్లు వ్యవస్థాపక డైరెక్టర్లు డా రాహుల్సింగ్ సర్దార్, డా శాలిని నల్వాడ్ లు తెలిపారు. ఇంటిగ్రేటెడ్ హెలికాప్టర్ ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ ప్రారంభించడానికి సిద్ధంగా వున్నామన్నారు. ఇప్పటికే మధ్యప్రదేశ్లో ప్రభుత్వ నిధులతో నడిచే పిఎం శ్రీ ఎయిర్ అంబులెన్స్ సేవగా విజయవంతంగా పనిచేస్తోందని తెలిపారు. ఈ పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్ మోడల్కింద ప్రమాద బాధితులను ఉచితంగా ఎయిర్ లిఫ్ట్ చేస్తామన్నారు. దక్షిణ చత్తీస్ఘడ్లో ఏరో మెడికల్ రెస్క్యూ ఆపరేషన్లలోని పూర్వ అనుభవంతో ఇదే మోడల్ను ఇతర రాష్ట్రాల్లో అమలు చేయాలని లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. యుకెలో శిక్షణ పొందిన వ్యవస్థాపకులు తమ సుశిక్షుతులైన ఏరో మెడికల్ కమాండోలు ప్రమాదస్థలం లోని రోగిని రక్షించడానికి ఎయిర్ లిఫ్ట్ చేసి 30 నిముషాల్లో ఆసుపత్రికి తరలిస్తామన్నారు.

# రికార్డు టైమ్లో రాజధాని నిర్మాణాలు పూర్తి చేయండి

- రాజధాని నిర్మాణ పనుల పురోగతిపై నిర్వహించిన సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**విజయవాడ. ఆగస్టు 12 ,ప్రభాతవార్తప్రతినిధ:** రికార్డు టైమ్ లో రాజధాని అమరావతి నిర్మాణ పనులు పూర్తి కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. నిర్దేశిత గడువు కంటే ఆరు నెలల ముందే పనుల్ని పూర్తి చేసి నగర నిర్మాణం పూర్తవ్వాలని సూచించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో రాజధాని నిర్మాణ పనుల పురోగతి సహా, వివిధ సంస్థలకు చేసిన భూ కేటాయింపులు తదితర అంశాలపై ముఖ్యమంత్రి సీఆర్డీఏ, ఏడీసీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రి పి.నారాయణ, పురపాలక, సీఆర్డీఏ, ఏడీసీ అధికారులతో పాటు రాజధానిలో నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టు సంస్థలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. ప్రపంచంలో అత్యుత్తమ నివాస నగరంగా అమరావతి నిర్మాణం జరగాలని సీఎం స్పష్టం చేశారు. రాజధానిలో ఎల్పీఎస్ లే అవుట్లలో అభివృద్ధి పనుల పురోగతి సహా మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు, ఉద్యోగులు, న్యాయమూర్తుల నివాస భవనాలు, రహదారులు, డక్ట్ లు లాంటి ట్రంక్ ఇన్ఫ్రా, వరద నియంత్రణ పనులు జరుగుతున్న తీరుపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. రాజధానిలో ప్రస్తుతం ప్రస్తుతం రూ.50,552 కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిచామని 74 పనులు ప్రారంభమయ్యాయని అధికారులు సీఎంకు వివరించారు. కాంట్రాక్టు సంస్థలు ఆయా పనుల్ని పరుగులు పెట్టించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అయితే నాణ్యతలో ఎక్కడా రాజీ పడకూడదని తేల్చి చెప్పారు. రాజధానిలో చేపడుతున్న నిర్మాణ పనుల ప్రగతి ప్రజలకు కనిపించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రతీ నెలా అమరావతి పనుల పురోగతిపై సమీక్ష చేస్తానని సీఎం అన్నారు. సమయం ప్రకారం పనులు పూర్తి కాకపోతే ఎందుకు కాలేదన్న అంశంపై సదరు కాంట్రాక్టు సంస్థతో పాటు అధికారులు కూడా బాధ్యత తీసుకోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. దీంతో పాటు రియల్ టైమ్ లో పనుల పురోగతిని కూడా పర్యవేక్షిస్తామని సీఎం స్పష్టం చేశారు. ఆటో పైలట్ మోడ్ లో పనులు జరగాలని సూచించారు. రిటర్నబుల్ ప్లాట్ల విషయంలో రాజధాని రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ విషయంలో రైతుల విజ్ఞప్తులను పరిశీలించి మాస్టర్ ప్లాన్ కూడా ప్రభావితం కాకుండా ఆయా సమస్యల్ని పరిష్కరించాలని సీఎం స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన మంత్రి నారాయణ వారం రోజుల్లోగా ఈ అంశాన్ని కొలిక్కి తెస్తామని సీఎంకు వివరించారు. గత ప్రభుత్వ హయాంలో రాజధాని పనులు జరగక పోవటంతో నిర్మాణానికి తెచ్చిన ఇనుము, సామాగ్రి తుప్పు పట్టి పోయిందని కాంట్రాక్టర్లు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. నిర్మాణం కోసం సేకరించిన ఇసుక నిల్వల్ని కూడా గత పాలకులు ఎత్తుకెళ్లారని తెలిపారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ ఇసుకను భర్తీ చేయాల్సిందిగా మైనింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. రాజధాని అమరావతిలో కార్యాలయాల నిర్మాణాలు చేపట్టనున్న వివిధ సంస్థలకు వేగంగా అనుమతులు ఇవ్వాలని సీఎం దిశా నిర్దేశం చేశారు. బిట్స్ పిలానీ, ఎక్స్ ఎల్ఆర్ఐ తదితర సంస్థలకు త్వరితగతిన భూమిని కేటాయించాలని సూచించారు. అలాగే ఇప్పటి వరకూ రాజధాని ప్రాంతంలో భూములిచ్చిన 72 సంస్థలు ఏమేరకు నిర్మాణాలు చేపడుతున్నాయో నిరంతరం పర్యవేక్షించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సంస్థలకు స్థలం ఇచ్చేస్తేనే పని పూర్తి కాదని వీటికి అనుసంధానంగా పెట్టుబడులు, వెంచర్లు కూడా రావాలన్నారు. ఒక్కో ఇటుకా పేరిస్తేనే రాజధాని నిర్మాణం పూర్తి అవుతుందని సీఎం అన్నారు. రాజధాని నగరంలో పెట్టుబడులతో పాటు నగరాభివృద్ధి కూడా జరిగేలా కార్యాచరణ చేపట్టాలని సీఎం సూచించారు. పెద్ద ప్రాజెక్టులను సీబీఎన్ మాత్రమే సమర్ధంగా చేయగలుగుతారని ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి గడ్కరీ కూడా చెప్పారని.. ఈ క్రెడిబిలిటికి నష్టం కలగకుండా చూడాలన్నారు. అమరావతిలో స్పోర్ట్ సిటీ, పర్యాటక ప్రాజెక్టులు, ఎయిర్ పోర్ట్, బయోటెక్నాలజీ, విద్యాసంస్థలు, ఆస్పత్రులు ఇలా వివిధ రంగాల్లో పెట్టుబడులు రావాల్సి ఉందన్నారు.



## విద్యుత్ లేని ఊరు నుంచి వచ్చాను

# విద్యుత్ సంస్కరణలు తెచ్చాను

**విజన్ తోనే అభివృద్ధి వెలుగులు సాధ్యం**

**యంగ్ ప్రొఫెషనల్స్ ప్రభుత్వానికీ.. నాకూ బలంగా ఉండాలి..**

**స్వర్ణాంధ్ర విజన్2047 యంగ్ ప్రొఫెషనల్స్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

**విజయవాడ. ఆగస్టు 12,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యుత్ లేని ఊరు నుంచి వచ్చాను.. ఉమ్మడి రాష్ట్రంలోనే విద్యుత్ సంస్కరణలు తెచ్చానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. నిత్య విద్యార్థిగా ఉంటూ.. అభివృద్ధి గురించి నిరంతరం ఆలోచించడం వల్లే ఇది సాధ్యమైందని ముఖ్యమంత్రి వివరించారు. నియోజకవర్గాల వారీ సమగ్రాభివృద్ధిపై దృష్టి సారించిన ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి పీజీ చేసిన ఒక యంగ్ ప్రొఫెషనల్ ను నియమిచింది. స్వర్ణాంధ్ర విజన్ 2047లో భాగంగా రూపొందించిన నియోజకవర్గాల వారీ విజన్ డాక్యుమెంట్లకు అనుగుణంగా పనిచేసేందుకు నియమితులైన ఈ యంగ్ ప్రొఫెషనల్స్ కు ప్రణాళిక శాఖ వారం రోజుల పాటు శిక్షణ ఇచ్చింది. మంగళవారం సచివాలంయలోని ఐదో బ్లాకులో శిక్షణ ముగించుకున్న యంగ్ ప్రొఫెషనల్స్ తో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో యంగ్ ప్రొఫెషనల్స్ కు సీఎం దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.."నియోజకవర్గానికో యంగ్ ప్రొఫెషనల్ నియమించడం కొత్త విధానం. నేను తొలిసారి సీఎం కాగానే ప్రాధాన్యతాంశాలను గుర్తించి.. దానికి అనుగుణంగా ప్లానింగ్ చేసుకున్నాను. యంగ్ ప్రొఫెషనల్స్ కూడా వారికి కేటాయించిన నియోజకవర్గాల అభివృద్ధికి ప్రాధాన్యతాంశాలను గుర్తించాలి. స్థానికంగా ఉండే ఎమ్మెల్యే సహా మిగిలిన వారితో సంప్రదింపులు జరిపి నియోజకవర్గాల అభివృద్ధికి కచ్చితంగా ప్లానింగ్ చేసుకోవాలి. నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళికకు అనుగుణంగా పనిచేస్తే... సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుంది. ప్రజలకు ఏది మంచిదో చెప్పాలి.. సరైన విధానాలు అవలంభించకపోతే ఎలాంటి పరిణామాలు వస్తాయో ప్రజలకు యంగ్ ప్రొఫెషనల్స్ వివరించాలి. ఎక్కడెక్కడ ఏయే సమస్యలు వస్తాయనే అంశంపైనా ముందుగా అంచనాలు వేయగలగాలి. ఈ ఏడాది వర్షపాతం చాలా తక్కువగా ఉంది.. అయినా ముందు చూపుతో నీటిని సద్వినియోగం చేసుకుని రిజర్వాయర్లను నింపాం. రికార్డు సమయంలో హంద్రీనీవా కాల్వల వెడల్పు పనులు పూర్తి చేసి.. నీటిని విడుదల చేశాం. ఫలితంగా రాయలసీమ సహా అన్ని ప్రాజెక్టుల్లో నీళ్ల సమృద్ధిగా ఉన్నాయి. రాష్ట్రంలోని మొత్తం ప్రాజెక్టులకున్న కెపాసిటీలో 80 శాతం మేర నీటిని నిల్వ చేసుకోగలిగాం. దీని వల్ల భూగర్భ జలాలు పెరిగాయి." అని సీఎం చెప్పారు. ప్రతి నియోజకవర్గానికీ ఓ బలం ఉంటుంది. అభివృద్ధికి దోహదపడే సహజ వనరులు ఉంటాయి. అలాంటి వాటిని యంగ్ ప్రొఫెషనల్స్ గుర్తించి.. అధ్యయనం చేయాలి. ఆ వనరుల ద్వారా నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలి. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కావాల్సిన చర్యలన్నీ మేం చేపడుతున్నాం. రాష్ట్రంలోని రోడ్ల నిర్మాణం కోసం పెద్ద ఎత్తున ఖర్చు పెడుతున్నాం.. పాత్ హోల్స్ నిమిత్తమే రూ.1000 కోట్లు ఖర్చు పెట్టాం. జాతీయ రహదారులను పెద్ద ఎత్తున నిర్మిస్తున్నాం.. ఏపీలో రోడ్లు అమెరికా స్థాయిలో ఉంటాయని నితిన్ గడ్కరీ చూడా చెప్పారు. విద్యుత్ రంగంలో గ్రీన్ ఎనర్జీకి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాం. టెక్నాలజీని అన్ని రంగాల్లో వినియోగించుకుంటున్నాం. రాష్ట్ర సమగ్ర, సుస్థిరాభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నాం. ఇలా జరుగుతున్న అభివృద్ధి.. సంక్షేమ కార్యక్రమాలను యంగ్ ప్రొఫెషనల్స్ నిరంతరం చూసుకుంటూ ఉండాలి. యంగ్ ప్రొఫెషనల్సుకు ఇదో అద్భుతమైన అవకాశం.. మంచి అనుభవం కూడా వస్తుంది. ఇన్నాళ్లు సీఎంగా పని చేసిన నాకు ఎంత అనుభవం వచ్చిందో... మీకూ అంతే అనుభవం వస్తుంది. యంగ్ ప్రొఫెషనల్స్గా విధులు చేరాక.. ఇబ్బందులూ ఎదురవుతాయి.. ప్రజా ప్రతినిధులను అధికారులను సమన్వయం చేసుకుంటూ వెళ్లాలి.

## వేదోక్తంగా సంకటహర చతుర్థి పూజలు



**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 11, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో సంకటహర చతుర్ది పూజాదికాలు వేదోక్తంగా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన గణేశ హోమంలో ఇఓ వికె శీనా నాయక్ పాల్గొన్నారు. దేవస్థానం స్థానాచార్యులు, వైదిక కమిటీ సభ్యులు ఆగమశాస్త్ర ప్రకారం గణేశునికి అభిషేకం నిర్వహించి చూడముచ్చటగా అలంకరించారు. అనంతరం ధూప, దీప నివేదనలను సమర్పించి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.

## ప్రపంచస్థాయి ఆధునిక మ్యూజియంగా అభివృద్ధి

**- అదనపు ఇఒ వెంకయ్యచౌదరి**



**తిరుమల,ఆగస్ట్ 12ప్రభాత వార్తప్రతినిధి:** తిరుమలలోని ఎస్వీ మ్యూజియంను ప్రపంచస్థాయి ఆదునీక మ్యూజియంగా అభివృద్ధిచేయాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ల వెంకయ్యచౌదరి సూచించారు. తిరుమల ఆలయం సందర్శన అనంతరం అదే అనుభూతి భక్తులకు కలిగేలా ఇక్కడ ఆలయానికి సంబంధించిన, స్వామివారికి చెందిన అన్ని వస్తువులు ప్రదర్శన ఉండాలన్నారు. ఎస్వీ మ్యూజియం అభివృద్ధిపై మంగళవారం రాత్రి ఆయన అన్నమయ్యభవనంలో అధికారులతో కలసి సమీక్షించారు. పనులను నిర్దేశిత గడువులోపు పూర్తిచేయాలన్నారు. మ్యూజియం గైడ్స్,భద్రత, పారిశుధ్యం, ఇతర సౌకర్యాలను ఉన్నత ప్రమాణాలతో తీర్చిదిద్దాలన్నారు. ఈ సమావేశంలో ఐటి జిఎం ఫణికుమార్నాయుడు, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, చీఫ్ మ్యూజియం అధికారి సోమన్నారాయణ,పిఆర్ఒ నీలిమ తదితరులుపాల్గొన్నారు.

# రాముడు మతిస్థిమితం లేకనే వాలిని వధించాడా!

**తమిళ కవి వైరముత్తు వివాదాస్పద వ్యాఖ్యలు**

**హిందూ వ్యతిరేకి అంటూ ధ్వజమెత్తిన బిజెపి**

**చెన్నై, ఆగస్టు 12:** ప్రముఖ తమిళ కవి, సినీ గేయ రచయిత వైరముత్తు శ్రీరాముడిపై చేసిన వ్యాఖ్యలు తమిళనాడులో తీవ్ర రాజకీయ దుమారాన్ని రేపాయి. సీతాదేవితో విడిపోయిన తర్వాత శ్రీరాముడు తన మానసిక సమతుల్య తను కోల్పోయాడని ఆయన చేసిన వ్యాఖ్యలపై భారతీయ జనతా పార్టీ తీవ్రంగా స్పందించింది. చెన్నైలో కంబర్ కజగం నిర్వహించిన ఒక కార్యక్రమంలో వైరముత్తు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కంబ రామాయణంలోని ఒక కోణాన్ని వివరించారు. వాలిని శ్రీరాముడు చాటుగా దాడి చేసి చంపినప్పుడు ఎవరూ క్షమించలేదు. కానీ కవి కంబన్ మాత్రం రాముడిని క్షమించాడు. ఎందుకంటే, సీతా వియోగంతో రాముడు మతి స్థిమితం కోల్పోయాడని, అందుకే అలా ప్రవర్తించాడని కంబన్ భావించాడు. భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 84 ప్రకారం మానసిక స్థితి సరిగా లేని వ్యక్తిని శిక్షించలేమని కంబన్ ఆనాడే చెప్పకనే చెప్పాడని వైరముత్తు పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై తమిళనాడు బిజెపి అధ్యక్షుడు నాయినార్ నాగేంద్రన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైరముత్తు వ్యాఖ్యలు పూర్తిగా హిందూ వ్యతిరేకమని, హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఆయన ఆరోపించారు. లౌకికవాదం గురించి మాట్లాడే డిఎంకె పార్టీ, ఈ వ్యాఖ్యలను ఎందుకు ఖండించడం లేదని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వైరముత్తు వివాదాల్లో చిక్కుకోవడం ఇది మొదటిసారి కాదు. గతంలో ఆయన ఆండాళ్ను 'దేవదాసి'గా అభివర్ణిస్తూ చేసిన వ్యాఖ్యలు కూడా పెను దుమారం రేపాయి. తమిళనాడు రాజకీయాల్లో శ్రీరాముడిపై వివాదాస్పద వ్యాఖ్యలు కొత్తేమీ కాదు. గతంలో మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎం. కరుణానిధి సైతం రామసేతు నిర్మాణంపై స్పందిస్తూ, అంత గొప్ప బ్రిడ్జి కట్ట డానికి రాముడు ఏ ఇంజనీరింగ్ కళాశాలలో చదివాడు అని వ్యంగ్యంగా ప్రశ్నించడం చర్చకు దారితీసిన విషయం తెలిసిందే.

## సోనియా, రాహుల్గాంధీతో పిసిసి ఉపాధ్యక్షుడు అజారుద్దీన్ భేటీ

**హైదరాబాద్, ఆగస్టు 12,ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ నుంచి టికెట్ ఆశిస్తున్న "పిసిసి ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ మహమ్మద్ అజారుద్దీన్ మంగళవారం కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ, విపక్ష నేత రాహుల్గాంధీలో భేటీ అయ్యారు. ఈసందర్భం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల తీరును వివరించారు. ఈసందర్భంగా అజారుద్దీన్ మాట్లాడుతూ

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రాబోయే ఉప ఎన్నికపై ఎవరికి సందేహం అవసరం లేదని కాంగ్రెస్ అధిష్టానం టికెట్నుతనకే కేటాయిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## బడ్జెట్ స్కూళ్లకు ప్రభుత్వ సహకారం అవసరం

**హైదరాబాద్, ఆగస్టు 12 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బడ్జెట్ స్కూళ్లకు ప్రభుత్వ సహకారం అందడం లేదని బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ(బి స్మార్ట్) సంఘం రాష్ట్ర అధ్యక్షులు శేఖర్రెడ్డి, రాష్ట్ర ఉపా ధ్యక్షులు గుజ్జ సత్యం, ప్రధాన కార్యదర్శి జగ్గు మల్లారెడ్డి అన్నారు. మంగళ వారం నిజామాబాద్ జిల్లా,ఆర్మూరులో బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసో సియేషన్ ఆఫ్ తెలంగాణ సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు.

## గుండెపోటుతో హెడ్కానిస్టేబుల్ కామరాజు మృతి



**తిరుపతి,ఆగస్ట్ 12ప్రభాత వార్త:** తిరుపతి జిల్లా అలిపిరి పోలీస్ స్టేషన్ హెడ్కానిస్టేబుల్ కామరాజు గుండె పోటుతో మంగళవారం ఉదయం మృతి చెందారు. ఆయన గత కొంతకాలంగా అనా రోగ్యంతో బాధపడుతున్నాడు. ఆయన పోలీస్శాఖలో మంచి వ్యక్తిగా, సమర్ధవంతమైన విధులు నిర్వహించారు. పై అధికారుల ఆదేశాలను పాటించి విధుల్లో నిజాయితీగా వ్యవహరించారు. ఆయన మృతి పట్ల తిరుపతి ఎస్పీ హర్షవర్ధన్రాజు, ఏఎస్పీలు వెంకట్రావ్, రవిమనోహరచారి, తిరుపతి డిఎస్పీ భక్తవత్సలం, వెంకట నారాయణ(ఎస్బి),అలిపిరి సిఐ రామ్కిశోర్, స్టేషన్ సిబ్బంది తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి సానుభూతితెలిపారు. మంచి ఉద్యోగిని కోల్పోయామని కన్నీటిపర్యంతమయ్యారు. ఆయన తిరుపతి జిల్లాలో వెస్ట్, తిరుచానూరు పోలీస్స్టేషన్లలో పనిచేశారు. అలిపిరి స్టేషన్లో హెడ్కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్నారు.

## ఎయిర్పోర్టులో 13 కిలోల గంజాయి స్వాధీనం

**రంగారెడ్డి జిల్లా, ఆగస్టు 12. ప్రభాతవార్త :** డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు శంషాబాద్లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ వద్ద 13.3 కిలోల హైడ్రోపోనిక్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిర్దిష్ట నిఘా సమాచారం ఆధారంగా, డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్, హైదరాబాద్ జోనల్ యూనిట్ అధికారులు, బ్యాంకాక్ నుండి హైదరాబాద్ లోని రాజీవ్ గాంధీ అంత ర్జాతీయ విమానాశ్రయా నికి వస్తున్న ఒక భార తీయ మహిళా ప్రయాణి కురాలిని అదు పులోకి తీసుకున్నారు. ప్రయాణి కుడి చెక్ఇన్ బ్యాగేజీని క్షుణ్ణంగా తనిఖీ చేయగా, ఆ వస్తువులో ఆకుపచ్చని ముద్ద పదార్థం ఉన్న 20 ప్యాకెట్లు బయటపడ్డాయి. క్షేత్ర పరీక్షలో ఆ పదార్థం గంజాయిగా నిర్ధారించ బడిందని తెలిపారు. నిం దితుల వద్ద స్వాధీ నం చేసుకున్న పదార్థం విలు వ బహిరంగ మార్కెట్లో 713.3 కోట్ల చేస్తుందని తెలిపారు. ప్యాకేజింగ్ మెటీరియల్తో పాటు స్వాధీనం చేసుకు న్నారు. 1985 నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోపిక్ సబ్స్టాన్సెస్ చట్టంలోని నిబంధనల కింద ప్రయాణికుడిని అరెస్టు చేసి, జ్యుడీషియల్ కస్టడీకి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

## కేంద్రమంత్రి బండి సంజయ్కి మాజీమంత్రి కెటిఆర్ లీగల్ నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 12:** ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇటీవల సిట్ విచారణకు హాజరైన కేంద్ర మంత్రి బండి సంజయ్ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్పై తీవ్రస్థాయిలో ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కెటిఆర్.. బండి సంజయ్ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అయితే బండి సంజయ్ నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో ఆయనకు కెటిఆర్ లీగల్ నోటీసులు పంపించారు. ఒక ప్రజాప్రతినిధిపై ఇలా అసత్య ఆరోపణలు చేయడం ఎంత వరకు సమంజసమని అని కెటిఆర్ ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సంజయ్ అసత్యాలు మాట్లాడారని నోటీసులో పేర్కొన్నారు. కేంద్ర మంత్రిగా బాధ్యతా యుతమైన పదవిలో ఉండి.. బాధ్యతరహిత్యంగా మాట్లాడారు.

### రోటరీక్లబ్, వివేకానంద సేవాసమితి సంయుక్త ఆధ్వర్యంలో మురికిపూడి హైస్కూల్‌లో విద్యార్థులకు నగదుబహుమతులు అందచేత

చిలకలూరిపేట, ఆగస్టు12,ప్రభాతవార్త: చిలకలూరిపేట రోటరీక్లబ్, వివేకానంద సేవాసమితి సంయుక్త ఆధ్వర్యంలో మండలంలోని మురికిపూడి గ్రామంలో ఉన్న కందిమళ్ల శారదాంబ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 10వ తరగతిలో 1,2,3, ర్యాంకులు సాధించిన విద్యార్థులకు రోటరి మాజీ అధ్యక్షుడు



కాపు వెంకట్రావు సహకారంతో రూ 5వేలు, రూ 3వేలు, రూ 2వేలు నగదును అందచేశారు. 4వ ర్యాంకు వచ్చిన విద్యార్థికి రోటరి డైరెక్టర్, లక్కీరోడ్‌లైన్స్ అధినేత యండి యూసఫ్ అలీ రూ 2వేలు అందచేశారు. అదేవిధంగా 5వ ర్యాంకు, బిటెక్ చదువుతున్న విద్యార్థికి రోటరి డైరెక్టర్ కారుమంచి శివరావు, ఒక్కొక్కరికి రూ 2వేల వంతున ఆర్థిక సహాయం అందించారు. అనంతరం హైస్కూల్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులను రోటరీక్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సేవాసమితి కార్యదర్శి వివి సత్యనారాయణ, చిలకలూరిపేట రోటరీక్లబ్ అధ్యక్షులు ఉప్పుటూరి ప్రసాద్, రోటరీక్లబ్ డైరెక్టర్లు కాపు వెంకట్రావు, కారుమంచి శివరావు, తోటకూర వెంకటనారాయణ, గల్లా సాంబశివరావు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు దేవరకొండ ధనలక్ష్మీ, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### బిజెపి ఆధ్వర్యంలో పట్టణంలో తిరంగా ర్యాలీ

చిలకలూరిపేటటౌన్,ఆగస్టు12,ప్రభాతవార్త: బిజెపి పట్టణశాఖ ఆధ్వర్యంలో మంగళవారం బిజెపి రాష్ట్ర,జిల్లా అధ్యక్షుల ఆదేశాల మేరకు ఆగస్టు15 వారోత్సవాల్లో భాగంగా హర్‌ఘర్ తిరంగా అభియాన్ యాత్రను నిర్వహించారు. ఈ యాత్రను పట్టణంలోని ఆర్‌విఎస్ హైస్కూల్‌నుంచి ప్రారంభించి చౌత్రాసెంటర్, అంజనేయస్వామి దేవాలయం మీదుగా సుభాస్ చంద్రబోస్ విగ్రహం




వద్దకు వచ్చి సుభాస్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఈ యాత్రను నరసరావుపేట సెంటర్ వరకు కొనసాగించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కె పవన్‌కుమార్ గాంధీ, ఎస్ పోలయ్య, ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ అధ్యక్షులు పోట్లు పూర్ణచంద్రరావు, జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల శివనాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి గట్లా హేమకుమార్, నియోజకవర్గ మాజీ కన్వీనర్ టి జయరామిరెడ్డి, బిజెపి నాయకులు తూబాటి రాజ్యలక్ష్మీ, నెల్లూరి రంజిత్, కస్తూరి వెంకటేశ్వర్లు, ఆదిమూలం గురుస్వామి, పి మహేష్, కోటిరెడ్డి, వరకూటి నాగేశ్వరరావు, మామిడ్ల శ్రీనివాసరావు, ఉప్పాల భాస్కరరావు, పి బ్రహ్మానందం, డి పుల్లయ్య, ఆర్ రామకృష్ణ, మల్ల కోటి, అచ్చుకోల మురళి, యం ఫణికుమార్, రాము, సుధాకర్, సీతారామాంజనేయులు, శరత్, రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

### తాతపూడి,బొప్పూడి గ్రామాలలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

చిలకలూరిపేట,ఆగస్టు12,ప్రభాతవార్త: మండలంలోని తాతపూడి, బొప్పూడి గ్రామాలలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ అధికారిణి సిహెచ్ సరిత మాట్లాడుతూ రైతులందరూ తమ పొలంలో వేసుకున్న ప్రతి ఒక్క పైరును పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు. భూమి ఉన్న గ్రామంలోని



రైతుసేవా కేంద్రమునందు తమ యొక్క ఆధార్ మరియు పట్టాదార్ పాస్‌బుక్ తీసుకువెళ్లి అందచేయాలన్నారు. ఈ క్రాప్ నమోదుకింద తమ పంటను నమోదు చేయించుకుంటే ప్రభుత్వం వారు ఇచ్చే ఏ పంటకైనా అర్హులవుతారని ఆమె తెలిపారు. కౌలు రైతులందరూ కూడా గుర్తింపు కార్డులను పొందాలని వివరించారు. అనంతరం ప్రతి పైరును పరిశీలించి ప్రస్తుతం రసం పీల్చే పురుగులు ఆశించే అవకాశం ఉందని, నష్టపరిమితి స్థాయిని బట్టి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్ ప్రవీణ్, బొప్పూడి, తాతపూడి రైతు సేవాకేంద్ర సిబ్బంది, ఆయా గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

### గ్రామాభివృద్ధికి ప్రజలు-అధికారులు సమన్వయంతో నడవాలి
#### -జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వి.జ్యోతిబసు

పొన్నూరు, ఆగస్టు 12,ప్రభాతవార్త: గ్రామాభివృద్ధికి, మౌళిక వసతుల కల్పనకు అధికారులు-ప్రజలు సమన్వయంతో ముందుకు నడవాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వి.జ్యోతిబసు అన్నారు. చేబ్రోలు మండల పరిధిలోని మంచాల గ్రామంలో మంగళవారం ఆయన పర్యటించారు. రక్షిత మంచినీరు సక్రమంగా అందుతుందా..?లేదా..? అనే విషయాలను ప్రజలు అడిగి తెలుసుకున్నారు. మంచినీటి శాంపిల్‌ను తీసి నాణ్యతను పరిశీలించారు. అనంతరం గ్రామంలో తిరిగి ఇంటింటికి చెత్త సేకరణకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ ఇంటిలో



నుంచి వచ్చే చెత్తాచెదారాలను తడి,పొడి,హానికర చెత్తగా వేర్వేరుగా అందించాలన్నారు. గ్రామాల్లో అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యవంతంగా పనిచేయాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ సమర్థతను తెలుసుకునేందుకు ప్రభుత్వం ఐవిఆర్ కాల్ ద్వారా నేరుగా ప్రజల నుండి సమాచారాన్ని సేకరిస్తున్నారన్నారు. ఏ అధికారికైనా, సిబ్బంది పైనైనా ఫిర్యాదులు అందితే చర్యలు తప్పవని హెచ్చరించారు. సచివాలయ సిబ్బంది మొత్తం ఇక నుంచి శానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ద పెట్టాలన్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న తరుణంలో ఎలాంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షపునీరు నిల్వ లేకుండా, దోమల వ్యాప్తి జరగకుండా మరింత జాగ్రత్తగా ఉండాలన్నారు. మండలస్థాయి అధికారులు గ్రామాలపై ప్రత్యేక నిఘా పెట్టి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చూడాలని ఆదేశించారు. ముఖ్యకార్యనిర్వహణాధికారి వెంట ఎంపిడిఓ ఎం.రవికుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఈ పి.శ్రీనివాసరావు, ఎంపీఓఎస్‌విఎం జి.ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి వెంకట సుబ్రహ్మణ్యం, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఈదా దివ్య, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్‌గా బుచ్చి రాంప్రసాద్

పొన్నూరు, ఆగస్టు 12,ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్‌గా కె.బుచ్చి రాంప్రసాద్‌ను ప్రభుత్వం నియమించింది. గుంటూరు వెస్ట్‌కు చెందిన రాంప్రసాద్ మొదటి నుంచి టిడిపి నాయకుడిగా పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. దీంతో పార్టీ రాంప్రసాద్‌కు సముచితస్థానాన్ని కల్పించింది. దీంతో బుచ్చి రాంప్రసాద్‌కు బ్రాహ్మణ మహాసభ తరఫున పలువురు అభినందనలు తెలిపారు. బ్రాహ్మణ మహాసభ పూర్వాధ్యక్షుడు పులిపాక వెంకట సత్యసాయి వరప్రసాద్ మాట్లాడుతూ బుచ్చి



రాంప్రసాద్ నేతృత్వంలో బ్రాహ్మణ కార్పోరేషన్ పేద బ్రాహ్మణుల అభ్యున్నతికి తోడ్పాటునందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో మాదిరిగానే బ్రాహ్మణ కార్పోరేషన్ ద్వారా పేద బ్రాహ్మణుల అభ్యున్నతికి, అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ మహాసభ నాయకులు గణపవరపు రామశాస్త్రి, ఎఆర్‌కెఎస్ సాయి, మునిపల్లె మురళి, దేశరాజు శ్రీనివాసరావు, దేశరాజు బాలగంగాధరతిలక్, కొలను మంగనాథరావు, మునిపల్లె విశాల్‌ప్రసాద్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## దేవాలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలు
### -బిఆర్ఎస్ పార్టీ నాయకులు జిన్నారం విఠల్‌రెడ్డి

పొన్నూరు, ఆగస్టు 12,ప్రభాతవార్త: దేవాలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలని తెలంగాణా రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు జిన్నారం విఠల్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని శ్రీ సహస్రలింగేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ వీరాంజనేయస్వామివారిని మంగళవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం అర్చకస్వాములు విఠల్‌రెడ్డి పేరున అష్టోత్తరపూజ, సహస్రనామార్చన తదితర పూజాధి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విఠల్‌రెడ్డి మాట్లాడుతూ మాది తెలంగాణా రాష్ట్రం అయినప్పటికీ ప్రతి ఏటా స్వర్ణపురి పట్టణానికి వచ్చి శ్రీ వీరాంజనేయస్వామివారి ఆశీస్సులు అందుకొంటానన్నారు. అత్యంత మహిమాన్వితమైన, కోరిన కోర్కెలు తీర్చే వీరాంజనేయస్వామిగా తాను నమ్ముతున్నానన్నారు. ప్రతి ఒక్కరూ ప్రశాంతతకు నిలయమైన దేవాలయాలకు వెళతారని, అలాంటి పవిత్రా స్థలాలలో ప్రశాంత కల్పించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు. శ్రీ వీరాంజనేయస్వామివారి దేవాలయంలో తనకు ఎంతో ప్రశాంతత లభిస్తుందన్నారు. స్వామివారిని దర్శించుకుంటే తనలో ఉన్నటువంటి ఎలాంటి భారమైనా క్షణాల్లో తగ్గిపోయినట్లుగా తనకు అనిపిస్తుందన్నారు. శ్రీ వీరాంజనేయస్వామివారిని దర్శించుకొని, ఆశీస్సులు అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. దేవాలయంలో ప్రశాంతమైన వాతావరణం నెలకొందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి రోజు కొద్ది సమయాన్ని ఆధ్యాత్మిక చింతనలో గడపాలని సూచించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలోని దశావతారాలు, గరుత్మంతస్వామివారు, శ్రీ స్వర్ణ వేంకటేశ్వరస్వామి దేవాలయం, సహస్రలింగాలు, పార్వతీ అమ్మవారు తదితర దేవాలయాలను దర్శించకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా అతిపురాతనమైన, వేల సంవత్సరాల చరిత్ర కలిగి శ్రీ సుందరవల్లీ రాజ్యలక్ష్మీ సమేత సాక్షి భావనారాయణస్వామివారి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలున్నారు.



## రామనామస్మరణతో మార్మోగిన నేతాజీనగర్

పొన్నూరు, ఆగస్టు 12,ప్రభాతవార్త: జై శ్రీరామ్....జైజై శ్రీరామ్....హరే రామ...హరే రామ...హరే కృష్ణ....హరే కృష్ణ..అనే భక్తుల నినాదాలతో పట్టణంలోని నేతాజీనగర్ ప్రాంగణం మార్మోగిపోయింది. నగర్‌లో వేంచేసియున్న శ్రీ కోదండ రామాలయంలో మంగళవారం శ్రావణ మాసం మంగళవారాన్ని పురస్కరించుకొని 108సార్లు హనుమాన్ చాలీసా పారాయణం జరిగింది. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయం కమిటి కార్యదర్శి పోతన శ్రీనివాసరావు మాట్లాడుతూ హనుమాన్ చాలీసా పారాయణ చేయడం ద్వారా భక్తి, జ్ఞానం, ధైర్యాన్ని



పెంపొందించుకోవచ్చన్నారు. హనుమంతుని అనుగ్రహాన్ని పొందేందుకు, జీవితంలోని కష్టాలను అధిగమించడానికి హనుమాన్‌చాలీసా ఎంతో తోడ్పడుతుందన్నారు. హనుమాన్ చాలీసా అనేది హిందూ మతంలో ఒక ముఖ్యమైన స్తోత్రమని చెప్పారు. దీనిని తులసీదాస్ రచించారన్నారు. దీనిని పారాయణ చేయడం ద్వారా అనేక ప్రయోజనాలున్నాయని భక్తులు విశ్వసిస్తారన్నారు. హనుమంతునిపై భక్తిని పెంచుకోవడానికి, ఆయన అనుగ్రహాన్ని పొందేందుకు పారాయణ చేస్తారని చెప్పారు. మన దేవాలయంలో హనుమాన్ చాలీసా పారాయణ ఉద్దేశం లోక కళ్యాణార్థం, లోకమంతా సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలు పుష్కలంగా పండాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు కలగాలన్నదే ముఖ్య ఉద్దేశంగా హనుమాన్ చాలీసాపారాయణ చేయడం జరిగిందన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద గోష్ఠి నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పోతన శ్రీనివాసరావు నేతృత్వంలో కమిటి సభ్యులు, మహిళా భక్తులు ఏర్పాట్లు చేశారు.

### అన్నీ చర్చిల దగ్గర జాతీయ జెండాలు ఎగురవేయాలి
#### -ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రైస్తవ సమాజ నాయకుడు జోసెఫ్ మోసిగంటి

పొన్నూరు, ఆగస్టు 12,ప్రభాతవార్త: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని అన్నీ చర్చిల దగ్గర జాతీయ జెండాలను ఎగురవేసి జాతీయ వందనం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రైస్తవ సమాజ



నాయకుడు, ప్రొఫెసర్ జెసెఫ్ మోసిగంటి పిలుపునిచ్చారు. ఆగస్టు 15 సందర్భంగా అన్నీ చర్చిల వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలన్నారు. ఏసుప్రభువుని విశ్వసించేవారంతా వారివారి గృహాల వద్ద జాతీయ జెండాలోని మూడు రంగులు భారతదేశంలోని యూనిటీ ఇన్ డైవర్సిటీ, మత సామరస్యాన్ని చూపిస్తున్నట్లుగా ఉందన్నారు. జాతీయ జెండాలోని కాషాయ రంగు హైందవత్వమును, ఆకుపచ్చ ముస్లీం సమాజాన్ని, మహాత్మాగాంధీజీ సూచన మేరకు క్రైస్తవులు, ఇతర మతాలవారికి గుర్తుగా తెలుపు రంగుని జాతీయ జెండాలో ఉంచాలని కోరగా, గాంధీ సూచనల మేరకు మన ఆంధ్ర రాష్ట్రానికి చెందిన స్వతంత్ర సమరయోధుడు పింగళి వెంకయ్య జాతీయ పతాకాన్ని రూపకల్పన చేశారన్నారు. సాధారణంగా ఆగస్టు 15న దేశం కోసం, రాష్ట్రాల కోసం, నాయకుల కోసం, అధికారుల కోసం, ప్రజల కోసం క్రైస్తవ సమాజం ప్రార్థన చేస్తారన్నారు. ప్రార్థన చేయబోయే ముందు కొంత మంది చర్చి వద్ద జాతీయ జెండా ఎగురవేస్తారన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్న చర్చిల దగ్గర జాతీయ జెండా ఎగురవేసి ఎమ్మెల్యేలను గానీ, ఇతర నాయకులను గానీ పిలిచి సన్మానించి, క్రైస్తవ సమాజం యొక్క సమస్యలను కూడా నాయకుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి ముందుకు సాగాలన్నారు.

## జగ్గయ్యపేటలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యాచరణ

జగ్గయ్యపేట, ఆగస్టు 12, ప్రభాతవార్త : జగ్గయ్యపేట ప్రాంతంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని బూచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది వైద్యాధికారి డాక్టర్ నోముల అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఒకటి నుండి 19 సంవత్సరాల వయసుగల బాలలకు ఆల్‌బెండజోల్ మాత్రలను స్వయంగా వేయిస్తున్నామని, ఆశాలు, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు,



సూపర్‌వైజర్లు, డాక్టర్లు, మిడ్‌డే మీల్స్ సిబ్బంది, టీచర్ల సహకారంతో మొత్తం 11,237 మంది బాలలను గుర్తించి వారిలో 11,010 మందికి మంగళవారం నులిపురుగుల నివారణ మాత్రలు మింగించినట్లు వివరించారు. 12 జెడ్‌పి హైస్కూళ్ళు, 38 ఎంపిపి స్కూళ్ళు, 87 ఏడబ్ల్యూడబ్ల్యూ, 13 ప్రైవేట్ స్కూళ్ళలో ఈకార్యక్రమం నిర్వహించినట్లు వెల్లడించారు. సూపర్‌వైజర్లు నాగలక్ష్మి, రమేష్, వెంకట్రావు, అలివేలమ్మ, నాగేశ్వరమ్మ, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశాలు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీలకు భాగస్వాములైన కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు. నూరు శాతం ప్రోగ్రామ్‌ను పూర్తిచేస్తున్నట్లు తెలిపారు.

## భారీగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

పొన్నూరు, ఆగస్టు 12,ప్రభాతవార్త: పేద ప్రజలకు చేయూతనివ్వడమే కూటమి ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. చేబ్రోలు, పొన్నూరు మండలాల్లో మంగళవారం పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్రకుమార్ మాట్లాడుతూ పేద ప్రజలకు కార్పొరేట్ తరహాలో వైద్య సేవలు అందించేందుకు ముఖ్యమంత్రి



సహాయనిధి నుంచి పెద్ద ఎత్తున నిధులను మంజూరు చేసి ఖర్చు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎంతో మంది మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలను పొందారన్నారు. పేదలు సంపూర్ణమైన ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వ వైద్యశాలలను ఒక పక్క బాగుచేయిస్తూ, మరోపక్క కార్పొరేట్ తరహావైద్య సేవలు పొందినవారిని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేస్తున్నారన్నారు. చేబ్రోలు మండలంలో వివిధ గ్రామాలకు చెందిన 17మంది లబ్ధిదారులకు రూ.20,16,931 చెక్కులను అందజేశారు. పొన్నూరు పట్టణంలో మలిశెట్టి స్నేహశ్రీకి రూ.30వేలు, పెద్ది దమయంతికి రూ.34వేలు, దేగల భూపాలరెడ్డికి రూ.1,20,583, షేక్ నాగూర్ బాషాకు రూ.60వేలు, రావి రమాదేవికి రూ.46,395, ముద్రబోయిన శ్రీనివాసరావుకు రూ.45,895, మంచాల నాగేశ్వరరావుకు రూ.84,928, ఘంటశాల పార్వతి నందనంకు రూ.43,584, వల్లూరు తరుణ్‌తేజకు రూ.37,406, అడిగోపుల రామకోటయ్యకు రూ.56,200లు, షేక్ కల్దిముద్దీన్‌కు రూ.37,836, షేక్ షాకీర్నీసాకి రూ.24,746, వెలనాటి భాగ్యలక్ష్మికి రూ.32వేలు అందజేశారు. ఆలూరు గ్రామానికి చెందిన పోకల లావణ్యకు రూ.1,9,435, ఆరమండ గ్రామానికి చెందిన మలిశెట్టి తేజస్వినికి రూ.87,226, చింతలపూడి గ్రామానికి చెందిన నాల రమణకు రూ.25,166, పెద ఇటికంపాడు గ్రామానికి చెందిన షేక్ జనీతా ర్మిజ్‌కు రూ.57,892, జూపూడి గ్రామానికి చెందిన భరత్‌కుమార్‌కు రూ.1,02,019, కసుకర్రు గ్రామానికి చెందిన మేడిశెట్టి రష్ణక్ కు రూ.32,946, కట్టెంపూడి గ్రామానికి చెందిన గుంటూరు బిందు మాధవిలతకు రూ.10,196, మాచవరం గ్రామానికి చెందిన ఇరుపాణి లక్ష్మిసత్య కార్తికేయకు రూ.20వేలు, మామిళ్ళపల్లి గ్రామానికి చెందిన పల్లపోతుల పేరయ్యకు రూ.44,082, మన్నవ గ్రామానికి చెందిన గొల్ల జకరయ్యకు రూ.22,129, అన్నవరపు వెంకట్రావుకు రూ.48,795, నండూరు గ్రామానికి చెందిన సంకటి గిరీష్‌కు రూ.27,913, పెదపాలెంకు చెందిన నూతలపాటి సతామహాలక్ష్మికి రూ.99,782, వెల్లలూరు గ్రామానికి చెందిన గనిపిశెట్టి ఉదయలక్ష్మికి రూ.40వేలు, సూదా రుద్రనేష్‌కు రూ.1,29,092, సూదా శిరీషకు రూ.32,255, వణుకూరు ధనలక్ష్మికి రూ.45,350 అందజేశారు. ఈ కార్యక్రమంలో మైలా వెంకటరామరాజు, పఠాన్ పిరోజ్‌ఖాన్, అహమ్మద్‌ఖాన్, బండ్లమూడి బాబూరావు, మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, షేక్ బాజిసాహెబ్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఆర్టీసి ఉద్యోగుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి
### -రీజినల్ కార్యదర్శి ఎంఎస్ రెడ్డి

పొన్నూరు, ఆగస్టు 12,ప్రభాతవార్త: ప్రభుత్వ, ఆర్టీసి సంస్థ పరంగా ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ రీజినల్ కార్యదర్శి ఎంఎస్ రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక ఆర్టీసి డిపో వద్ద సమస్యల పరిష్కారం కోరుతూ రెండు రోజులపాటు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్ రెడ్డి మాట్లాడుతూ తక్షణమే పిఆర్సీ కమిషన్ ఏర్పాటు చేయడం, వేతన సవరణ అయిపోయి ఇప్పటికే రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వెంటనే ఐఆర్ ప్రకటించాలన్నారు.




గవర్నర్‌పేట-2 డిపోకు చెందిన 4.15ఎకరాల అతి విలువైన స్థలాన్ని లులు సంస్థకు బదలాయిస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ డిపో తరలించడము ఆపాలన్నారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డిఏలను ఇవ్వాలన్నారు. సుమారు 8వేలు ఖాలీలను తక్షణమే డైరెక్టు రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేయాలన్నారు. గత నాలుగేళ్ళుగా నిలిచిపోయి ప్రమోషన్స్‌ను తక్షణమే ఇవ్వాలన్నారు. గ్యారేజి ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఎలక్ట్రిక్ బస్సులను స్వయంగా ప్రభుత్వం ద్వారాకా నీ సంస్థ ద్వారా కానీ కొనుగోలు చేయాలన్నారు. ఇంకా ఇలాంటి అనేక డిమాండ్లను తక్షణమే నెరవేర్చవిధంగా కూటమి ప్రభుత్వం ఆలోచన చేయాలన్నారు.

## రెడ్డి సామాజిక వర్గం అధ్యక్షురాలిగా పద్మలీల

పొన్నూరు, ఆగస్టు 12,ప్రభాతవార్త: రెడ్డి సామాజిక వర్గం మహిళా అధ్యక్షురాలిగా పొన్నూరు మండల పరిషత్ అధ్యక్షురాలు(ఎంపిపి) భవనం పద్మలీల నియామకం జరిగింది. రెడ్డి సామాజిక వర్గం డెవలప్‌మెంట్ సొసైటీ పొన్నూరు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలుగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పద్మలీల మాట్లాడుతూ సొసైటీ నియమావళి ప్రకారం సొసైటీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. రెడ్డి సంఘాల అభ్యున్నతికి, ఐక్యతకు తనవంతు కృషి చేస్తానన్నారు. రెడ్డి సమస్యల పరిష్కారానికి తనవంతు బాధ్యతగా మెలుగుతానన్నారు. తనను పొన్నూరు అధ్యక్షురాలిగా నియమించిన రెడ్డి కమ్యూనిటీ



డెవలప్‌మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రపురెడ్డి సురేందర్‌రెడ్డి, కోశాధికారి గుడ్డేటి శివనాగిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పద్మలీల నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

జగ్గయ్యపేట, ఆగస్టు 12, ప్రభాతవార్త : చేనేత కార్మికులకు కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటున్న నేపథ్యంలో మంగళవారం పట్టణంలోని శ్రీమార్కండేశ్వరస్వామి వారి దేవాలయ వీధిలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సిఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కౌన్సిలర్లు, చేనేత కార్మికులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ కూటమి డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఎన్నికల హామీలను ప్రతి ఒక్కటీ నెరవేరుస్తుందని, రాష్ట్రంలో 97 వేల మంది చేనేత కార్మికులకు అవసరమైన వస్తువులు, ఉచిత విద్యుత్, మగ్గాలు, నూలు అందిస్తుందన్నారు. టెక్స్‌టైల్స్ ప్రాజెక్టు ప్రారంభించి చేనేత జౌళి పరిశ్రమలకు ప్రాణం పోయటం జరిగిందన్నారు. చేనేత ముద్ర కింద లోన్లు డ్వాక్రా మహిళలకు రుణాలు ఇవ్వటం ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. 50 ఏండ్ల వయసుగల చేనేత కార్మికులకు మొట్టమొదటగా అభివృద్ధి పథకాలు అందించిన ఘనత సిఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. కాగా కార్యక్రమంలో చైర్మన్ రాఘవేంద్రతోపాటు కౌన్సిలర్లు సంగెపు బుజ్జిబాబు, మాజీ యార్డు డైరెక్టర్ పున్నా ఉపేంద్ర, పొట్టాబత్తిన గంగాధర్, కర్నాటి రమేష్, భారత లక్ష్మీ నారాయణ, యాపిల్ శ్రీను,రెబ్బ శ్రీను, సంగెపు వెంకన్న, షేక్ మదార్ తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధి పథంలో జగ్గయ్యపేట

స్వప్నాల నుండి సాకారం-అభివృద్ధి పథంలో జగ్గయ్యపేట అనే రీతిలో పట్టణంలో నిర్మాణాత్మక పనులు జరుగుతున్నట్లు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అన్నారు. స్థానిక 7వ వార్డులో రూ.7 లక్షల నిధులతో చేపడుతున్న రోడ్ పనులకు మంగళవారం చైర్మన్ రాఘవేంద్రతో కలిసిఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పూసాల సీతారావమ్మ, పలువురు కౌన్సిలర్లు, వార్డు ప్రజలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. స్వప్నాల నుండి అభివృద్ధిపథంలో జగ్గయ్యపేట నడుస్తుందని ఎమ్మెల్యే రాజగోపాల్ పునరుద్ఘాటించారు.

### కూలింగ్ ఫ్యాన్‌తో ఏకైక స్మార్ట్‌ఫోన్ ఒప్పో

విజయవాడ, ఆగస్టు 12, ప్రభాతవార్త : ఒప్పో ఇండియా ఒప్పో కె13 టర్బో సిరీస్ 5జీ ఆవిష్కరణలో ఒప్పో కె13 టర్బో ప్రో 5జి, కె13 టర్బో 5జి ఉన్నాయి. భారతదేశంలో అంతర్నిర్మిత కూలింగ్ ఫ్యాన్‌ను కలిగి వున్న మొట్టమొదటి స్మార్ట్‌ఫోన్ థర్మల్ నిర్వాహణలో కొత్త బెంచ్‌మార్క్‌ను నెలకొల్పాయి.

# టి20లో హ్యాట్రిక్ బౌలర్లు

## లిస్టులో ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, శ్రీలంక.. టీమిండియాకు నో హ్యాట్రిక్ రికార్డు











**న్యూఢిల్లీ:** టీ20 క్రికెట్ అంటేనే ఫాస్ట్ బ్యాటింగ్, ఫోర్లు, సిక్సర్లు. కానీ ఒక బౌలర్ వరుసగా మూడు బంతుల్లో మూడు వికెట్లు తీసినప్పుడు మ్యాచ్ మలుపు తిరుగుతుంది. అటువంటి అంతర్జాతీయ క్రికెట్‌లో హ్యాట్రిక్ సాధించడం చాలా కష్టం. అయితే, ఒక బౌలర్ వరుసగా మూడు బంతుల్లో మూడు వికెట్లు తీసి హ్యాట్రిక్ సాధించినప్పుడు, మ్యాచ్‌లో ఉత్కంఠ పతాక స్థాయికి చేరుకుంటుంది.

కొందరు బౌలర్లు ఇటువంటి అరుదైన ఘనత సాధించి చరిత్రలో తమ పేరును లిఖించుకున్నారు. ఈ అద్భుతమైన విక్టరీని సాధించి చరిత్ర సృష్టించిన టాప్ బౌలర్లు ఉన్నారు. టీ20 క్రికెట్‌లో ఒకే ఓవర్‌లో మూడు వికెట్లు తీసి జట్టుకు విజయాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించిన ఐదుగురు దిగ్గజ బౌలర్లలో ఆస్ట్రేలియాకు చెందిన బ్రెట్ లీ ఒకడు. 2007లో బంగ్లాదేశ్‌పై తొలి టీ20 హ్యాట్రిక్ సాధించారు. అతని బౌలింగ్ వేగానికి బంగ్లాదేశ్ బ్యాట్స్‌మెన్ తలవంచక తప్పలేదు. ఈ రికార్డు ఇప్పటికీ బ్రెట్ లీ పేరు మీదే ఉంది.

అలాగే, 2009లో న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ జాకబ్ ఓరమ్, శ్రీలంకపై అద్భుతాన్ని సాధించాడు. అతని కచ్చితమైన యార్కర్లు, నియంత్రిత బౌలింగ్‌తో శ్రీలంక బ్యాట్స్‌మెన్‌లను వెనువెంటనే పెవిలియన్‌కు పంపించారు. ఈ జాబితాలో మరో న్యూజిలాండ్ బౌలర్ టిమ్ సౌథీ కూడా ఉన్నారు. అతను 2010-11లో పాకిస్తాన్‌పై హ్యాట్రిక్ సాధించాడు. ఫామ్‌లో ఉన్న యూనిస్ ఖాన్, మహమ్మద్ హఫీజ్, ఉమర్ అక్మల్ వంటి కీలక బ్యాట్స్‌మెన్‌లను అవుట్ చేసి పాకిస్తాన్‌ను కష్టాల్లోకి నెట్టాడు. శ్రీలంకకు చెందిన తిసారా పెరెరా, 2015-16లో భారత్‌పై హ్యాట్రిక్ సాధించారు. ఒకే ఓవర్‌లో హార్దిక్ పాండ్యా, సురేశ్ రైనా, యువరాజ్ సింగ్ వంటి దిగ్గజాలను అవుట్ చేయడం అతని కెరీర్‌లో చిరస్మరణీయమైన ఘట్టం. ఈ జాబితాలో చివరిగా, లసిత్ మలింగ ఉన్నాడు. తన అరుదైన బౌలింగ్ శైలి, యార్కర్లతో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన లసిత్ మలింగ, 2016-17లో బంగ్లాదేశ్‌పై హ్యాట్రిక్ సాధించారు. ఆ తర్వాత మరో వికెట్ తీసి వరుసగా నాలుగు బంతుల్లో నాలుగు వికెట్లు సాధించి చరిత్ర సృష్టించారు.

ఇక, ఎక్కువమందిఆటగాళ్లు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, శ్రీలంక జట్ల నుంచి ఒక్కో బౌలర్ ఉన్నారు. ఈ విధంగా ఈ మూడు దేశాలు సమానంగా ఉన్నాయి. భారతబౌలర్లకు ఇప్పటి వరకు టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో హ్యాట్రిక్ రికార్డు లేదు.

# వరల్డ్ గేమ్స్‌లో క్వార్టర్ ఫైనల్స్‌కు సౌరవ్, శివం

**న్యూఢిల్లీ:** వరల్డ్ గేమ్స్-2025లో భారత్ క్యూయిస్టులు సౌరవ్ కొఠారి, శివం అరోరా క్వార్టర్ ఫైనల్స్ కు చేరుకోగా, కమల్ చావ్లా, నటాషా చేతన్ ఎలిమినేట్ అయ్యారు. ప్రపంచ క్రీడల్లో తీవ్రమైన పోటీ నెలకొన్న మంగళవారం భారత క్యూయిస్టులు సౌరవ్ కొఠారి, శివం అరోరా తమ తమ విభాగాల్లో క్వార్టర్ ఫైనల్స్‌లో తమ స్థానాలను కైవసం చేసుకున్నారు. అయితే, వారి సహచర కమల్ చావ్లా, నటాషా చేతన్ ఓటమితో నిష్క్రమించారు. ఉత్కంఠభరితంగా సాగిన స్నూకర్ ప్రిలిమినరీ గ్రూప్ మ్యాచ్‌లో చివరి బ్లాక్ వరకు, సౌరవ్ కొఠారి, గ్రేట్ బ్రిటన్‌కు చెందిన డారిల్ హిల్ చేతిలో 1-2 తేడాతో ఓడిపోయినప్పటికీ, చివరి ఎనిమిది స్థానాలకు చేరుకున్నాడు. హిల్, జాక్ కాస్కర్‌లతో జరిగిన త్రీవే టైలో అత్యుత్తమ ఫ్రేమ్ యావరేజ్ (+1) ఫలితంగా కొఠారి పురోగతి సాధించాడు. గతంలో కొఠారి చేతిలో ఓడిపోయిన కాస్కర్, హిల్‌ను 2-0 తేడాతో ఓడించి గ్రూప్‌లో రెండవ స్థానంలో నిలిచాడు. హేబాల్‌లో కామన్వెల్త్ ఛాంపియన్‌షిప్ రజత పతక విజేత శివమ్ అరోరా తన ప్రీక్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో స్వీడన్‌కు చెందిన కెవిన్ జరేకానిని 5-1 తేడాతో ఓడించి ఆధిపత్య ప్రదర్శన ఇచ్చాడు. మహిళల 6రెడ్ స్నూకర్‌లో మరో ఇద్దరు భారత క్యూయిస్టులు కమల్ చావ్లా, నటాషా చేతన్ ముందుకు సాగలేకపోయారు.

## మహిళల ర్యాంకింగ్స్‌లో

# రెండో స్థానానికి దీప్తి

**న్యూఢిల్లీ:** ఐసీసీ మహిళల టీ20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో భారత స్టార్ బౌలర్ దీప్తి శర్మ రెండో స్థానానికి చేరుకోగా, బ్యాట్స్‌మెన్‌లో ఓపెనర్ స్మృతి మంధాన రెండో స్థానానికి పడిపోయింది. పాకిస్థాన్‌కు చెందిన సాదియా ఇక్బాల్‌తో కలిసి ఆ స్థానాన్ని పంచుకున్న దీప్తి 732 రేటింగ్‌తో 2వ స్థానానికి ఎగబాకింది.




ఆస్ట్రేలియాకు చెందినఅన్నాబెల్ సదర్లాండ్ కంటే నాలుగు పాయింట్లు వెనుకబడి. తొలిసారి టీ20 బౌలర్‌గా నంబర్ 1గా నిలిచింది. పాకిస్తాన్ మహిళలు 1-2 తేడాతో ఓడిపోయిన ఐర్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో కేవలం మూడు వికెట్లు మాత్రమే తీసిన తర్వాత ఇక్బాల్ రేటింగ్ పాయింట్లు కోల్పోయి అగ్రస్థానాన్ని వదులుకుంది. మార్చిలో న్యూజిలాండ్‌పై నాలుగు వికెట్లు తీసిన తర్వాత సదర్లాండ్ ఈ చిన్న ఫార్మాట్‌లో ఆడలేదు, కానీ ఆమె రేటింగ్ పాయింట్లు (736) మారలేదు. దీప్తి 387 రేటింగ్ పాయింట్లతో ఆల్‌రౌండర్ జాబితాలో వెస్టిండీస్‌కు చెందిన హేలీ మాథ్యూస్ (505), న్యూజిలాండ్‌కు చెందిన అమేలియా కెర్ (434) తర్వాత మూడవ స్థానంలో నిలిచింది. స్టైలిష్ సౌత్‌పా స్మృతి మంధాన 728 రేటింగ్ పాయింట్లతో రెండవ స్థానానికి పడిపోయింది. ఇంగ్లాండ్‌కు చెందిన నాట్ స్కీవర్‌బ్రంట్ (731) తర్వాత భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 10 స్థానాలు ఎగబాకి టాప్ 10లో నిలిచింది. ఆమె ప్రస్తుతం 11వ స్థానంలో ఉంది. ఐర్లాండ్ ఆల్ రౌండర్ ఓర్లా ప్రెండర్‌గాస్ట్ 19వ స్థానానికి చేరుకుంది.



# సబలెంకాకు సిన్సినాటి టైటిల్

## ఎమ్మా రాడుకానుపై మారథాన్ విజయం

**న్యూఢిల్లీ:** ఎమ్మా రాడుకానుపై 7-6 (3), 4-6, 7-6 (5) తేడాతో మారథాన్ విజయం సాధించిన అరినా సబలెంకా సిన్సినాటి టైటిల్‌ను కాపాడుకుంది. మంగళవారం దాదాపు మూడు గంటల తొమ్మిది నిమిషాలు పాటు జరిగిన ఈ మ్యాచ్ సబలెంకా కెరీర్‌లో నాల్గవ అతి ఎక్కువ సమయం కలిగినదిగా నమోదైంది. రాడుకాను వరుసగా ఎనిమిది పాయింట్లు గెలుచుకోవడం ద్వారా మ్యాచ్‌ను ప్రారంభించి డబుల్ ఫాల్ట్ అయింది. వరుసగా నాలుగు గేమ్‌లను కోల్పోయిన తర్వాత, రాడుకాను సర్వీస్‌ను నిలబెట్టుకుని స్కోరును 4-3తో ముగించింది. సబలెంకా బ్యాక్‌హ్యాండ్ తప్పిదం తర్వాత, మ్యాచ్ ముప్పై నిమిషాల్లోనే, రాడుకాను స్కోరును 4-ఆల్‌తో సమం చేసింది. రెండు బ్రేక్ పాయింట్లను ఆదా చేసుకుని, రాడుకాను 5-4 ఆధిక్యంలో నిలిచింది. 5-ఆల్ వద్ద సర్వ్ చేస్తూ, రాడుకాను తన అత్యుత్తమ ఆటను ఆడి, భారీ క్రాస్‌కోర్ట్ ఫోర్‌హ్యాండ్ విన్నర్, ఏస్‌తో ముగించింది. సబలెంకా కూడా టైబ్రేక్‌లోకి ప్రవేశించి రెండవ సెట్ ఆరు ఆటల పాటు స్థిరంగా సాగేలా చేసింది.

అయితే రాడుకాను మూడు బ్రేక్ పాయింట్లు సంపాదించి చివరిదాన్ని గోల్‌గా మార్చే వరకు. రెండవ సెట్‌లో నమోదైన ఏకైక బ్రేక్ ఇది. మూడవ సెట్ వరుసగా ఏడు సులభమైన సర్వీస్ హోల్డ్‌లతో ప్రారంభమైంది. రడుకాను నాలుగు బ్రేక్ పాయింట్లను సేవ్ చేసి మొదటి సర్వ్‌ను కొట్టినా, సబలెంకా మూడవ సెట్‌లో ఎటువంటి విరామాలు లేకుండా సబలెంకా ముగించింది. దీంతో టైబ్రేకర్లలో ఆమె 11-0కి మెరుగుపడింది. ఆమె బుధవారం వైల్డ్ కార్డ్ టేలర్ టౌన్‌సెండ్‌పై 6-4, 6-1 విజేత అయిన జెస్సికా బౌజాస్ మనీరోతో రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్ ఆడనుంది.



# బాక్సింగ్‌లో భారత్‌కు 27 పతకాలు

## అండర్ 19, 20లో 2, 4వ స్థానాలు

**న్యూఢిల్లీ:** ఆసియా అండర్ 19, అండర్ 22 బాక్సింగ్ ఛాంపియన్‌షిప్స్-2025లో మొత్తం 27 పతకాలతో భారత్ ప్రచారం ముగిసింది.

10 రోజుల పాటు జరిగిన ఈ రెండు కేటగిరీల ఛాంపియన్‌షిప్‌ల్లో భారత్ అండర్ 19 స్టాండింగ్స్‌లో మొత్తం మీద రెండవ స్థానంలోను, అండర్ 22లో నాల్గవ స్థానంలో నిలిచింది. అలాగే అండర్ 19 గ్రూప్ విభాగంలో మూడు స్వర్ణాలు, ఏడు రజతాలు, నాలుగు కాంస్య పతకాలతో సహా మొత్తం 14 పతకాలతో స్వదేశానికి చేరుతోంది. స్వర్ణాలలో ఉజ్బెకిస్తాన్ (ఏడు) కంటే రెండవ స్థానంలో ఉంది. ఇక అండర్ 22 బృందం నాలుగు రజత పతకాలను గెలుచుకుని మొత్తం 13 పతకాలతో తమ ప్రచారాన్ని ముగించింది. మహిళల 80+ కిలోల ఫైనల్లో రితిక ద్వారా ఏకైక స్వర్ణం లభించింది, అక్కడ ఆమె కజకిస్తాన్‌కు చెందిన అస్సెల్ టోక్టాసిన్‌ను ఓడించింది. చివరి రోజు ఉదయం సెషన్‌లో, మహిళల 57 కిలోల విభాగంలో యాత్రి పటేల్ ఉజ్బెకిస్తాన్‌కు చెందిన ఖుమోరబోను మమజోనోవా చేతిలో ఓడిపోయి రజతంతో సరిపెట్టుకోగా, 60 కిలోల ఫైనల్‌లో చైనాకు చెందిన యు టియాన్‌తో ప్రియా చేసిన పోరాటం 2-3 తేడాతో ఓడిపోయింది. పురుషుల 75 కిలోల ఫైనల్‌లో నీరజ్ ఉజ్బెకిస్తాన్‌కు చెందిన షావ్‌కట్జోన్ బోల్టేవ్ చేతిలో, 90+ కిలోల స్వర్ణ పతక పోరులో ఇషాన్ కటారియా ఉజ్బెకిస్తాన్‌కు చెందిన ఖలీమ్జోన్ మమసోలీవ్ చేతిలో ఓడి ఇద్దరూ రజత పతకాలు సాధించారు. ఈ సంవత్సరం ప్రారంభంలో, ఆసియా ఛాంపియన్‌షిప్‌లలో అండర్ 15, అండర్ 17 జట్లు కలిసి మొత్తం 43 పతకాలు సాధించాయి. అండర్ 15 పోటీలో భారత్ అత్యధిక స్వర్ణాలు సాధించింది. 15 బంగారు పతకాల పోరులో 10 కైవసం చేసుకుంది.

# వాణిజ్యం

## సెన్సెక్స్ నిఫ్టీలపై అమ్మకాల ఒత్తిళ్లు

**ముంబయి, ఆగస్టు 12:** దేశీయ స్టాక్ మార్కెట్‌సూచీలు మంగళవారం నష్టాల్లోముగిసాయి. లాభాల్లో ప్రారంభం అయిన సూచీలు రోజంతా ఒత్తిళ్లకు లోనయ్యాయి. చివరికి నష్టాల్లోనే ముగిసాయి. ఫైనాన్షియల్, ఎఫ్‌ఎంసిజి, రియాల్టీ షేర్లలో అమ్మకాలు సూచీలపై ప్రభావంచూపించాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు షేర్లలో అమ్మకాలుసూచీలుపై ఒత్తిడిని పెంచాయి. జూలై నెలకు సంబంధించి భారత్ అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాలు వెలువడనుండటంతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉన్నారు. వడ్డీరేట్ల అంశాన్ని ఈ గణాంకాలుప్రభావితంచేస్తాయి. అమెరికా రష్యా మధ్య ఈనెల 15న జరగనున్న చర్చలపైనా ఇన్వెస్టర్లుఫోకస్ పెంచారు.



ఉక్రెయిన్ యుద్ధంపై ఇరువురు దేశాధినేతల భేటీలో ఎలాంటినిర్ణయం వెలువడుతుం దన్న ఆసక్తికూడా పెరిగింది. సెన్సెక్స్ ఉదయం 80,.508.51 పాయింటల్వద ప్రారంభం అయింది. కాసేపటికే లాభాల్లోకి వచ్చిన సూచీ 80,997.67 పాయింట్లవద్ద గరిష్టాన్ని తాకింది. కాసేపటికే మళ్లీ నష్టాల్లోకివెళ్లింది. ఇంట్రాడేలో ఒడిదొడు కులు ఎదుర్కొన్న సూచీలు చివరిలో అమ్మకాల ఒతిత్డఇతో 368.49 పాయింట్ల నష్టంతో 80,235.59వద్ద ముగిసింది. నిఫ్టీ 97.65 పాయింట్ల నష్టంతో 24,487.40 పాయింట్లవద్దస్థిరపడింది. డాలరుతోరూపాయి మారకంవిలువ 87.71 గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలు బజాజ్ ఫైనాన్స్, ట్రెంట్, హిందూస్థాన్ యూని లీవర్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఎటర్న లోషేర్లు నష్టపోయాయి. మారుతిసుజుకి, టెక్‌మహీంద్ర, మహీంద్ర అండ్ మహీంద్రా, ఎన్టీపీసీ, టాటాస్టీల్ కంపెనీలషేర్లు లాభాల్లోముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ ముడిచమురు ధర బ్యారెల్‌కు 64 డాలర్లుగాట్రేడ్ అయితే బంగారం ఔన్స్ ఒక్కంటికి 3349 డాలర్లవద్ద కొనసాగింది.

# ప్రత్యక్ష పన్నువసూళ్లు 6.64 లక్షలకోట్లు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** దేశంలో ప్రత్యక్షపన్నుల నికరరాబడులు ఈ ఆర్థికసంవత్సరంలో ఇప్పటివరకూ 6.64 లక్షలకోట్లరూపాయలు వసూళ్లు అయ్యాయి. గత ఏడాదితోపోలిస్తే 3.95శాతం తగ్గినట్లు తేలింది. ఎక్కువగా రీఫండ్‌లు వెళ్లడం వల్లనే పన్నురాబడుల్లో తగ్గుదల ఉందని ప్రభుత్వం మంగళవారం డేటా విడుదలచేసింది. కంపెనీలు, వ్యక్తులు, వృత్తినిపుణులు, ఇతర సంస్థలు చెల్లించినపన్నులు ప్రత్యక్ష పన్నుల పరిధిలోకి వస్తాయి. నికర కార్పొరేట్ ట్యాక్స్ వసూళ్లు రూ.2.29 లక్షలకోట్లుగా ఉంది. నాన్‌కార్పొరేట్ ట్యాక్స్ రూ.4.12 లక్షలకోట్లుగా ఉన్నట్లు వెల్లడి అయింది. సెక్యూరిటీస్ లావాదేవీలపన్ను 22,362 కోట్లవరకూ ఉన్నట్లు తేలింది. ఈ ఏడాది ఏప్రిల్ 1నుంచి ఆగస్టు 11 వరకూ చూస్తే కొంతమేర తగ్గుదలనమోదయింది.




మొత్తంగా నికర వసూళ్లు రూ.6.64 లక్షలకోట్లుగా ఉన్నాయి గత ఏడాది ఇదేకాలంలో 6.91 లక్షలకోట్లు వసూళ్లుకాగా ఈఏడాది తగ్గుదల నమోదయింది. ఇక రీఫండ్‌ల పరంగాచూస్తే పదిశాతం పెరిగాయి. రూ.1.35 లక్షలకోట్లవరకూ ఉన్నట్లు తేలింది. రీఫండ్‌లకు ముందు స్థూల పన్నువసూళ్లు రూ.7.99 లక్షలకోట్లుగా ఉన్నాయి. 1.87శాతం తగ్గి 8.14 లక్షలకోట్లుగా ఉంది. స్థూల పన్నులవసూళ్లలో కూడా రీఫండ్‌లకారణంగానే తగ్గుదల ఉన్నట్లు తేలింది. ప్రభుత్వం ప్రత్యక్షపన్నుల వసూళ్లు ఈ ఏడాది రూ.25.20 లక్షలకోట్లుగా ఉంటాయని అంచనా వేస్తోంది. గత ఏడాదికంటే 12.7శాతంపెరుగుతాయని చెపుతోంది. ఎస్‌టిటిద్వారా రూ.78వేల కోట్లు రాబట్టాలన్న టార్గెట్ విధించింది.

## మైక్రోఫైనాన్స్‌రంగానికి 220 బిలియన్ డాలర్ల

# క్రెడిట్ గ్యారంటీ అవసరం!

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** భారత్‌లోని సూక్ష్మఫైనాన్స్ రంగం కేంద్ర ప్రభుత్వంనుంచి 220 బిలియన్ డాలర్ల క్రెడిట్‌గ్యారంటీ మద్దతుఅవసరం అవుతుందని ఈ రంగ నిపుణులు అంచనావేస్తున్నారు. దీనివల్ల మైక్రోఫైనాన్స్ రంగంలో రుణాల వృద్ధిపెరుగుతుందని అంచనావేస్తున్నారు. ఈ నెట్‌వర్క్‌లో బ్యాంకులనుంచి తీసుకున్న రుణాల్లో 75శాతం డిఫాల్ట్ గ్యారంటీ కవరేజ్ కేంద్రం ఇస్తే కొంతమేర కోలుకుంటుందని, మైక్రోఫైనాన్స్ సంస్థ సిఇఒ అలోక్‌మిశ్రా వెల్లడించారు. మైక్రోఫైనాన్స్ రుణపరపతి మార్చి 2024లో అత్యంత గరిష్టానికి వెళ్లింది. 4.3 లక్షలకోట్లరూపాయలు రుణపరపతినిచ్చినట్లు తేలింది. ఈ రంగంలో మొత్తం బకాయిలు రూ.3.5 లక్షలకోట్లుగా ఉన్నాయి. 2024 జూన్‌తోపోలిస్తే 16.7శాతం తగ్గినట్లు మైక్రోఫైనాన్స్‌నెట్‌వర్క్ చెపుతోంది. ఎలాంటి హామీలేని రుణాలకు మైక్రోఫైనాన్స్ పెట్టిందిపేరు. రుణగ్రహీతలకు రెండువేల డాలర్లకు తగ్గకుండా రుణపరపతి కల్పిస్తుంది. అందువల్లనే అల్పాదాయ రంగాల కుటుంబాలు మైక్రోఫైనాన్స్‌పై ఎక్కువ ఆధారపడుతున్నాయి. మైక్రోఫైనాన్స్ నెట్‌వర్క్ చీఫ్ వినీత్ ఛాత్రీ మాట్లాడుతూ ఈ స్కీం వల్ల బ్యాంకులకు రిస్క్‌తగ్గుతుందని, తక్కువ వడ్డీలకు మైక్రోఫైనాన్స్‌లకు రుణాలివ్వడం, రికవరీ కూడా సులువవుతున్నందున మైక్రోఫైనాన్స్‌కు క్రెడిట్ గ్యారంటీకి కూడా ప్రభుత్వం మద్దతిస్తున్నదని చెపుతున్నారు.



కరోనా కాలంలోకూడా మైక్రోఫైనాన్స్ ఇండస్ట్రీని సంరక్షించేందుకుగాను కేంద్రం 750 కోట్లరూపాయలు క్రెడిట్ సపోర్టు ఇచ్చింది. ప్రస్తుతం ఈ రంగానికి అధిక వడ్డీరేట్ల సమస్య ఎక్కువగా ఉంది. ఇందుకోసం రుణపరపతిల్లో సంస్కరణలు తీసుకురావాల్సి ఉందని ఆర్థికరంగ నిపుణులు సైతం చెపుతున్నారు.




# 312 బ్రోకరేజి సంస్థలపై సెబీ తనిఖీలు!

**ముంబయి, ఆగస్టు 12:** స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ 2025లో తనిఖీలు ముమ్మరంచేసింది. స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్టర్ల సొమ్ముకు భద్రత కల్పించడంలో విఫలం అయిన బ్రోకరేజి సంస్థలపై నిఘా పెంచింది. ఈ ఏడాది ఇప్పటివరకూ 312 బ్రోకరేజి సంస్థలను తనిఖీచేసింది. గత ఏడాది ఇదేకాలంలో 146 సంస్థలను పరిశీలించింది. మొత్తం రీసెర్చి అనలిస్టులపైనా 149 ఇన్‌స్పెక్షన్లు నిర్వహించింది. 2024లో కేవలం 15 తనిఖీలుమాత్రమేచేసిన సెబీ ఇన్వెస్ట్‌మెంట్ సలహాదారులపైనా 207 మందిపై తనిఖీలునిర్వహించింది. గత ఏడాది 21 మందిపైనే తనిఖీచేసింది. ఇక మ్యూచువల్‌ఫండ్ ఇన్‌స్పెక్షన్స్‌పరంగా చూస్తే స్థిరంగా ఉన్నాయి.

24 ఫండ్ సంస్థలపై తనిఖీలుచేసినట్లు సెబీవార్షిక నివేదికలో వెల్లడించింది. ఇక ఎన్‌ఫోర్స్‌మెంట్‌పరంగా సెబీ 287 విచారణలుచేసింది. ఇన్‌సైడర్‌ట్రేడింగ్‌కేసులపై ఎక్కువ ఫోకస్‌పెంచి వీటిపైనే విచారణచేసింది. ఇక ధరల రిగ్గింగ్‌కేసులపరంగాచూస్తే గత ఏడాది 77 వరకూ ఉంటే సెబీ నిఘా వల్లనోఏమోకాని 61కి తగ్గాయి. ఇక స్టాక్‌ట్రేడింగ్‌లో సహేతకమైన విధానాలు అనుసరించకపోవడం నిబంధనలు ఉల్లంఘించడం వంటి వాటిపై 106 దర్యాప్తులుచేసింది. అదే గత ఏడాది 160 వరకూ చేసింది. స్టాక్ మార్కెట్లపై తరచూ ఇన్‌సైడర్‌ట్రేడింగ్, స్టాక్ ధరలను అనూహ్యంగాపెంచి రికార్డుల్లో చూపించడం, సంస్థల విలువలనుకూడా వాస్తవానికి భిన్నంగా చూపించడం వంటివి ఎక్కువ కొనసాగుతుంటాయి. వీటిని ఆసరాగాచూసుకుని స్టాక్‌బ్రోకరేజి సంస్థలు ఇన్వెస్టర్లను ఊరించడం ఆపై ఇన్వెస్టర్లు మోసపోవడం వంటివిజరుగుతున్నాయి. వీటిని అరికట్టేందుకే సెబీ ప్రతిఏటా తన జూలు విదిలిస్తోంది.



# జులై రిటైల్ ద్రవ్యోల్బణం 2.1%

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** భారత్‌రిటైల్‌ద్రవ్యోల్బణం జులై నెలలో 1.55శాతంగా నమోదయింది. జూన్‌లో 2.1శాతం ఉన్న రిటైల్‌ద్రవ్యోల్బణం జులైలో గణనీయంగా తగ్గింది. దీనితో వరుసగా తొమ్మిదోనెలలోకూడా ధరల సవరణకు మార్గం ఏర్పడింది. రిజర్వుబ్యాంకు వేసిన అంచనాలు 2-6 మధ్యలో ఉంటుందన్న అంచనాలకు కూడా తగ్గి నమోదుకావడం మంచిపరిణామంగా ఆర్థికనిపుణులు చెపుతున్నారు. 2017 జూన్‌తర్వాత మొదటిసారిగా అతితక్కువ ద్రవ్యోల్బణం నమోదయింది. పప్పుదినుసులు, రవాణా, కమ్యూనికేషన్, వెజిటబుల్స్, తృణధాన్యాలు, విద్య, కోడిగుడ్లు, చక్కెర వంటి వాటిధరలు తగ్గడమే ఇందుకుకారణం. అలాగే ఆహార ఉత్పత్తుల ధరలు మాత్రం ప్రతికూలంగా ఉన్నాయి. వినియోగరంగ ఆహార ఉత్పత్తులధరలసూచీ సిఎఫ్‌పిఐ పరంగాచూస్తే మైనస్ 1.76శాతంగా జులైలో నమోదయింది. అంతకుముందునెలలో మైనస్ 1.01గా ఉన్న ఈ ద్రవ్యోల్బణం మరింతగాపెరిగింది. గ్రామీణ, పట్టణ ధరలపరంగా ద్రవ్యోల్బణం గ్రామీణ ప్రాంతాల్లో జులైనెలకుగాను 1.72నుంచి 1.18శాతానికి దిగివచ్చింది. అలాగే పట్టణప్రాంతాల్లో రిటైల్‌ద్రవ్యోల్బణం 2.56 శాతంనుంచి 2.05శాతానికి దిగివచ్చింది. గ్రామీణప్రాంతాల్లో ఆహార ఉత్పత్తులదరలు మరింత క్షీణించాయి. మైనస్1.76గా ఉన్నాయని అంచనావేసింది. ఇక హెల్త్‌కేర్ వ్యయాలు కొద్దిగాపెరిగాయి. 4.57శాతంగా ఉంది. ఇంధనం, విదునయత్ వంటి కూడా కొంతమేర ఎగువకు నమోదయ్యాయి. 2.55శాతంనుంచి 2.67శాతంగా ఉన్నాయి. ఇక విద్య, రవాణా వ్యయాలు సరళం అయ్యాయి. విద్యరంగపరంగా 4.37శాతంనుంచి 4శాతం, రవాణాపరంగా 3.90శాతంనుంచి 2.12శాతానికి దిగివచ్చాయి. హౌసింగ్ వ్యయాలు స్థిరంగా ఉన్నాయి. 3.17శాతంవద్దనే నమోదయినట్లు తేలింది. ఇక కేరళలో అయితే అత్యధికద్రవ్యోల్బణం జులైలో 8.89శాతంగా నమోదయింద.ఇ జమ్ముకాశ్మీర్‌లో అతితక్కువ అంటే 3.77శాతం, పంజాబ్‌లో 3.53శాతంగా రిటైల్‌ద్రవ్యోల్బణం నమోదయింది. ఇందుకు అనుగుణంగా అస్సాం, తెలంగాణ, ఒడిశా రాష్ట్రాలు ప్రతికూల ద్రవ్యోల్బణం నమోదుచేసాయి.

## కుటుంబ వ్యాపారాల్లో గుప్తా, అగర్వాల్‌లే అధికం!

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** భారత్‌లోని టాప్ కుటుంబ వ్యాపార సంస్థల్లో అగర్‌వాల్, గుప్తా ఇంటిపేర్లే అధికంగా ఉన్నట్లు బార్‌క్లేస్‌ప్రైవేట్‌క్లయింట్స్, హరూన్ ఇండియా సంస్థలు వెల్లడించాయి. 2025 ప్రైవేట్‌క్లైయిట్స్ జాబితాలో ఎక్కువశాతం అగర్వాల్, గుప్తా కుటుంబాలే ఉన్నాయి. ఈ ఇంటిపేర్లతో చెరొక 12 కుటుంబాలున్నాయి. అనిల్ అగర్వాల్ హిందూస్థాన్ జింక్ 2.6 లక్షలకోట్లు ఉంటే అనిల్‌రాయ్‌గుప్తా హ్యావెల్స్ ఇండియా 97,400 కోట్లు విలువైన కంపెనీగా ఉంది. ఇక పటేల్ ఇంటిపేరుతో కూడా పదికుటుంబాలున్నాయి. పంకజ్‌పటేల్ జైడస్‌లైఫ్‌సైన్సెస్ రూ.1.1 లక్షలకోట్ల విలువైన సంస్థగా నడుస్తోంది. ఇక జైన్‌కుటుంబాలుకూడా తొమ్మిది బిజినెస్ సంస్థలున్నాయి. వివేక్‌జైన్స్ ఐనాక్స్ జిఎఫ్‌ఎల్‌గ్రూప్ విలువలు రూ.57,600 కోట్లవరకూ ఉన్నట్లు అంచనా. కుటుంబ వ్యాపారాల్లో అగర్వాల్, గుప్తా, పటేల్ ఈ మూడుకుటుంబాలే ఎక్కువ ఉన్నాయి. కొన్ని తరాలుగా ఈ కుటుంబాలు బిజినెస్‌లో నిమగ్నం అయ్యాయి. ఆ తర్వాత మెహతా, గోయంకా, షా కుటుంబాలు కూడా ఐదేసి సంస్థలచొప్పున నడుపుతున్నాయి. టొరెంట్‌ఫార్మా, ఫస్ట్‌సోర్స్ సొల్యూషన్స్, ఫైన్ ఆర్గానిక్ ఇండస్ట్రీస్ వంటివి ఉన్నాయి. ఇతరత్రా సింగ్; రావ్, దోషి ఇలాంటిపేర్లు కూడా ఉన్నాయి. రాజీవ్‌సింగ్ డిఎల్‌ఎఫ్ ఇపుడు రూ.2.1 లక్షలకోట్లతో ఉంది. విహెచ్‌పిఎల్ రావ్ కుటుంబంనుంచే వచ్చింది. ఎక్జై ఇండస్ట్రీస్ దోషి కుటుంబంనుంచి నడుపుతున్నారు. వచ్చే ఐదేళ్లలో ఈ వానయపారసంస్థలు 130 లక్షలకోట్ల సంపదను భావితరాలకు బదలీచేయనున్నట్లు అంచనా. మొత్తం 71 కుటుంబాలు ఇప్పటికీ కుటుంబ వ్యాపారసంస్థలు నిర్వహిస్తున్నారుని బార్లేక్స్ ప్రైవేట్ బ్యాంక్ హెడ్ నితిన్‌సింగ్ చెప్పారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14